

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
4-3-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 32, పేజీలు : 12 వెల : 6.50



మేఘాలయ సిఎంగా మరోసారి సంగ్మా 9లో
సమస్యలపై పోరాటానికి ఉద్యోగులు సిద్ధం: ఆస్కార్ రావు 10లో


# ఎపికి పెట్టుబడుల వరద

## రూ.13లక్షల కోట్లతో 340 ఇన్వెస్ట్‌మెంట్ ప్రతిపాదనలు

## 6 లక్షలమందికి ఉపాధి అవకాశాలు

## ఎపి అభివృద్ధిలో భాగస్వామి అవుతామన్న ముఖేష్ అంబానీ

## గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ ఘనంగా ఆరంభం



శుక్రవారం విశాఖలో గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌ను రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీతో కలిసి ప్రారంభిస్తున్న సిఎం జగన్

**విశాఖపట్నం, మార్చి 3, ప్రభాతవార్త:** విశాఖ వేదికగా ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సు (గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్) ప్రారంభమైంది. ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సదస్సును ప్రారంభించారు. రెండు రోజుల పాటు ఈ సదస్సు జరగనుంది. ఈ కార్యక్రమంలో పలువురు కేంద్ర మంత్రులు, పారిశ్రామికవేత్తలు, వివిధ దేశాల రాయబారులు వాణిజ్య ప్రతినిధులు సదస్సుకు హాజరయ్యారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబాని, జీఎంఆర్ గ్రూపు అధినేత జి.మల్లికార్జునరావు, సయంట అధినేత మోహన్‌రెడ్డి, ఆదానీ పోర్ట్స్ సీఈవో కరణ్ ఆదానీ, ఆదిత్య బిర్లా గ్రూప్ చైర్మన్ కుమారమంగళం, బిర్లా, టాటా గ్రూపు చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్, భారత్ బయోటెక్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ కృష్ణ ఎల్ల, ఎండీ సుచిత్ర ఎల్ల సదస్సుకు హాజరయ్యారు. శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రారంభోత్సవ కార్యక్రమం, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు చర్చాగోష్టులు జరిగాయి. వివిధ రంగాలలో పెట్టుబడి అవకాశాలపై వీరు చర్చించారు. సాయంత్రం 6 గంటలకు బీచ్‌రోడ్డులోని ఎంజీఎం మైదానంలో అతిధులకు రాష్ట్ర ప్రభుత్వం విందు ఏర్పాటు చేసింది. శనివారం ఉదయం 9.30 గంటల నుంచి 10.30 గంటల వరకు పెట్టుబడులపై ఒప్పందాలు చేసుకోనున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు సదస్సు ముగియనుంది. శుక్రవారం కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రానికి రూ. 13 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని తద్వారా 20 కీలక రంగాలలో లక్షల మందికి ఉపాధి లభిస్తుందని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. ముందుగా రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ, కరణ్ ఆదానీ, జీఎంఆర్ ప్రీతారెడ్డి తదిత రులతో కలిసిజ్యోతి ప్రజ్వలనచేసి సమ్మిట్ ప్రారంభించారు. ≫2

## 6 లేన్ల వైజాగ్ పోర్ట్ హైవేకు గడ్కరీ ఆమోదం

**విశాఖపట్నం, మార్చి 3, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని కేంద్ర రోడ్డు రవాణా రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. నేడు నీరు విద్యుత్ రవాణా కమ్యూనికేషన్ అన్ని అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తోందన్నారు అదే సమయంలో రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగమిస్తున్నందుకు సంతోషంగా ఉందని కొనియాడారు. ఈ సందర్భంగా నితిన్ గడ్కరీ మాట్లాడుతూ చాలా కాలంగా సీఎం జగన్మోహన్‌రెడ్డి 6 లైన్ల వైజాగ్ పోర్ట్ హైవేకు సంబంధించి ఒక ముఖ్యమైన డిమాండ్ నా ముందు ఉంచారు. ఈ రహదారి 55 కిలోమీటర్ల మేర ఉంటుంది. ఖర్చు రూ.6300 కోట్లు అంచనా, అని గడ్కరీ వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్‌ను మంజూరు చేస్తున్నట్లు సభా సమక్షంలో తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి తన సహకారాన్ని అందించడం పట్ల ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు.



## అందుకే ఉగ్రవాదులు నన్ను చంపలేదు..

### -లండన్‌లో రాహుల్

**లండన్,మార్చి 3:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తాను ఇటీవల చేపట్టిన భారత్‌జోడో యాత్రలో ఎదురైన ఓ అనుభవం గురించి సంచలన వ్యాఖ్యలుచేశారు. కాశ్మీర్‌లో పర్యటిస్తున్నపుడు తనకు ఉగ్రవాదులు ఎదురయ్యారని రాహుల్ వెల్లడించారు. 'ఆ సమయంలో వారు నన్ను వారు చంపేసేవారే.. కానీ, అలా చేయలేదు' అన్నారు. లండన్‌లోని కేంబ్రిడ్జి యూనివర్సిటీలో '21వ శాతాబ్దంలో లెర్నింగ్ టు లిజన్' అనే అంశంపై ప్రసంగిస్తూ రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్ జోడో యాత్ర జమ్మూకాశ్మీర్‌లో సాగుతున్నపుడు ఎదురైన పరిస్థితులను రాహుల్ గుర్తుచేసుకున్నారు. 'ఆ ప్రాంతంలో ఉగ్రదాడులు జరిగే ముప్పు ఉందని, అక్కడ పాదయాత్ర చేయొద్దని భద్రతా సిబ్బంది నాకు చెప్పారు. కానీ, నేను మా పార్టీవాళ్లతో మాట్లాడి.. యాత్రలో ముందుకెళ్లేందుకే నిశ్చయించుకున్నా.. అలా నడుస్తున్నపుడు..ఒకసారి ఓ గుర్తు తెలియని వ్యక్తి నా దగ్గరకు వచ్చి నాతో మాట్లాడాలని చెప్పాడు. కాంగ్రెస్ నేతలు నిజంగానే జమ్మూకాశ్మీర్‌కు వచ్చి ఇక్కడి ప్రజల కష్టాలు తెలుసుకోవాలనుకుంటున్నారా.? అని అడిగాడు. ఆ తర్వాత కొంతసేపటికి ఆ వ్యక్తి.. కాస్త దూరంగా ఉన్న కొంతమందిని చూపిస్తూ 'వాళ్లంతా ఉగ్రవాదులు' అని చెప్పాడు. ఆ సమయంలో నేను నిజంగానే సమస్యల్లో ఉన్నానేమో అనిపించింది. ఎందుకంటే అలాంటి పరిస్థితుల్లో ఉగ్రవాదులు నన్ను చంపేసేవారే. కానీ, అలా చేయలేదు. వినడానికి ఉన్న శక్తి అది అని రాహుల్ పేర్కొన్నారు. ప్రజా సమస్యలు వినడానికి ≫2

## విశాఖ నుంచే పాలన!

### బలమైన ఆర్థిక కేంద్రంగా ఆవిర్భావం: గ్లోబల్ సమ్మిట్‌లో సిఎం జగన్



శుక్రవారం విశాఖ గ్లోబల్ సమ్మిట్ వేదికపై సిఎం జగన్ సమక్షంలో ఒప్పందపత్రాలు మార్చుకుంటున్న దృశ్యం

**విశాఖపట్నం, మార్చి 3, ప్రభాతవార్త న్యూస్ నెట్‌వర్క్ :** విశాఖపట్నం పరిపాలనా రాజధానిగా మారుతోందని, ఇక్కడ బలమైన ఆర్థిక కేంద్రం ఏర్పడే అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం విశాఖలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2023 సదస్సులో ప్రారంభ ఉపన్యాసం ఇస్తూ పరిశ్రమల స్థాపనకు భౌగోళికంగా ఆంధ్రప్రదేశ్ ఎంతో అనుకూలంగా ఉంటుందని అన్నారు. ఇక్కడి నుంచే పరిపాలన జరగడంవల్ల మరింత అభివృద్ధి సాధించే అవకాశం ఉందని ఆయన అన్నారు. పలు ప్రభుత్వ, ప్రైవేటు యూనిట్లు పోర్టు ఆధారిత మౌలిక సదుపాయాలు, మెడిటెక్ జోన్, టూరిస్ట్ హాట్ స్పాట్‌లో విశాఖపట్నం దేశంలోనే అత్యంత బలమైన ఆర్థిక కేంద్రంగా ఆవిర్భవించిందని ఆయన అన్నారు. విశాఖలో గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహించడం ఆనందంగా ఉందని ఆయన చెప్పారు. విశాఖపట్నం కేవలం పారిశ్రామిక రంగంలో బలమైన నగరమే కాకుండా ప్రకృతి అందాలకు ప్రసిద్ధి చెందిదని అన్నారు. ఈ సంవత్సరం ఎంతోకీలకమైందని, సెప్టెంబరు నెలలో ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒక భవిష్యత్తు అనే లక్ష్యంతో జి 20 సదస్సు నిర్వహి స్తున్నామని, ప్రధాన మంత్రి నరేంద్ర మోడి నాయకత్వంలో ఈ సదస్సు అధ్యక్ష బాధ్యతలు అత్యంత కీలకంగా మరనున్నాయని ఆయన అన్నారు. మార్చి చివరి వారంలో జరిగే జి 20 వర్కింగ్ కమిటీ సమావేశాలకు విశాఖ నగరం కూడా ఆతిథ్యం ఇస్తుందని ఆయన చెప్పారు. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న వ్యవస్థల్లో భారత్ ఒకటని ఆయన వివ రించారు. ఈ దేశం తన సమర్థతను చాటుకుని విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు అగ్రగమ్య స్థానాల్లో ఒకటిగా ఉద్భవించిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధ్యాతను ఇచ్చే ఆర్థిక, పారిశ్రామిక అభివృద్ధికి కీలకమైన నాలుగు ప్రధాన అంశాలు ముడిపడి ఉన్నాయని సిఎం వివరించారు. పర్యావరణ సానుకూలత విధానాలు, ఇండస్ట్రియల్-లాజిస్టిక్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, డిజిటలై జేషన్, ఎంటర్‌ప్రైజ్, స్కిల్ డెవలప్‌మెంట్ వంటికి ఉన్నాయని అన్నారు. డీ కార్బొనేషన్ అత్యంత ముఖ్యమైనది, అవసరమైనదని, సాంప్ర దాయేతర ఇంధనం దిశగా మార్పు చెందడానికి తమ ప్రభుత్వం అత్యంత శ్రద్ధ చూపుతోందని వివరించారు. సాంప్రదాయేతర ఇందన వనరులు ఎపీలో పుష్కలంగా ఉన్నాయని, 82 గిగావాట్ల సాంప్రదాయేతర ఇందనం ఉత్పత్తిని సాధించడానికి రాష్ట్రంలో అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. సోలార్, విండ్, పంప్‌డ్ స్టోరేజీ విధానాలు సంమిళితంగా పొందడానికి అవకాశాలు ఉన్న అతికొద్ది రాష్ట్రాల్లో ఏపీ ఒకటని ఆయన పేర్కొ ≫2



## 5న 'పోలవరం'పై కీలక సమావేశం

### ప్రాజెక్టు క్షేత్రం వద్దే భేటీ

### హాజరు కానున్న కేంద్ర జలసంఘం ప్రతినిధులు

**విజయవాడ,మార్చి3,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, నిధులు విడుదల ఇతర అనేక కీలకాంశాలపై తుది నిర్ణయం తీసుకునేందుకు ఈ నెల 5వ తేదిన సమావేశం జరుగనున్నది.అత్యంత ప్రాధాన్యతతో కూడి అంశాలపై ఈ సమావేశంలో నిర్ణయాలు తీసుకుంటారు.ఈ డ్యాంకు సంబంధించిన పలు కీలకంశాలను సమావేశంలో చర్చిస్తారు.ఆయా అం శాలపై అధ్యయనం చేస్తారు. ఆకృతులకు, ఇతరం శాల్లో సాంకేతికంగా ముందుకు సాగేందుకు నిర్ణ యాలు వెలువరించే డ్యాం డిజైన్ రివ్యూ ప్యానెల్ (డీడీఆర్‌పీ) ఈ నెల 5వ తేదిన ప్రాజెక్టు క్షేత్రం వద్ద సమావేశం కానుంది.ప్రాజెక్టు అథారిటీ ముఖ్యులు, కేంద్ర జలసంఘం ప్రతినిధులు, జలవిద్యుత్తు పరి శోధన సంస్థ, మట్టి పరిశోధనా కేంద్రం, స్ట్రక్చరల్ ఇంజినీరింగ్ రీసెర్చిసెంటం (ఎస్ఈఆర్‌సీ, చెన్నయి). ఐఐటీ ఢిల్లీ,తిరుపతి నిపుణులు కుడా వస్తు న్నారు. ప్రధాన డ్యాం నిర్మాణానికి ఎంతో ≫11



శుక్రవారం మచిలీపట్నంలో జరిగిన బచ్చుల అంత్యక్రియల్లో పాడె మోస్తున్న చంద్రబాబు, అచ్చెన్న


ముగిసిన బచ్చుల అంత్యక్రియలు 3లో


## మాజీ మంత్రి నారాయణ దంపతులను ఇంటి దగ్గరే విచారించాలి

### హైకోర్టు ఆదేశాలు

**విజయవాడ,మార్చి3,ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి పొంగూరు నారాయణపై నమోదైన అమరావతి ప్రాంత మాస్టర్ ప్లాన్, ఇన్నర్‌రింగ్ రోడ్డు(ఐఆర్‌ఆర్) అలైన్‌మెంట్ కేసు విచారణలో హైకోర్టు కీలకాదేశాలు జారీ చేసింది. నారాయణను, ఆయన భార్య రమాదేవితోపాటు నారాయణ విద్యాసంస్థల ఉద్యోగి ప్రమీలను ఇంటి దగ్గరే విచారించాలని న్యాయస్థానం ఆదేశాలిచ్చింది. ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ కేసులో అవతవకలకు పాల్పడ్డారని నారాయణ, మరికొందరిపై సీఐడీ కేసులు నమోదు చేసింది. ఇందుకు సంబంధించి నారాయణ, ఆయన భార్య రమాదేవి, విద్యాసంస్థల ≫2




## 14నుంచి అసెంబ్లీ

### అదేరోజు ఉభయసభలనుద్దేశించి గవర్నర్ ప్రసంగం: నోటిఫికేషన్ జారీ

**విజయవాడ,మార్చి3,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ సమావేశాలు మార్చి14న జరుగనున్నాయి, ఈ సమావేశాల్లో తొలి రోజునే శాసనసభ, శాసన మండలిలను ఉద్దేశించి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్ ప్రసంగించనున్నారు. ఇందుకు సంబంధించి రాజ్‌భవన్‌నుంచి గవర్నర్ అబ్దుల్ నశీర్ నోటిఫికేషన్‌ను జారీ చేసారు. అందుబాటులో ఉన్న సమాచారాన్ని అనుసరించి గవర్నర్ ప్రసంగానికి 15వ తేదీన ధన్యవాద తీర్మానం ప్రవేశపెడతారు. అదే రోజున ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గవర్నర్ ప్రసంగంపై మాట్లాడతారు. ఉభయ సభలను 10 నుంచి 12రోజుల్లో ముగించే దిశలో కార్యచరణ రూపొందించారు. సమావేశాల్లో కీలకమైన బడ్జెట్‌ను 17వ తేదిన ప్రవేశపెడతారు. సమావేశాలకు ఉగాది సందర్భంగా మార్చి22న, ఆ మరుసటి దినాన శెలవులను ఇచ్చే అవకాశాలున్నాయి. విశాఖలో మార్చి 28,29 తేదీల్లో జీ-20 సదస్సులు జరుగుతాయి. ఆ దృష్ట్యా అసెంబ్లీ సమావేశాలను వాటి కన్నా ముందుగా ముగించే అవకాశం ఉంది.. ఈ సమావేశాల్లో పరిపాలనా వికేంద్రీకరణ, రాజధానుల ఏర్పాటు తదితరంశాలపై చర్చించే అవకాశంగాని, తీర్మానం చేసే అవకాశంగాని లేదంటున్నారు. ఈ వ్యవహారం సుప్రీం కోర్టు పరిధిలో ఉన్నందున, న్యాయపరమైన సమస్యలు తలెత్తకుండా ఆ దిశలో చర్చ అనవసరం అని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. అయితే విశాఖపట్టణానికి తాను కార్యనిర్వాహణంశాల పరంగా వెళ్ళడం, తన మజిలీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడం వంటి అంశాలపై సీఎం జగన్ ఈ సమావేశాల్లో ప్రస్తావించే అవకాశాలున్నాయని అధికారపార్టీ నేతలుఅంటున్నారు. ఈ నేపథ్యంలోనే ఈ నెల 29న పదవీకాలం ముగియనున్న శాసనసభనుంచి ఎన్నికైన ఏడుగురి ఎంఎల్‌సీల పదవి కాలం ముగు స్తుంది. ఈ సమావేశాలు జరుగుతుండగానే ఏడుగురి ఎంపిక కోసం ఎన్నికలు జరుగుతాయంటున్నారు. అసెంబ్లీ సమావేశాలకు ముందు సచివాలయ ప్రాంగణంలో సీఎం జగన్ అధ్యక్షతన మంత్రి మండలి సమావేశం జరుగుతుంది.

## పెండింగ్ పెట్టు-'లక్షలు' కొట్టు!

**రిజిస్ట్రేషన్‌శాఖలో అవినీతి అధికారులకు వరం 'ఎనీవేర్'**

**కడపలోనే 1000 డాక్యుమెంట్లు పెండింగ్?**

**అక్రమాలపై సిఎంకు ఫిర్యాదు**

**డిఐజికి నివేదిక పంపిన డిఆర్**

**రాజంపేట అర్బన్, మార్చి 3 ప్రభాతవార్త :** రిజిస్ట్రేషన్ అండ్ స్టాంపు శాఖలో ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలు బరితెగించిన అవినీతి అధికారులకు వరంగా మారాయి. లోకల్‌గా రిజిస్ట్రేషన్ చేసుకొనేందుకు కొందరు సబ్‌రిజిస్ట్రార్‌లు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వ ఖజానాకు గండి పడుతుందనే కాంఇంతో పాటు అభివృద్ధి చెందిన సాంకేతికత దృష్ట్యా ఎక్కడైనా(ఎనీవేర్) రిజిస్ట్రేషన్ చేసుకొనేలా రూపొందించిన ఆప్షన్ వారి అవినీతికి ప్రధాన దారిగా మారింది. ఎనీవేర్ ఆప్షన్‌లో అక్రమ రిజిస్ట్రేషన్‌లు చేసే సబ్‌రిజిస్ట్రార్‌లు కొందరైతే తమ దగ్గరకు వచ్చిన డాక్యుమెంట్లను వివిధ కారణాలతో పెండింగ్ పెట్టి లక్షలాది రూపాయలు అక్రమార్జనకు పాల్పడేవారు మరికొందరు. రాజంపేటలో ప్రభుత్వ భూములు స్థానికంగా కాకుండా తిరుపతిజిల్లా రేణిగుంటలో రిజిస్ట్రేషన్ జరిగి ఇద్దరు సబ్‌రిజిస్ట్రార్‌లు సస్పెన్షన్‌కు గురైన విషయం తెలిసిందే. కడపలో ఏకంగా అన్నమయ్య జిల్లా కలెక్టరేట్‌కు కేటాయించిన ప్రభుత్వ భూమినే రాయచోటిలో కాకుండా కడప రూరల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయడం సంచలనం సృష్టించింది. బదిలీపై వెళుతూ కూడా బాధ్యతలు స్వీకరించే అధికారికి పెండింగ్ డాక్యుమెంట్లు అప్పగించకుండా వెళుతున్నారంటే వారి ధీమా ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇటీవల సిఎంకు కడప జిల్లా కేంద్రంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ఫిర్యాదు చేసినట్లు విశ్వసనీయం వర్గాల ద్వారా తెలిసింది. రాష్ట్రంలో సంచలనం సృష్టించిన రాయచోటి కలెక్టరేట్‌కు కేటాయించిన ప్రభుత్వ భూములు కడపలో రిజిస్ట్రేషన్ చేసిన వ్యవహారంలో స్థానిక సబ్ రిజిస్ట్రార్‌పై బదిలీ వేటు వేసి కొద్దిరోజులకే తిరిగి అక్కడే పోస్టింగ్ ఇవ్వడం రిజిస్ట్రేషన్‌శాఖలోనే రికార్డుగా ఆ శాఖ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలోనే సిఎంకు అక్రమాలపై ఫిర్యాదు చేసిన వారు వివరించినట్లు సమాచారం. కడపజిల్లాలో 1000కి పైబడి పెండింగ్ డాక్యుమెంట్లు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఉన్నట్లు సమాచారం. అనధికారికంగా పెండింగ్ పెట్టి ఒక్కో డాక్యుమెంట్‌కు లక్షలు డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. జిల్లా కేంద్రమైన కడప రూరల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలోనే ఇలా వందలాది డాక్యుమెంట్లు పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం. బదిలీ వేటుతో విజయవాడకు వెళ్లిన సమయంలోనే 190 డాక్యు మెంట్లు పెండింగ్ ఉన్నట్లు తెలుస్తోంది. బాధ్యతలు స్వీకరించిన అధికారి ఈ విషయం గ్రహించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. అయితే తాను మరలా ఇదే కేంద్రానికి వస్తానని, అందుకే అప్పగించలేదని ఆ అధికారి ఉన్నతాధికారులకు చెప్పినట్లు తెలుస్తోంది. బాధ్యతలు స్వీకరించిన తర్వాత పెండింగ్ డాక్యుమెంట్ల సంఖ్యఇంకా కొన్ని వందలకు ≫2




ప్రముఖ రచయిత్రి కె.రామలక్ష్మి ఆరుద్ర కన్నుమూత 3లో


## తిరుమలపై విద్యుత్ 'ధర్మ రథాలు'

**తిరుమల,మార్చి 3ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు చేరుకునే భక్తులు వేలాదిమంది కొండపై ఒకచోట నుంచి మరో చోటుకి సులభంగా చేరవేసేలా తిరు మల తిరుపతి దేవస్థానం ఉచిత ధర్మరథాలను నడుపుతోంది. ఈ ఉచిత బస్సుల వల్ల అత్యధిక శాతం మంది భక్తులు తిరుమలకొండపై జిఎన్‌సి టోల్‌గేట్ వద్ద నుంచి జిఎన్‌సి, ఏఎన్‌సి, హెచ్‌విసి, అన్నమయ్య వనం, సన్నిధానం, పద్మావతి విచారణ కార్యాలయం, ఏటిసి, అదనపు ఇఒ కార్యాలయం, వైకుంఠమ్ 1,2 క్యూకాంప్లెక్స్‌లు, చివరకు ఆనం దనిలయం సమీపంలోనికి చేరుకునేందుకు వీలుగా ఉచితధర్మరథాలు డీజిల్‌తో నడిచేవి ≫11



# ఎపికి పెట్టుబడుల వరద



శుక్రవారం విశాఖలో గ్లోబల్ సమ్మిట్ వేదికపై కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీని సన్మానిస్తున్న సిఎం జగన్

≫ అనంతరం పారిశ్రామిక వేత్తలను ప్రతినిధులను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. రాష్ట్రానికి సమ్మిట్ వలన 340 పెట్టుబడి ప్రతిపాదనలు వచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు. ఇన్వెస్టర్లకు సమ్మిట్‌కు విచ్చేసిన మహా దిగ్గజాలకు ఆయన అభినందనలు తెలిపారు. రాజధానిగా మారనున్న విశాఖలో గ్లోబల్ సమ్మిట్ జరగడం గర్వంగా ఉందన్నారు. కొన్ని ఎంవోయులు శనివారం జరుగుతాయని ముఖ్యమంత్రి వెల్లడించారు. విశాఖ చిన్న ఏకనామిక్ హబ్‌గా మారుతుందన్నారు. ఇండియాలో అతి కీలకమైన రాష్ట్రంగా ఏపీ అవతరించిందని ఆయన తెలిపారు.

**పెట్టుబడులకు కారణం జగన్మోహన్‌రెడ్డి బ్రాండ్ ఇమేజ్: మంత్రి అమర్నాథ్**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బ్రాండ్ ఇమేజ్ చూసి వచ్చిన పెట్టుబడులు ఇవి అని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ వేదిక వద్ద శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అంబానీ, ఆదానీ, జిందాల్, ఒబెరాయ్, జిఎంఆర్ కృష్ణ ఎల్లా, భజంగా వంటి పారిశ్రామిక ప్రముఖులు రాష్ట్రంలో పారిశ్రామిక రంగాన్ని ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధను గురించి ఎంత ఆజిటివ్‌గా మాట్లాడారు. తెలుగు ప్రజలంతా చూశారని ఇంతకన్నా ఉదాహరణ ఏముంటుందని ప్రశ్నించారు. కరోనా సమయాన్ని కూడా తట్టుకొని నిర్దిష్ట సమయాన్ని ముందే ఏ పరిశ్రమలు ఉత్పత్తి ప్రారంభించాలనేదు ప్రభుత్వం ఏ విధంగా చొరవ తీసుకుందో పారిశ్రామికవేత్తలు చెప్పిన మాటలు కూడా కళ్ళు ఉండి చూడలేని, నోరు ఉండి మాట్లాడలేని వారికి ఏం జెబుతామని మంత్రి అమర్నాథ్ అన్నారు. జగన్మోహన్‌రెడ్డి నాయకత్వాన్ని పారిశ్రామిక వేత్తలు నమ్ముతున్నారని ఆయన చెప్పారు. రాష్ట్రంలోని సహజ వనరులను వర్క్ ఫోర్స్‌ని చూసి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు తరలి వచ్చారని ఆయన చెప్పారు. 14సెక్టార్లలో పెట్టుబడులు వస్తాయని ఆశించామని అవి 20 వరకు పెరుగుట తమకు మరింత ఆనందంగా ఉందని అన్నారు. 13 లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులలో కనీసం 90 శాతం గ్రౌండ్ అయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశించినట్లు మంత్రి అమర్నాథ్ తెలిపారు. ఒక్కో పరిశ్రమకు ఒక ప్రత్యేక అధికారిని నియమించి పెట్టుబడులు కార్యరూపం దాల్చిన చూడాలని సీఎం గట్టిగా చెప్పారని ఆయన అన్నారు. పెద్దఎత్తున పారి శ్రామిక సదస్సు విజయవంతంగా జరుగుతున్నా కొంతమంది దీనిపై విమర్శలు చేయడం శోచనీయమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బ్రాండ్ ఇమేజ్‌ని దెబ్బతీయడానికి అచ్చెన్నాయుడు ప్రయత్నిస్తున్నారని నేటి సదస్సుకు వచ్చిన పారిశ్రామిక ప్రముఖులను వారు ఎప్పుడైనా చూసారా? అని అమర్నాథ్ ప్రశ్నించారు. 13 లక్షల కోట్ల పెట్టుబడితో 20 రంగాల్లోని 6 లక్షల మందికి ఉపాధితో 340 ప్రతిపాదనలు అందాయని ప్రకటించడం గర్వకారణం. ఈ రోజు మేము 11 లక్షల కోట్లతో 92 ఎంఒయులను అమలు చేస్తాము, మినిలిజలిరేవు అమలుచేయబడతాయని అన్నారు. ఈ సమ్మిట్‌లో మీరు మాకు ముఖ్యమని దేశీయ, అంతర్జాతీయ సమాజానికి తెలియచేయాలనుకుంటున్నాము. రాష్ట్రం అందించే అవకాశాలు, ఆరోగ్యకరమైనపోటీ, దీర్ఘకాలిక భాగస్వామ్యానికి దాని ప్రాధాన్యతను అన్వేషించాలన్నారు. మేము జి.20 హోస్ట్ చేస్తున్నందువల్ల 2023 భారతదేశానికి ముఖ్యమైన సంవత్సరం. మోదీ నేతృత్వంలోని భారతదేశం యొక్క జి20 నాయకత్వం మాకు నిర్ణయాత్మక క్షణం అవుతుందన్నారు. భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలో ఒకటి, విదేశీ ప్రత్యక్షపెట్టుబడులకు కూడా ఏపిరాష్ట్రానికి అగ్రగామిగా ఉంది, సుదీర్ఘ తీరప్రాంతంతో సమృద్ధిగా సహజ వనరులను కలిగి ఉంది, ఏపిలో అభివృద్ధి చెందిన ఓడరేవులు, 6 విమానాశ్రయాలు, 3 పారిశ్రామిక కారిడార్లు, పుష్కలత్వ ప్రదేశం, నైపుణ్యం కలిగిన యువత, విధానఫ్రేమ్‌వర్క్‌తో చురుకైన ప్రభుత్వంతో కూడిన బలమైన ఇన్‌ఫ్రా రాష్ట్రానికి సహాయం చేస్తున్నాయి. ఏపి హెచ్‌ఏ 11 శాతం కంటే ఎక్కువ సంవత్సరానికి అత్యధిక జీఎస్‌డిపి వృద్ధిని సాధించిందన్నారు. ఎగుమతులుపెరిగాయి, ఎస్‌డిజి లక్ష్యాలతో నీతి ఆయోగ్ భారతదేశంలో మూడో స్థానంలో నిలిచింది.

**ఏపికి నాలుగు కీలక స్తంభాలు, గ్రీనికేషన్ డీకార్బనైజేషన్, పారిశ్రామిక, లాజిస్టిక్స్‌ఇన్‌ఫ్రా. -తూర్పు నుండి ఇంజా యొక్క పొడవైన తీరరేఖ గేట్‌వే. -డిజిటలైజేషన్, వ్యవస్థాపకత:** భారతదేశంలో అగ్రగామి రాష్ట్రంగా ఏపికి అవకాశం ఉంది. మూడు పారిశ్రామిక కారిడార్లున్న ఏకైక రాష్ట్రం ఇది. దేశీయంగా అంతర్జాతీయ ఆమోదాలకోసం వన్‌స్టాప్ డిజిటల్ ప్లాట్‌ఫామ్ 21 రోజుల్లో అనుమతులు వస్తాయి. వ్యవస్థాపకత ఇది అనుకూలమైన వాతావరణంతో ఉంటుంది. ఇఒడిబిలో రాష్ట్రం స్థిరంగా మొదటి స్థానంలో ఉంది. సర్వేలో 97.89 శాతం. విజయం అనుకూలత గురించి మాట్లాడుతుంది. సంపూర్ణ పట్టాలను రద్దుచేయడంతో రాష్ట్రప్రభుత్వం పరిశ్రమ ప్రమేయంతో అంతర్జాతీయ ప్రమాణాలతో 26 నైపుణ్య కళాశాలలను కలిగి ఉంది. రాష్ట్రంలో సుస్థిర అభివృద్ధిని నిర్ధారించడానికి నేను ఆలింగనం చాలనుకుంటున్నాను. పునరుద్ధరించాలనుకుంటున్నా న్నారు. ఏపిలోని వివిధ రంగాల సంభావ్యతను పాల్గొని, నిమగ్నమవ్వాలని, అన్వేషించాలని వ్యాపార నాయకులందరినీ మేము కోరుతున్నామన్నారు. మేము ఒక ఫోన్‌కాల్ దూరంలో ఉన్నాము, ఇది మా హామీ అని మేము మీకు హామీ ఇవ్వాలి. మైజాగ్ ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌గా ఉంటుందని, ఇది ఇఒడిబిలో మాకు సహాయపడుతుందని సిఎం జగన్మోహన్‌రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు.



విశాఖలో శుక్రవారం ప్రారంభమైన గ్లోబల్ సమ్మిట్‌కు హాజరైన వివిధ దేశాల ప్రతినిధులు



పారిశ్రామికవేత్త జిఎంఆర్‌ను సన్మానిస్తున్న సిఎం జగన్

## గ్లోబల్ సమ్మిట్‌లో పెట్టుబడుల జోరు

ప్రభాతవార్త, న్యూస్‌నెట్‌వర్క్: విశాఖపట్నంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్-2023లో దేశీయ, అంతర్జాతీయ కార్పొరేట్ దిగ్గజాలు పాల్గొన్నాయి. మొదటి రోజు శుక్రవారం పలు సంస్థలు ముందుకు వచ్చి పెట్టుబడులు పెట్టడానికి ఆమోదం తెలిపాయి. కీలక రంగాల్లో ఎంవోయులు చేసుకున్నారు. ముఖేష్ అంబానీ స్వయంగా పాల్గొన్న ఈ సమ్మిట్‌లో 10 గిగావాట్ల రెన్యూవబుల్ సోలార్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. జిందాల్ గ్రూప్ నెల్లూరు జిల్లా కృష్ణపట్నం సమీపంలో మూడు మిలియన్ టన్నుల స్టీల్ ప్లాంట్ ఏర్పాటుచేసేందుకు సంస్థ చైర్మన్ జిందాల్ ఆమోదం తెలిపారు.

| | |
|---|---|
| ఎన్టీపీసీ .... | 2.35 లక్షల కోట్లు |
| ఏబీసీ లిమిటెడ్ .... | 1.20 లక్షల కోట్లు |
| రెన్యూ పవర్ .... | 97,550 కోట్లు |
| ఇండోసోల్ .... | 76,033 లక్షల కోట్లు |
| ఏసీఎంఈ .... | 68,976 లక్షల కోట్లు |
| టీఈపీఎస్ఓఎల్ .... | 65,000 లక్షల కోట్లు |
| జేఎస్‌డబ్ల్యు గ్రూప్ .... | 50,632 లక్షల కోట్లు |
| హంచ్ వెంచర్స్ .... | 50 వేల కోట్లు |
| అవాదా గ్రూప్ .... | 50 వేల కోట్లు |
| గ్రీన్ కో .... | 47 వేల కోట్లు |
| ఓసీఐఓఆర్ .... | 40 వేల కోట్లు |
| హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ .... | 30 వేల కోట్లు |
| వైజాగ్ టెక్ పార్క్ .... | 21,844 కోట్లు |
| అదానీ ఎనర్జీ గ్రూప్ .... | 21,820కోట్లు |
| ఎకోరెన్ ఎనర్జీ .... | 15,500కోట్లు |
| సెరంటికా .... | 12,500కోట్లు |
| ఎన్‌హెచ్‌పీసీ .... | 12 వేల కోట్లు |
| అరబిందో గ్రూప్ .... | 10,365 కోట్లు |
| ఓ2పవర్ గ్రూప్ .... | 10 వేల కోట్లు |
| ఏజీపీ సిటీ గ్యాస్ .... | 10 వేల కోట్లు |
| జేసన్ ఇన్‌ఫ్రా .... | 10 వేలకోట్లు |
| ఆదిత్య బిర్లా గ్రూప్ .... | 9,300 కోట్లు |
| జిందాల్ స్టీల్స్ .... | 7,500 కోట్లు |
| టీసీఎల్ .... | 5,500 కోట్లు |
| ఏఎం గ్రీన్ ఎనర్జీ .... | 5 వేల కోట్లు |
| ఉత్కర్ష అల్యూమినియం .... | 4,500 కోట్లు |
| ఐఓసీఎల్ .... | 4,300 కోట్లు |
| వర్మని పవర్ .... | 4,200 కోట్లు |
| ఆశ్రయం ఇన్‌ఫ్రా .... | 3,500 కోట్లు |
| మైహోమ్స్ .... | 3,100 కోట్లు |
| వెలికా జల విద్యుత్ .... | 3 వేల కోట్లు |
| డైకిన్ .... | 2,600 కోట్లు |
| సన్నీ ఓపోటెక్ .... | 2,500 కోట్లు |
| భూమి వరల్డ్ .... | 2,500 కోట్లు |
| అల్ట్రాటెక్ .... | 2,500 కోట్లు |
| ఆంధ్రా పేపర్ .... | 2 వేల కోట్లు |
| మోండాలెజ్ .... | 1,600 కోట్లు |
| అష్షన్ ఎనర్జీ .... | 1,500 కోట్లు |
| గ్రీడ్ ఎడ్జ్ వర్క్స్ .... | 1,500 కోట్లు |
| టీవీఎస్ .... | 1,500 కోట్లు |
| హైజెన్‌కో .... | 1,500 కోట్లు |
| వెల్ప్‌వన్ .... | 1,500 కోట్లు |
| ఒబెరాయ్ గ్రూప్ .... | 1,350 కోట్లు |
| దేవభూమి రోప్‌వేస్ .... | 1,250 కోట్లు |
| సాగర్ పవర్ .... | 1,250 కోట్లు |
| లాంగ్ గ్రూప్ .... | 1,210 కోట్లు |
| ఎలక్ట్రో స్టీల్ కాస్టింగ్స్ .... | 1,113 కోట్లు |
| డెక్కన్ ఫైన్ కెమికల్స్ .... | 1,110 కోట్లు |
| డ్రీమ్ వ్యాలీ .... | 1,080 కోట్లు |
| భ్రమరాంబ గ్రూప్ .... | 1,038 కోట్లు |
| మంజీరా హోటల్స్ .... | వెయ్యి కోట్లు |
| ఏస్ అర్బన్ డెవలపర్స్ .... | వెయ్యి కోట్లు |
| శారదా మెటల్స్ .... | వెయ్యి కోట్లు |
| ఎంఆర్‌కెఆర్ కన్‌స్ట్రక్షన్స్ .... | వెయ్యి కోట్లు |
| సెల్‌కాన్ .... | వెయ్యి కోట్లు |
| తుని హోటల్స్ .... | వెయ్యి కోట్లు |
| విష్ణు కెమికల్స్ .... | వెయ్యి కోట్లు |

## ఇంటి దగ్గరే విచారించాలి

≫ ఉద్యోగి ప్రమీలను ఈ నెల ఆరున విచారణకు హాజరు కావాలని సీఐడీ ఆదేశించింది. దీనిపై నారా యణ హైకోర్టును ఆశ్రయించారు. ఆయన తరపున హైకోర్టులో మాజీ అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు. మహిళలను ఇంటి దగ్గరే విచారించాలని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు లున్నాయని దమ్మాలపాటి కోర్టు దృష్టికి తెచ్చారు. వాదనలను పరిగణనలోకి తీసుకుని పిటిషనర్లను ఇంటి దగ్గరే విచారించాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది.

**SINGAM KUIL ORANGE FRIDAY**
DrawDate on:03/03/23

**DAY - SINGAM SERIES Dr No:176**
1st Prize Rs.100000/- 135784
2nd Prize Rs.7000/- 46309
3rd Prize Rs.3500/- 15636 17216 20582 22097 30807 46849 48306 59542 85173 87644
4th Prize Rs.200/- 1863 1951 3493 5364 6425 7618 7651 7760 9222 9261
5th Prize Rs.100/- 2202 2844 2931 3733 4884 5254 6205 7464 7912 9944
6th Prize Rs.50/- 0068 1589 3394 5034 6268 7481 9231 0080 1659 3583 5073 6273 7967 9418 0444 2140 3608 5174 6559 8014 9449 0462 2208 3626 5195 6695 8098 9475 0477 2278 3651 5229 6732 8308 9512 0784 2286 3893 5405 6925 8436 9690 0903 2357 4090 5457 6947 8443 9767 0922 2461 4123 5538 7062 8500 9917 1093 2596 4261 5982 7083 8541 9959 1201 2933 4554 5995 7155 8563 9984 1209 2964 4688 6005 7220 8676 1219 3265 4738 6027 7243 8712 1251 3294 4818 6056 7264 8734 1335 3345 4954 6201 7384 9005 1395 3391 4971 6226 7404 9115

**DAY - KUIL SERIES Dr No:176**
1st Prize Rs.100000/- 842135
2nd Prize Rs.7000/- 13405
3rd Prize Rs.3500/- 17460 20470 44076 44278 45901 49953 55661 64767 70406 97066
4th Prize Rs.200/- 1666 2410 3559 3561 5776 6030 6032 6979 7137 9096
5th Prize Rs.100/- 0587 2852 4268 4887 5421 6975 7181 7873 7876 8500
6th Prize Rs.50/- 0146 1386 2713 4402 5856 7139 8846 0257 1466 2749 4538 5886 7293 8860 0533 1786 2774 4655 6104 7331 9027 0562 1805 2786 4703 6111 7588 9092 0597 1973 3374 4710 6115 7788 9200 0605 2027 3376 4735 6150 7836 9400 0634 2073 3599 4920 6298 7945 9566 0641 2111 3661 4936 6736 8005 9706 0890 2281 3894 4957 6804 8159 9886 1002 2316 3948 5034 6817 8220 9969 1038 2562 4054 5187 6824 8317 1102 2617 4063 5335 7015 8614 1116 2623 4178 5400 7034 8659 1125 2624 4312 5648 7116 8762 1202 2676 4391 5849 7133 8831

**ROSA DEAR GOLD FRIDAY**
DrawDate on:03/03/23

**DAY - ROSA SERIES Dr No:176**
1st Prize Rs.100000/- 352467
2nd Prize Rs.7000/- 26466
3rd Prize Rs.3500/- 09484 10023 24995 30787 37010 54256 67623 75052 81599 82987
4th Prize Rs.200/- 0216 1536 3280 3355 4546 5969 6069 7047 7092 9058
5th Prize Rs.100/- 0290 0683 1638 2551 3013 5472 5543 7565 8933 8942
6th Prize Rs.50/- 0061 1250 1923 3793 5755 7702 9150 0123 1394 1961 3802 5848 7939 9192 0125 1397 2052 3944 6014 7941 9305 0221 1497 2127 4076 6060 7985 9325 0360 1517 2257 4259 6286 8025 9405 0463 1531 2502 4348 6596 8040 9467 0480 1549 2548 4443 6709 8094 9551 0663 1679 2641 4481 6739 8293 9701 0737 1745 2914 4742 6894 8401 9811 0824 1783 3017 4808 7076 8429 9958 0869 1804 3063 4913 7102 8461 0975 1830 3349 4975 7251 8838 1158 1858 3378 5060 7301 8988 1162 1889 3516 5328 7442 9003 1170 1909 3748 5471 7580 9023

**DAY - DEAR SERIES Dr No:176**
1st Prize Rs.100000/- 528526
2nd Prize Rs.7000/- 32649
3rd Prize Rs.3500/- 02537 02881 29200 32302 38512 41801 46140 54534 87370 88024
4th Prize Rs.200/- 0282 0893 2174 2833 3246 4906 6310 7920 7928 8126
5th Prize Rs.100/- 1482 2168 2480 4025 4648 4779 5083 5504 7410 7573
6th Prize Rs.50/- 0078 1213 3211 4835 5896 7112 8388 0235 1395 3408 4874 5915 7155 8422 0443 1528 3512 4960 5973 7244 8511 0465 1657 3713 5112 5994 7259 8855 0474 1723 3895 5139 6107 7266 8948 0610 1762 4005 5143 6202 7651 8954 0657 1854 4013 5148 6303 7712 8983 0828 2422 4151 5202 6410 7931 9401 0841 2466 4317 5213 6427 7933 9754 0966 2749 4448 5215 6693 7942 9909 0968 2753 4455 5570 6710 7999 1100 2781 4533 5694 6747 8010 1119 2989 4543 5702 6879 8029 1196 3046 4580 5765 7094 8130 1199 3114 4701 5844 7107 8246

**THANGAM VAIRAM CHARM FRIDAY**
DrawDate on:03/03/23

**DAY - THANGAM SERIES Dr No:176**
1st Prize Rs.100000/- 727359
2nd Prize Rs.7000/- 68309
3rd Prize Rs.3500/- 09568 18952 27415 50648 60532 64388 71779 80441 82800 95867
4th Prize Rs.200/- 0036 2033 3690 5113 5126 7433 8999 9412 9827 9974
5th Prize Rs.100/- 0024 1190 2367 2905 3464 3558 6171 7045 7809 7981
6th Prize Rs.50/- 0162 2431 3365 4753 6149 7426 9072 0376 2485 3381 4807 6154 7658 9224 1012 2595 3470 4842 6268 7778 9447 1060 2680 3485 5099 6483 7959 9504 1063 2726 3517 5118 6504 8033 9515 1066 2759 3712 5342 6639 8111 9572 1193 2781 3892 5523 6707 8115 9597 1414 2802 4069 5558 6753 8154 9693 1599 2819 4159 5597 7033 8201 9863 1881 2931 4167 5781 7042 8211 9867 1957 3249 4368 5942 7048 8577 2065 3259 4489 6006 7084 8749 2078 3268 4531 6085 7105 8820 2110 3303 4606 6115 7142 8903 2133 3355 4710 6148 7158 9014

**DAY - VAIRAM SERIES Dr No:35**
1st Prize Rs.50000/- 417893
2nd Prize Rs.7000/- 95915
3rd Prize Rs.3500/- 06514 24097 24545 30039 41197 41873 51676 53118 64708 92540
4th Prize Rs.200/- 0219 2869 3487 6009 6042 6605 6917 7512 7735 9547
5th Prize Rs.100/- 0117 1529 2038 2088 4433 5941 6271 6690 6831 9099
6th Prize Rs.50/- 0399 2101 3627 4594 5591 6488 8711 0514 2398 3733 4664 5594 6568 8734 0695 2514 3776 4699 5599 6650 9174 0947 2562 3784 4720 5849 6899 9451 1032 2594 3808 4871 5870 6903 9531 1044 2809 4187 4918 5886 7354 9763 1094 2829 4256 4990 6002 7427 9787 1133 2913 4261 5068 6049 7508 9849 1402 2947 4315 5128 6125 7561 9886 1552 2960 4390 5217 6189 7933 9942 1580 3005 4507 5227 6246 8087 1656 3082 4510 5450 6258 8339 1717 3160 4526 5510 6294 8465 1829 3231 4542 5520 6377 8580 1932 3254 4582 5530 6400 8645

**NALLANERAM MANI CHARM FRIDAY**
DrawDate on:03/03/23

**DAY - NALLANERAM SERIES Dr No:176**
1st Prize Rs.50000/- 667235
2nd Prize Rs.7000/- 05031
3rd Prize Rs.3500/- 12315 19494 20391 33822 62652 65660 67795 69750 74361 92511
4th Prize Rs.200/- 0239 2306 2800 4251 5293 5400 6879 6884 9233 9508
5th Prize Rs.100/- 0217 2212 2639 2829 3039 3417 7384 8026 9470 9876
6th Prize Rs.50/- 0065 1643 2807 4519 6145 7247 8799 0161 1666 2921 4603 6220 7268 8922 0210 1783 2979 4655 6227 7708 9021 0342 1789 3020 4812 6258 7931 9320 0496 1820 3537 4904 6334 7938 9325 0562 1982 3632 5181 6385 7939 9407 0697 2018 3677 5229 6434 7961 9418 0773 2032 3683 5317 6510 8065 9700 0799 2058 3790 5335 6524 8178 9886 0880 2105 4124 5373 6624 8355 9936 1135 2257 4176 5692 6831 8385 1265 2324 4241 5774 7078 8592 1273 2551 4371 5800 7080 8599 1286 2591 4459 5835 7177 8663 1543 2677 4504 6038 7197 8779

**DAY - MANI SERIES Dr No:35**
1st Prize Rs.50000/- 943240
2nd Prize Rs.7000/- 73355
3rd Prize Rs.3500/- 05986 11457 14752 27440 28803 39896 41229 47736 56177 91942
4th Prize Rs.200/- 1237 3152 3749 5139 5252 6451 6708 7087 7388 9566
5th Prize Rs.100/- 0831 1029 2923 3311 4932 5135 6622 7969 8850 9889
6th Prize Rs.50/- 0001 1865 3556 4794 6094 7914 9133 0179 2091 3589 4854 6172 8030 9215 0296 2137 3635 5086 6429 8080 9226 0501 2167 3997 5255 6532 8081 9313 0716 2169 4026 5266 6584 8353 9318 0746 2264 4159 5358 6643 8371 9467 0797 2278 4169 5434 6905 8390 9625 0849 2298 4193 5465 6926 8619 9688 0871 2358 4208 5493 6964 8644 9885 1231 2732 4348 5726 7303 8887 9903 1541 2895 4596 5740 7370 8929 1543 2930 4608 5890 7402 8951 1599 3401 4640 5957 7442 9054 1614 3520 4654 5977 7529 9090 1698 3545 4699 6004 7549 9104

**KUMARAN VISHNU STORM FRIDAY**
DrawDate on:03/03/23

**DAY - KUMARAN SERIES Dr No:176**
1st Prize Rs.50000/- 632716
2nd Prize Rs.7000/- 54823
3rd Prize Rs.3500/- 14659 16124 16375 16913 19854 41447 50215 61337 68832 83359
4th Prize Rs.200/- 1722 2809 3135 4851 5723 6749 7100 8116 8851 9084
5th Prize Rs.100/- 3176 3273 4116 5496 6326 7032 7315 7449 7525 7670
6th Prize Rs.50/- 0116 2325 3557 5192 6672 7488 8884 0439 2399 3606 5251 6753 7502 8987 0628 2471 3634 5368 6766 7769 9095 0748 2479 3694 5851 6879 7773 9153 0859 2524 3722 6074 6880 7856 9162 1006 2554 3941 6241 6935 7937 9322 1235 2658 4059 6267 6937 7998 9705 1375 2950 4167 6372 6995 8086 9741 1472 3079 4255 6428 7021 8111 9758 1697 3228 4519 6447 7023 8150 9763 1762 3268 4569 6456 7035 8184 1828 3307 4637 6501 7137 8293 1855 3336 4725 6545 7271 8549 1865 3428 4760 6613 7364 8582 2185 3546 4838 6627 7396 8776

**DAY - VISHNU SERIES Dr No:176**
1st Prize Rs.50000/- 434938
2nd Prize Rs.7000/- 73917
3rd Prize Rs.3500/- 00467 11371 12319 19607 26221 67977 74059 77972 93284 97770
4th Prize Rs.200/- 0903 1421 4234 4750 4970 5341 5932 7799 8284 8699
5th Prize Rs.100/- 3364 5085 5413 5415 5456 5570 5779 7045 7488 8942
6th Prize Rs.50/- 0063 1354 2781 3960 5267 7222 9245 0262 1672 3023 3978 5351 7245 9427 0269 1930 3104 4084 5702 7443 9434 0310 1973 3114 4123 5943 7623 9440 0335 2013 3156 4140 6062 7831 9474 0345 2026 3225 4199 6076 8046 9576 0456 2125 3302 4576 6096 8058 9597 0466 2136 3332 4605 6435 8127 9733 0478 2158 3537 4744 6500 8186 9781 0482 2176 3617 4767 6719 8756 9939 0528 2357 3724 4780 6731 9000 0740 2465 3770 5096 6768 9099 0931 2661 3784 5155 7020 9163 1054 2692 3905 5178 7067 9178 1311 2754 3942 5215 7079 9183

**SWARNALAXMI LION DIAMOND FRIDAY**
DrawDate on:03/03/23

**SWARNALAXMI SERIES Dr No:176**
1st Prize Rs.50000/- 237303
2nd Prize Rs.7000/- 94803
3rd Prize Rs.3500/- 15563 26494 37569 48440 48984 59658 61197 61579 72631 83642
4th Prize Rs.200/- 0700 0908 2359 2913 5881 7002 7205 7890 8594 9699
5th Prize Rs.100/- 0172 1018 1235 1581 3185 4447 5353 6806 9111 9439
6th Prize Rs.50/- 0003 1597 3495 4987 6637 7797 9166 0098 1661 3635 5349 6702 8265 9170 0143 1783 3741 5408 6710 8267 9212 0183 1860 3760 5601 6742 8279 9291 0278 1897 3853 5622 6762 8284 9430 0525 1951 3875 5679 6821 8332 9564 0921 2155 3964 5702 7147 8435 9573 1021 2182 4041 5752 7276 8500 9598 1073 2279 4241 5813 7307 8508 9644 1081 2455 4249 6013 7321 8587 9869 1130 2707 4317 6093 7473 8632 1190 2931 4736 6151 7563 8713 1427 3000 4755 6299 7609 8993 1518 3028 4811 6454 7676 9018 1591 3454 4961 6630 7706 9060

**DAY - LION SERIES Dr No:35**
1st Prize Rs.50000/- 647803
2nd Prize Rs.7000/- 71952
3rd Prize Rs.3500/- 14438 14781 25320 36330 36924 58663 69700 71520 82770 93739
4th Prize Rs.200/- 1510 1803 1930 2296 2632 3417 4165 4368 6104 7843
5th Prize Rs.100/- 0714 1733 1857 2291 3316 4303 4635 5567 7177 8944
6th Prize Rs.50/- 0137 1228 2847 4181 6223 7238 9090 0140 1453 2899 4249 6269 7284 9299 0172 1529 2906 4377 6438 7301 9301 0186 1657 2925 4432 6589 7567 9333 0201 1728 2944 4552 6661 7790 9561 0411 1798 3038 4617 6694 7899 9610 0455 1933 3214 4647 6716 7965 9835 0537 1958 3475 4659 6820 8005 9901 0544 1997 3543 4689 7020 8035 9925 0634 2032 3640 4732 7051 8037 9943 0736 2408 3820 4765 7096 8086 0932 2613 3822 4980 7116 8524 1013 2650 3857 5281 7118 8535 1094 2800 3992 5653 7141 8628 1206 2841 4092 5819 7157 9018

## గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో పర్యాటక వైభవం: ఎంపి విజయసాయి

**విశాఖపట్నం, మార్చి 3, ప్రభాతవార్త:** విశాఖలో శుక్రవారం నుంచి రెండు రోజుల పాటు జరుగుతున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2023లో మొదటి రోజు వివిధ రంగాలతో పాటు పర్యాటక రంగంలోనూ పెట్టుబడులు వెల్లువెత్తాయని రాజ్యసభ సభ్యులు వైకాపాజాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ట్విట్టర్ వేదికగా శుక్రవారం గ్లోబల్క్ష ఇన్వెస్టర్స్ సమ్మిట్ కి సంబంధించి ఆయన పలు అంశాలు వెల్లడించారు. ఒక్క పర్యాటక రంగంలోనే 21050.86కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ఆ రంగానికి చెందిన దిగ్గజ సంస్థలు, ఒబెరాయ్, తాజ్, గ్వారీ సన్ గ్రూప్స్ ముందుకు వచ్చాయని అన్నారు. కన్వెన్షన్ సెంటర్లు స్టార్ హోటల్ వచ్చాయిని అన్నారు. కన్వెన్షన్ సెంటర్లు,స్టార్ హోటళ్లు, వాటర్ స్పోర్ట్స్ వంటి 122 పర్యాటక ప్రాజెక్టులు ఏర్పాటు చేసేందుకు పారి శ్రామిక దిగ్గజాలు సిద్ధపడినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో పర్యాటక రంగంలో పెట్టుబడుల ద్వారా 39000 మందికి పైగా ఉపాధి అవకాశాలు లభిస్తామని పరోక్షంగా వేల మందికి ఉపాధి దొరుకుతుందని అన్నారు. **చరిత్ర సృష్టించిన విశాఖ గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్:** గ్లోబల్ ఎన్విస్టర్ ్స సమ్మిట్ విశాఖ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని విజయసాయిరెడ్డి అన్నారు. సమ్మిట్ లో 25దేశాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారని 46మంది దౌత్యవేత్తలు పాల్గొన్నారని అన్నారు. అలాగే 30మంది గ్లోబల్ బిజినెస్ లీడర్లు పాల్గొన్నారని అన్నారు. 15ఫోకస్ సెక్టార్ సెస్సన్స్ నిర్వహించినట్లు తెలిపారు. పలువురు పారిశ్రామిక దిగ్గజాలు ఎంవోయూలపై సంతకాలు చేసినట్లు తెలిపారు. 1400 మందికిపైగా ప్రతినిధులు హాజరయ్యారని తెలిపారు. సమ్మిట్ మొదటి రోజే పెద్ద ఎత్తున విజయవంతంమై చరిత్ర సృష్టించిందని ఆయన అన్నారు.

# విశాఖ నుంచే పాలన!

≫ న్నారు. ఈ ప్రాజెక్టులు ప్రారంభించడానికి అవసరమైన భూప్రాంతాలను కూడా ప్రభుత్వం గుర్తించడని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక భౌగోళిక లక్షణాలు ఉన్నా యని, 34 గిగావాట్ల పంప్డ్ హైడ్రో స్టోరేజీ ప్రాజెక్టలకు అవకాశం ఉందని, అతి పెద్దదైన తీర ప్రాంతాన్ని వినియోగించుకుని గ్రీన్ హైడ్రోజన్ విని యోగం, ఉత్పత్తి, ఎగుమతులకు రాష్ట్రంలో అపార అవకాశాలు ఉన్నాయని వివరించారు. దేశంలో మూడు పారిశ్రామిక కారిడార్లు ఉన్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని సిఎం జగన్ అన్నారు. విశాఖ - చెన్నయ్ పారిశ్రామిక వాడ, చెన్నయ్ - బెంగళూరు పారిశ్రామిక వాడ, హైదరాబాద్ - బెంగళూరు పారిశ్రామిక వాడలు రాష్ట్రంలో ఉన్నాయని ఆయన వివరించారు. డిమాండ్ ఉన్న ప్రాంతాలకు ఈ కారిడార్లు సమీపంలో ఉన్నాయని, వీటికి పోర్టులతో అద్భుత రవాణా అనుసంధానం కూడా ఉందని చెప్పారు. ఈ పారిశ్రామిక కారిడార్లలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న టెన్ నోడ్స్ ఇండస్ట్రియల్ హబ్‌లుగా తయారు అవుతున్నాయని ఆయన వివరించారు సరుకు రవాణా సమయంలో ఖర్చులను ఆదా చేయడానికి రాష్ట్రంలోని వ్యూహాత్మక ప్రాంతాల్లో 5 మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్కులను కూడా అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన వివరించారు. సముద్ర ఉత్పత్తులను పెంచడానికి, ప్రాసెసింగ్‌ల కోసం కొత్తగా 9 హార్బర్ల నిర్మాణం చేపట్టినట్లు ఆయన చెప్పారు. అంతేకాకుండా వివిధ పారిశ్రామిక రంగాలకు సంబంధించి ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు కూడా రాష్ట్రంలో ఉన్నాయని ఆయన వివరించారు. ఫార్మాస్యూటికల్స్, టెక్స్‌టైల్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్ తదితర రంగాలకు సంబంధించి నిర్ధిష్టంగా క్లస్టర్లు ఉన్నాయని ఆయన చెప్పారు. ఇవి చక్కటి మౌళిక సదుపాయాలను నిపుణులైన మానవ వనరులను అందిస్తాయని ముఖ్యమంత్రి జగన్ అన్నారు.



శుక్రవారం విశాఖలో జరిగిన గ్లోబల్ సమ్మిట్‌లో ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న కేంద్రమంత్రి గడ్కరీ

# పెండింగ్ పెట్టు- 'లక్షలు' కొట్టు!

≫ చేరినట్లు సమాచారం. గతనెల జిల్లాస్థాయి సబ్‌రిజిస్ట్రార్ సమావేశంలో ఇదే విషయాన్ని కడపజిల్లా రిజిస్ట్రార్ ప్రశ్నించినట్లు తెలిసింది. అంతేగాకుండా పెండింగ్ డాక్యుమెంట్ల సమస్య బయటపడితే ఎక్కడ సమస్య తనకు చిక్కుకుంటుందోనన్న భయంతో డిఆర్ ఇటీవలే స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డిఐజికి ప్రత్యేక నివేదిక పంపినట్లు తెలిసింది. పెండింగ్ డాక్యుమెంట్లలో లోకల్ డాక్యుమెంట్లకంటే ఎనీవేర్ ఆప్షన్‌లో వచ్చినవే ఎక్కువ అని తెలుస్తోంది. ప్రధానంగా నిషేదిత భూములకు సంబంధించినవే అధికంగా ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. అసలు విషయానికి వస్తే రిజిస్ట్రేషన్‌శాఖ నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ కోసం కార్యాల యానికి వచ్చిన ఏ డాక్యుమెంట్ అయినా అకౌంట్ ఎలో నమోదు పరచాలి. పెండింగ్ పెట్టాల్సి వస్తే కారణం పేర్కొంటూ మినిట్ బుక్‌లో నమోదు చేయాలి. ఈ అకౌంట్‌లన్ని ప్రతిరోజు క్లోజ్ చేయాల్సిందే. అయితే శాఖాపరంగా అవినీతి తారాస్థాయికి చేరి ఉన్నతస్థాయిలో అజమాయిషి కొరవడిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందుకే పెండింగ్ డాక్యుమెంట్‌లు పెరిగిపోతున్నాయి. కడప రూరల్ సబ్‌రిజిస్ట్రార్ శ్యామలాదేవిని పెండింగ్ డాక్యుమెంట్లపై వివరణ కోరగా గతంలో పనిచేసిన సబ్‌రిజిస్ట్రార్ సుబ్బరాయుడు పెండింగ్ పెట్టి వెళ్లారని, ప్రస్తుతం ఏమీ లేవని అన్నీ తిరస్కరించినట్లు పేర్కొన్నారు. ఈ విషయంపై డిఐజికి కడప జిల్లా రిజిస్ట్రార్ చెన్నకేశవరెడ్డిని గత 2 రోజులుగా వివరణ కోరేందుకు ప్రయత్నించినా స్పందించలేదు. ఏది ఏమైనా రిజిస్ట్రేషన్‌శాఖలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ఉన్నతస్థాయిలో అందుబాటులో ఉన్న ఆడిటింగ్ వ్యవస్థకు దిశా నిర్దేశం చేసి వ్యవస్థను చక్కదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## అందుకే ఉగ్రవాదులు నన్ను చంపలేదు..

≫ వెళ్లానన్న కారణంతోనే వాళ్ల తనపై దాడి చేయలేదని రాహుల్ అన్నారు. రాహుల్ గతేడాది సెప్టెంబర్ 7న తమిళనాడు లోని కన్యాకుమారి నుంచి భారత్ జోడో యాత్రను ప్రారంభించి 12 రాష్ట్రాల మీదుగా కొనసాగించి, ఈ యేడాది జనవరి 30న కాశ్మీర్‌లో యాత్రను ముగించిన విషయం తెలిసిందే. కాశ్మీర్‌లోకి జోడో యాత్ర ప్రవేశించినప్పుడుభద్రతాపరమైన సమస్యలు ఎదురయ్యాయి.ఆ సందర్భాన్నే తాజాగా రాహుల్ తన కేంబ్రిడ్జి ప్రసంగంలో గుర్తు చేశారు.

## వారం - వర్జ్యం

4-3-2023 శనివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం, కార్తి శతభిషం
ద్వాదశి ఉ.11-46; పుష్యమి సా.06-52
వర్జ్యం లేదు
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** కుటుంబ సమస్యలుంటాయి. ఉన్నతాధికారులను కలుస్తారు.

**వృషభం:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు.

**మిథునం:** అన్ని వ్యవహారాల్లో విజయం. సమస్యలు పరిష్కారం.

**కర్కాటకం:** భోజన సౌఖ్యం. పనులు పూర్తి చేస్తారు. వాహన యోగం.

**సింహం:** స్త్రీలకు సమస్యలుంటాయి. ఖర్చులు అధికంగా వుంటాయి.

**కన్య:** కంటి సమస్యలుంటాయి. స్త్రీల వల్ల సమస్యలుంటాయి.

**తుల:** మనస్పర్థలుంటాయి. వృథా ఖర్చులుంటాయి.

**వృశ్చికం:** తీర్థ యాత్రలు చేస్తారు. ఆర్థికంగా బాగుంటుంది. కార్య సిద్ధి.

**ధనుస్సు:** కుటుంబంలో కలతలకు ఆస్కారం. అసహనంగా ఉంటుంది.

**మకరం:** వ్యాపారం నెమ్మదిస్తుంది. ఇతరులకు సామాన్య ధన లాభం.

**కుంభం:** పనులు పూర్తవుతాయి. అధిక ధన లాభ సూచనలున్నాయి.

**మీనం:** మానసిక ప్రశాంతత కరువవుతుంది. ఆర్థికంగా బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# కాలినడక భక్తులకు త్వరలో 'దివ్యదర్శనం'టోకెన్లు!

## వీలైనంత త్వరగా కాషన్ డిపాజిట్ జమచేసేలా చర్యలు

## 'డయల్ యువర్ ఇఒ'లో ధర్మారెడ్డి



**తిరుమల,మార్చి 3ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి కాలినడకన వచ్చే భక్తులకు వీలైనంత త్వరగా "దివ్యదర్శనం"టోకెన్లు జారీకి ఏర్పాట్లు చేస్తామని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. టోకెన్లు జారీపై సమగ్ర నివేదిక తయారుచేసి, విధివిధానాలు ఖరారు చేస్తామన్నారు. ఎలాంటి దర్శనం టిక్కెట్లు, టోకెన్లు లేకుండా తిరుమలకు వచ్చేభక్తులకే ఈ టోకెన్లు జారీచేసేలా యాప్‌లో సాఫ్ట్‌వేర్ రూపొందిస్తామన్నారు. ఇష్టదైవమ్ దర్శనార్థమ్ తిరుమలకు వచ్చిన భక్తులు అద్దె గదులు పొందే సమయంలో వసూలుచేస్తున్న కాషన్ డిపాజిట్ నగదు త్వరగా భక్తుల అకౌంట్‌కు జమ అయ్యేలా చర్యలు తీసుకుంటుమన్నారు. ఎవరికైనా సాంకేతిక కారణాలతో డిపాజిట్ తిరిగి రావడం ఆలస్యమైతే వసతికల్పన విభాగాన్ని సంప్రదించాలని సూచించారు. అంతేగాక భక్తులకు తక్కువ అద్దె గదుల కేటాయింపు సమయంలో 500 రూపాయలు, వెయ్యిరూపాయలు వసూలు చేస్తున్న కాషన్ డిపాజిట్‌ను వీలైనంత త్వరగా రీఫండ్ జరిగేలా కూడా చూస్తామన్నారు. శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో "డయల్ యువర్ ఇఒ" కార్యక్రమం జరిగింది. దేశం నలుమూలల నుంచి పలువురు భక్తులు అడిగిన ప్రశ్నలు, సలహాలు, సూచనలపై ఇఒ ధర్మారెడ్డి సావధానంగా మాట్లాడారు. హిందూపురం నుంచి అశోక్‌కుమార్ మాట్లాడుతూ నడిచి వచ్చే భక్తులకు దివ్యదర్శనం టోకెన్లు జారీచేయాలనికోరారు. ఈ ప్రశ్నకు సమాధానంగా ఇఒ విధివిధానాలు ఖరారుచేసి త్వరలో అమలుచేస్తామన్నారు. పులివెందుల నుంచి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తిరుమలకు వచ్చామని, వసతి కోసం తీసుకున్న గదికి కాషన్ డిపాజిట్ చెల్లించామని,అయితే మూడునెలలుగా డిపాజిట్ జమకాలేదని తెలిపారు. దీనిపై స్పందించిన ఇఒ క్రెడిట్,డెబిట్ కార్డుద్వారా డిపాజిట్ చెల్లించిఉంటే మూడురోజులలో అదే అకౌంట్‌కు డబ్బులు జమ అవుతాయన్నారు. వసతి కల్పన విభాగం అధికారులు మీ విషయం పరిశీలిస్తారని ఆయన చెప్పారు. విశాఖపట్నంకు చెందిన పవన్‌కుమార్ మాట్లాడుతూ కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చామని, వెంకన్న ఆలయంలోనికి ప్రవేశించే సమయంలో, దర్శనానంతరం వెలుపలకు వచ్చేటపుడు తోపులాట ఎక్కువగా ఉందని ఫిర్యాదు చేశారు. ఈ సమాధానంగా ఆలయంలో భక్తుల మధ్య తోపులాట లేకుండా చూస్తామన్నారు.

మహబూబ్ నగర్‌నుంచి వినయ్ మాట్లాడుతూ తిరుమలలో జలప్రసాదిని నీరు బాగా ఉండటం లేదని, ప్లాస్టిక్ సీసాలు నిషేధించడంతో భక్తులు తాగునీటికి ఇబ్బందిపడుతున్నారని అన్నారు. దీనిపై స్పందించిన ఇఒధర్మారెడ్డి ప్రతిరోజూ జలప్రసాదిని నీటిని పరీక్షిస్తామని డ్యామ్‌లోని నీటిని కూడా పరీక్షించిన తరువాతే సరఫరా చేస్తు న్నామన్నారు.గదుల కేటాయింపుకౌంటర్ల వద్ద తక్కువ ధరకు టప్పర్‌వేర్, రాగి సీసాలను అందుబాటులో ఉంచుతామని వివరించారు.

దువ్వాడ నుంచి హరిబాబు, కడప నుంచి భాస్కర్ మాట్లా డుతూ మార్చినెలలో గది బుకింగ్‌కు యుపిఐ పేమెంట్ చేశామన్నారు. కానీ రశీదు రాలే దని, గదులు ఖాళీ చేసే సమయంలో కొందరు డబ్బులు అడుగుతున్నారని ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఆయన భక్తులు ఎవరూ ఎవరికీ డబ్బులు ఇవ్వకండని, విజి లెన్స్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

హైదరాబాద్ నుంచి మాలతి మాట్లాడుతూ అంగప్రదక్షిణ టోకెన్లు ఆఫ్‌లైన్‌లో కూడా తిరుమలలో పునఃప్రవేశపెట్టండని కోరారు. ఈ ప్రశ్నకు ఇఒ సమాధానంగా తిరుమలకు వస్తున్న భక్తులు అంగప్రదక్షణ టోకెన్లుకు గంటలు క్యూలో వేచివుండాల్సి వస్తోందని, భక్తుల విజ్ఞప్తి మేరకే ఆన్‌లైన్‌లో విడుదల చేస్తున్నామన్నారు.

విజయవాడ నుంచి విజయరామారావు మాట్లాడుతూ ఆర్జితసేవల ధరలు కనీసం 500రూపాయలు చేశారని, ఆర్జిత బ్రహ్మోత్సవం, వసంతోత్సవం టిక్కెట్లను కూడా పెంచారన్నారు. దర్శనం టిక్కెట్ 300 రూపాయలని, సేవల్లో కూర్చు నేందుకు 200 రూపాయలు గా నిర్ణయిం చాము. హైదరాబాద్‌కు చెందిన లక్ష్మి మాట్లా డుతూ తిరుమలలో 100 రూపాయలు అద్దె గదికి 500 రూపాయలు కాషన్ డిపాజిట్ తీసుకుంటున్నారని, సామాన్యభక్తులకు ఇబ్బందిగా ఉందన్నారు. ఇందుకు ఇఒ స్పందిస్తూ పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ సదాభార్గవి, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖ కుమార్, ఎస్ఇ 2 జగదీశ్వరరెడ్డి, ఐటి జిఎం సందీప్‌రెడ్డి, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి, డిప్యూటీ ఇఒ భాస్కర్,వింగ్ విజిఒ గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలేశుని దర్శించుకుంటే మనసు ప్రశాంతత

### తెలంగాణ సిఎస్ శాంతకుమారి



**తిరుమల,మార్చి 3ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శనం చేసుకుంటే మనసు ప్రశాంతత కలుగుతుందని, స్వామివారి ఆశీస్సులతో రెట్టింపు ఉత్సాహం వస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వప్రధాన కార్యదర్శి శాంత కుమారి విశ్వాసం వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం కుటుంబంతో కలసి ఆమె తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనం సమయంలో ఆమె వెంకన్నను దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## పవిత్ర పుష్కరిణిలో కన్నులపండువగా మొదలైన తిరుమలేశుని తెప్పోత్సవాలు

### తొలిరోజు సీతాలక్ష్మణసమేత ఆంజనేయశ్రీరామచంద్రమూర్తిగా దర్శనం

**తిరుమల,మార్చి 3ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలోని పవిత్ర పుష్కరిణిలో ఏడుకొండల వెంకటేశ్వరునికి సాయంసంధ్యవేళ సాలకట్ల తెప్పోత్సవాలు వేడుకగా మొదలయ్యాయి. తొలిరోజు శుక్రవారం సాయంత్రం దేవదేవుడే ఉత్సవ మూర్తి మలయప్పస్వామి సీతాలక్ష్మణసమేత ఆంజనేయశ్రీరామచంద్రమూర్తిగా అలంకారంలో ఆలయంవద్ద నుంచి మాఢవీధుల్లో మంగళవాయిద్యాల నడుమ, భక్తజనారంతో పుష్కరిణి వద్దకు చేరుకున్నారు. ఇక్కడ ఉద్యానవనవిభాగం ఎంతో అందంగా తీర్చిదిద్దిన శ్రీవారి ప్రతిరూప చిత్రం ఉత్సవమూర్తులకు స్వాగతం పలికేలా చేశారు. రాత్రి 7గంటలకు తెప్పపై ఆశీనులైన ఉత్సవమూర్తి ఆలయ అర్చకుల వేదమంత్రోచ్ఛారణల నడుమ కర్పూర హారతులు అందుకున్నారు. గుమ్మడికాయ దిష్టి తీసి తెప్పను ఆలయఅర్చకులు, ఇంజనీరింగ్‌విభాగం, ఆలీవ్,వాటర్‌వర్క్స్ విభాగం సిబ్బంది మెల్లగా కదిలించారు. భక్తుల గోవిందనామస్మరణల నడుమ తెప్ప పుష్కరిణిలో మూడుప్రదక్షణలు చేసింది. భక్తులు ఏడుకొండల వాడా గోవిందా అంటూ రెండుచేతులెత్తి తమను ఆశీర్వదించాలని మొక్కారు. పుష్కరిణి చుట్టూ దశావతారాల విద్యుద్దీప కటౌట్లుభక్తులనుఆకట్టుకున్నాయి. ఈతెప్పోత్సవంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్ స్వామి, టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి, జెఇఒ సదాభార్గవి, ఆలయ డిప్యూటీ ఇఒ పి. హరీంద్రనాథ్,ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, విజిఒ గిరిధర్, బాలిరెడ్డి, సిఐలు జగన్మోహన్ రెడ్డి, చంద్రశేఖర్, ఏవిఎస్ఒలు సురేంద్ర,సాయిగిరిధర్, గృహస్థభక్తులు పాల్గొన్నారు.

## ముగిసిన బచ్చుల అర్జునుడి అంత్యక్రియలు

### పాడె మోసిన చంద్రబాబు, అచ్చెన్న

**విజయవాడ,మార్చి3,ప్రభాతవార్తప్రతినిధి:** సీనియర్ టీడీపీ నేత బచ్చుల అర్జునుడు అంత్యక్రియలు ఆయన సొంతూరు మచిలీపట్టణంలో ముగిసాయి. ఆయన భౌతిక కాయానికి తెలుగుదశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు,రాష్ట్ర అధ్యక్షుడు అచెన్న నాయుడు నివాళులర్పించారు. అర్జునుడి భౌతికకాయానికి నివాళిని అర్పించే సందర్భంలో చంద్రబాబు బావోద్వేగానికి గురయ్యారు. బచ్చుల అర్జునుడు అంతిమ యాత్రలో పాల్గొన్న చంద్రబాబు, అచ్చెన్నలు స్వయంగా ఆయన పాడె మోసారు.ప్రభుత్వ లాంచనలతో అర్జునుడి అంత్యక్రియలు జరిగాయి. ఎంపీ కేశినేని నాని, మాజీ మంత్రులు కొల్లు రవీంద్ర,దేవినేని ఉమామహేశ్వరరావు,మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణ ఇతర తెలుగుదేశం నాయకులు బచ్చుల అంతిమ యాత్రలో పాల్గొన్నారు.అర్జునుడు వంటి నిస్వార్థ పార్టీ నాయకుడు,అంకితభావం కలిగిన వ్యక్తి మరణించడం పార్టీకి తీరని లోటని చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. కమిట్‌మెంట్‌తో ఆయన పార్టీ కోసం పనిచేసా రన్నారు.ప్రభుత్వ అధికారిక లాంఛనలతో బచ్చుల అంత్యక్రియలను నిర్వహించారు. జనవరి26న ఆయన హృదయ సంబంధ వ్యాధికి గురయ్యారు.అప్పటి నుంచి విజయవాడలోని ఓప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ నిన్న మరణించారు. ఆయన అంత్యక్రియలో భారీ సంఖ్యలో టీడీపీ కార్యకర్తలు, పార్టీలకతీతంగా అభిమానులు, సన్నిహితులు పాల్గొన్నారు.



శుక్రవారం మచిలీపట్నంలో బచ్చుల కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న చంద్రబాబు

## అంబాజీపేట జెడ్పీహైస్కూల్లో సొమ్మసిల్లి పడిపోయిన 17 మంది విద్యార్థినిలు

**అంబాజీపేట,మార్చి3, ప్రభాతవార్త:** 'ఖేలో ఇండియా' కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు నిర్వహిస్తున్న దేహదారుఢ్య పరీక్షలు విద్యార్థుల ప్రాణాలమీదకు వచ్చింది.దీనికి బాధ్యులం మేము కాదంటే..మేము కాదు.. అంటూ ప్రధానోపాధ్యాయుడుతో పాటు తోటి ఉపాధ్యాయులు తప్పించుకోజూసారు. ఫలితం వస్తే అందరికీ..వికటిస్తే ఒక్కరికే..అనేలా ఉన్న ఉపాధ్యాయుల తీరును చూసిన పలువురు ముక్కున వేలేసుకున్నారు.డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థినులకు ( బాలికలు) శుక్రవారం ఉదయం గం: 11:30లు దాటిన సమయంలో మండు టెండలో 600 మీటర్ల పరుగు పరీక్ష నిర్వహించారు.అప్పటికే కొన్ని పరీక్షలలో పాల్గొన్న 25 మంది విద్యార్థినులు బాగా అలసిపోయి ఉండడంతో ఎండ వేడిమిని తట్టుకోలేక 17 మంది కళ్ళు తిరిగి సొమ్మసిల్లిపోయారు.వీరిలో కొంతమందికి శ్వాస తీసుకోవడంలో ఉబ్బందులు,ఆయాసం,వాంతులు వంటి లక్షణాలతో బాధపడుతున్న విద్యార్థినుల పరిస్థితిని గమనించిన ఉపాధ్యాయులు హుటాహుటిన స్థానికంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కబురు పంపడంతో వైద్య సిబ్బంది



అంబాజీపేట జెడ్పీహైస్కూల్ విద్యార్థినిలకు చికిత్సనందిస్తున్న వైద్యులు,విద్యార్థినిని ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటున్న వైద్యురాలు గౌతమి

వచ్చి విద్యార్థినులను పీహెచ్‌సీకి తరలించారు.పీహెచ్‌సీ వైద్యురాలు వి.గౌతమి తన వైద్య సిబ్బందితో కలిసి సకాలంలో చికిత్స నందించడంతో త్వరగా కోలుకున్నారు. బాగా నీరసించిన నలుగురు విద్యార్థులు ఎన్.నవ్యశ్రీ,ఆకుల అభినయ శ్రీమహలక్ష్మి,అడబాల తనూజ,ఎం.మరియమ్మలకు సెలైన్‌ను ఎక్కించారు.వీరంతా సకాలంలో కోలుకోవడంతో ప్రధానోపాధ్యాయులు బీర హనుమంతరావు, ఉపాధ్యాయులు విద్యార్థులను పాఠశాలకు తీసుకువెళ్ళారు.దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు,అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు.

**చికిత్స ఆలస్యం అయితే ప్రమాదమే: పీహెచ్‌సీ వైద్యురాలు గౌతమి :** అంబాజీపేట జెడ్పీహైస్కూల్లో విద్యార్థులు సొమ్మసిల్లి పడిపోయిన సంఘటనలో వైద్య చికిత్స అందిచండంలో ఆలస్యం అయితే ప్రమాదం జరిగేదని పీహెచ్‌సీ వైద్యురాలు వి.గౌతమి తెలిపారు. వేసవికాలం ప్రారంభం కావడంతో ఎండలు బాగా పెరిగాయని, కొంతమంది విద్యార్థినులు ఉదయం అల్పాహారం తీసుకోకుండా పాఠశాలకు వచ్చి ఎండలో పరుగు పెట్టడం వలన సొమ్మసిల్లి పడిపోయారన్నారు. సకాలంలో వైద్య సేవలు అందడంతో ప్రమాదం తప్పిందన్నారు.

**విద్యార్థినులను పరామర్శించిన ఎమ్మెల్యే, అధికారులు :** అంబాజీపేట జెడ్పీహైస్కూల్లో సొమ్మసిల్లి పడిపోయిన విద్యార్థినులను పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు,డీఎంఅండ్ హెచ్ఓ ఎం.దుర్గారావుదొర, కొత్తపేట ఆర్డీఓ ఎం.ముక్కంటి, తహశీల్దారు తోరం మంగతాయారు,ఇన్‌చార్జి ఎంపీడీఓ ఐ.రత్నంరాజు,ఎంఈఓ జయంతి వెంకట కనకదుర్గ,ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యురాలు బూడిద వరలక్ష్మిలు పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారు.

## 22న తిరుమలలో శోభకృత్ నామ ఉగాది ఆస్థానం, 30న శ్రీరామనవమి ఆస్థానం

### ఇబ్బందికర రోగుల నుంచి అవయవదానం చేయాలి: టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,మార్చి 3ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో ఈనెల 22వతేదీ శోభకృత్ తెలుగునూతన నామసంవత్సరం సందర్భంగా దేవదేవుని ఆలయంలో ఉగాది ఆస్థానం ఆగమోక్తంగా నిర్వహించనున్నట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. ఆరోజు ఉదయం ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి మూలవిరాట్టుకు నూతన పట్టువస్త్రాలు ధరింపజేసి, శాస్త్రోక్తంగా బంగారువాకిలిలో కార్యక్రమాలు జరుగుతాయన్నారు. అలాగే ఈనెల 30తేదీ ఆలయంలో శ్రీరామనవమి ఆస్థానం, 31న శ్రీరామ పట్టాభిషేకం ఆస్థానం నిర్వహిస్తారన్నారు. ఈ రెండు పర్వదినాల్లో ఆర్జితసేవలు రద్దు చేయడం జరుగుతుందన్నారు. తీవ్ర జబ్బులతో బాధపడుతూ,బ్రెయిన్ డెడ్ అయిన రోగుల కుటుంబసభ్యులు అవయవదానంలో గుండె దానం చేయడానికి ముందుకు వస్తే, మరో చిన్నారికి ప్రాణం పోసినట్లు అవుతుందన్నారు. శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం అనంతరం పలు అంశాలపై మీడియాప్రతినిధులతో మాట్లాడారు. తిరుపతిలో ప్రతిష్టాత్మకంగా తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నడుస్తున్న పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో నెలరోజుల్లో రెండు గుండె మార్పిడి శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించామన్నారు. బ్రెయిన్‌డెడ్ అయిన వారి గుండెను దానం చేయడానికి వారి కుటుంబసభ్యులు ముందుకు రావాలని, మరో చిన్నారికి ప్రాణం పోసిన వారవుతారని ఇఒ తెలిపారు. గుండె దానం చేయాలనుకున్న వాళ్లు ముందుగా టిటిడికి తెలియజేస్తే వైద్యబృందం సకాలంలో వచ్చి గుండె సేకరించి దాన్ని సకాలంలో మరో చిన్నారికి అమర్చి ప్రాణాలు కాపాడగలిగిన వారమవుతామన్నారు. తిరుమలలో గదుల కేటాయింపు ,డిపాజిట్ తిరిగి చెల్లించే ప్రక్రియలో మార్చి 1నుంచి ప్రయోగాత్మకంగా ముఖగుర్తింపు సాంకేతికత అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. తిరుమలలోని గోకులం అతిథిగృహం కార్యాలయంలో శ్రీవాణి బ్రేక్ దర్శనం టిక్కెట్లు రోజుకు 400 ఆఫ్‌లైన్‌లోపునరుద్ధరించామన్నారు. భక్తులు ఆధార్‌కార్డుతో నేరుగా తిరుమలకు వస్తే 10,500 రూపాయలు చెల్లించి శ్రీవాణి బ్రేక్ దర్శనం టిక్కెట్లు పొందవచ్చన్నారు.తిరుమలకు వచ్చిన భక్తుల పాదరక్షలు భద్రపరిచేందుకు 11చోట్ల కౌంటర్లను ఏప్రిల్ రెండవ వారంలో ఏర్పాటు చేస్తున్నామని ఇఒ తెలిపారు. మార్చి 7వతేదీ మంగళవారం కుమారధారతీర్థ ముక్కోటి ఏర్పాట్లు చేశామని,18నతిరుమలలో అన్నమాచార్య వర్ధంతి ఘనంగా నిర్వహిస్తామన్నారు. తిరుపతి స్విమ్స్ ఆస్పత్రిలో వైద్యసేవలు క్యాన్సర్ రోగులకు వైద్యసలహాలు,సూచనలు ఇవ్వడంతోబాటు ఎప్పటికప్పుడు చికిత్సకు సంబంధించిన విషయాలు తెలియజేయడంకోసం క్యాన్సర్‌కేర్‌ట్రాకర్ యాప్‌ను ప్రారంభించామని,దేశంలోనే ఈ యాప్‌ను మొట్టమొదటగా స్విమ్స్‌లోనే ప్రారంభించడం జరిగిందన్నారు. తిరుమలలో భక్తులు ప్రియంగా పవిత్రంగా స్వీకరించే అన్నప్రసాదాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఇఒ ధర్మారెడ్డి అసహనం, ఆవేదన వెలిబుచ్చారు. గత ఫిబ్రవరి నెలలో వెంకన్నను 18.42లక్షలమంది భక్తులు దర్శనం చేసుకోగా, కానుకలద్వారా 114.29కోట్లు రూపాయలు ఆదాయం లభించిందన్నారు. 92.96లక్షల లడ్డూలు విక్రయించడం జరిగిందని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో టిటిడి జెఇఒ సదా భార్గవి, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, ఎస్ఇ 2 జగదీశ్వరరెడ్డి, ఐటి జిఎం సందీప్‌రెడ్డి, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగ హక్కుల వేదిక జాతీయ నేత మండవ ఆత్మహత్యాయత్నం

### కావలి తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత

**కావలి(నెల్లూరు), మార్చి 3 ప్రభాతవార్త:** వికలాంగుల కాలనీకి రక్షణ కల్పించాలని, వైసిపి నేతల చొరబాటు, దౌర్జన్యాలు అడ్డుకోవాలని వికలాంగుల హక్కుల వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి, ముసునూరు దివ్యాంగుల కాలనీ అధ్యక్షులు మండవ వెంకట్రావు పెట్రోలు పోసుకొని ఆత్మహ త్యాయత్నానికి పాల్పడిన సంఘటన ఉద్రిక్తతకు దారితీసింది. తీవ్ర సంచల నం సృష్టించింది. పోలీసులు రంగప్రవేశం చేశారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి తహశీల్దార్ కార్యాలయం వద్దకు శుక్రవారం వికలాంగ హక్కుల వేదిక జాతీయ నేత మండవ, వికలాంగ నేతలు వెళ్లారు. తహశీల్దార్ మాధవరెడ్డి బయటకు వచ్చి తమ గోడును వినాలని,దివ్యాంగుల కాలనీలో వైసిపి నేతల అక్రమ నిర్మాణాల అరాచకాల్ని అడ్డుకోవాలని నినాదాలు చేశారు. తహశీల్దార్ మాధవరెడ్డి బయటకు రాకపోవడం, కార్యాలయ తలుపులు వేయించి లోపల కూర్చోవడంతో మండిపడ్డ వికలాంగ నేత మండవ వెంకట్రావు వున్నపళంగా పెట్రోలు వంటి మీద పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వెంటనే వికలాంగులు, అక్కడ వున్న జనం కేకలు వేయడం, నిప్పు అంటించుకోకుండా అడ్డుపడటం జరిగింది. ఆకస్మిక పరిణామంతో వేసిన కేకలు తహశీల్దార్ కార్యాలయ ఆవరణం ఉద్రిక్తత వాతావరణానికి గురైంది. సంఘటన సమీపంలో వున్న రూరల్ ఎస్ఐ వెంకట్రావు, టు టౌన్ ఎస్ఐ మాల్యాద్రిలు పోలీస్ సిబ్బందితో పరు గులు తీశారు. ఎటువంటి ఉపద్రవాలు చోటుచేసుకుండా ఆత్మహత్యాయ త్నానికి పాల్పడ్డ వెంకట్రావుపై నీళ్ళు పోశారు. తహశీల్దార్ కార్యాలయంలోకి మండవను పోలీస్ అధికారులు తీసు కెళ్లారు. చర్చలుజరి పారు. ఈ సందర్భంగా మీడియాతో మండవ వెంకట్రావు మాట్లాడారు. దశల వారీ పోరాటాల ఫలితంగా కావలి మున్సిపాల్టీ పరిధిలోని ముసునూరులో ప్రత్యేకంగా దివ్యాంగుల కాలనీని నిర్మించుకోవడం జరి గిందన్నారు. అయితే ఈ కాలనీలోకి వైసిపి నేతలు జొరబడి స్థలాలను దౌర్జన్యంగా ఆక్రమించుకొని నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. ఇదేమిటని ప్రశ్నించినందుకు తప్పుడు కేసులు పెడుతూ దాడులకు పాల్పడుతున్నారన్నారు. ముసునూరు లోని దివ్యాంగుల కాలనీని రక్షించాలని, వైసిపి నేతల అక్రమ చొరబాటుపై తహశీల్దార్, విఆర్వోలకు ఫిర్యాదులు చేయడం జరిగిందన్నారు. అయితే రెవెన్యూ అధికారులు తమ మొర ఆలకించకుండా ఆక్రమణ దారులకు మద్దతు ఇస్తున్నారని మండవ వాపోయారు. ఇక చేసేదేమి లేక తహశీల్దార్ కార్యాలయం వద్ద పెట్రోలు పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం జరిగిందని మండవ ఆవేదన వ్యక్తం చేశారు. వికలాంగులకు, వికలాంగుల కాలనీకి రక్షణ కరవైందని తెలిపారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి దివ్యాంగుల కాలనీలోని స్థలాల్ని ఆక్రమించుకొని అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న వైసిపి నేతలపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.



పెట్రోలు పోసుకుంటున్న మండవ దివ్యాంగుల కాలనీలో అక్రమ నిర్మాణాలు

## శివదీక్ష తీసుకున్న సురేష్ గురుకుల్

### శిష్యరికం ఆమోదించిన స్వామినాధన్ గురుకుల్

### స్వామి అమ్మవార్ల అభిషేకాలకు మరో గురుకుల్

**శ్రీకాళహస్తి,మార్చి 3 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని శ్రీజ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని మూల విరాట్టులకు అభిషేకం చేయటానికి మరో గురుకుల్‌కు దీక్ష ఇచ్చారు. మూడు రోజుల పాటు శాస్త్రోక్తంగా స్థానిక సంప్రదా యబద్ధంగా జరిగిన కార్యక్రమాల్లో శుక్రవారం ఆలయంలో సురేష్ దంపతులకు కలశస్థానం చేయించారు.

**మూడు రోజులుగా పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో భరద్వాజగోత్రికులు స్వామి అమ్మవార్ల సేవల్లో తరిస్తున్నారు. వారే స్వామి అమ్మవార్ల మూల విరాట్టులను తాకి అభిషేకాలు నిర్వహిస్తారు.ఇది తరతరాలుగా వస్తున్న ఆచారం.ఈ నేపధ్యంలో ఈ ఆలయంలో పురాతన కాలం నుంచి వెంకటేశ్వరగురుకుల్, సదాశివ గురుకుల్, బాబూ గురుకుల్స్ భరద్వాజ గోత్రీకులుగా మిరాసిదారులుగా ఇక్కడి ఆలయాన్ని పరిరక్షిస్తూ సంప్రదాయంప్రకారం పూజలు,అభిషేకాలు నిర్వహించేవారు.అయితే 1983 తరువాత మిరాశీ రద్దు అయిన తరువాత కొంత కాలానికి వారు ఉద్యోగస్తులుగా మారారు. అప్పటి నుంచి కొత్తతరం పూజలకు సిద్దమయ్యారు. ప్రస్తుతం అభిషేకాలను నిర్వహించుటకు డాక్టర్ స్వామినాధన్ గురుకుల్, వరదా గురుకుల్, రాజేష్ గురుకుల్, నిరంజన్ గురుకుల్స్ ఉన్నారు.వారే అభిషేకాలు జరపాలి. అంతేకాక వారే స్వామి అలంకరించే నవగ్రహకవచాన్ని తొలగించాలి దర్శన భాగ్యం కల్గించాలి. వీరేకాకుండా ఇటీవల తమిళనాడుకుచెందిన ఓ పూజారికి కూడా దీక్ష ఇచ్చారు.

**శాస్త్రోక్తంగా పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో అలంకార గురుకుల్‌గా ఉంటూ స్వామి అమ్మవార్లను ఎంతో ఆకర్షణీయంగా అందంగా తీర్చిదిద్దుతూ ప్రజల మన్ననలను అందుకుంటున్న సురేష్ గురుకుల్ అనే సూరి గురుకుల్‌కు ప్రస్తుతం దీక్షను తీసుకోవటానికి శిష్యరికానికి ఎంపిక చేసారు. సురేష్ దంపతులను తేరువీధిలోని ఇంటి నుంచి ఆలయం మర్యాదలతోపల్లకిలో ఆలయానికి చేర్చారు. యాగశాల వద్ద కలశ స్థాపన చేసారు. యాగశాలలో హోమాలు ఏర్పాటు చేసారు. డాక్టర్ స్వామినాధన్ గురుకుల్ సారధ్యంలో ప్రధానార్చకులు సంబంధం,కరుణాకర్ గురుకుల్స్ సారధ్యంలో పౌరోహితులు అర్ధగిరి యాగశాల పూజలను హోమాలను జరిపించారు. రాత్రి ఆలయ ఆవరణలోనే సురేష్ దంపతులు నిద్రించారు. వారికి ఏర్పాట్లను దేవస్థానం పర్యవేక్షించింది. శుక్రవారం ఉదయం నుంచి ఆలయంలో పూజలు యాగశాలలో ఏర్పాటుచేసిన కలశాలను ఉద్వాసన జరిపారు ఊరేగింపుగా ఆ కలశాలల్లోని నీటితో స్వామి అమ్మవార్లను అభిషేకించారు. అలాగే ఆ నీటితోనే సురేష్ దంపతులకు స్నానమాచరింపజేసారు.

**శిష్యరికం :** జ్యోతి గోచరులు భరాద్వాజ వంశ పరంపర స్థలపతులు స్థానికులు మిరాశిదారులు తొండమండలం ఆది-శైవా చార్యులకు గురుస్థానం అయిన వైదికాగమ పీఠాధిపతులు శివచార్యులు తర్పురుష శివగురువులు డాక్టర్ ఎస్.ఎం.కె స్వామి నాధన్ గురుకుల్ సారధ్యంలో కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో భరద్వాజ వంశపరంపర స్థలపతులు, స్థానికులు,మికాశిదారులు ఎస్ఎంకె స్వానినాధన్ గురుకుల్,ఎస్ఎంకె శాంతమ్మ, ఎస్ఎంకె శ్రీకాళహస్తీశ్వర గురుకుల్,ఎస్ఎంకె కృష్ణమూర్తి గురుకుల్, ఎస్ఎంకె పరశురాం గురుకుల్స్ పాల్గొన్నారు.శుక్రవారం సాయంత్రం నుంచి సురేష్ గురుకుల్ స్వామి అమ్మవార్లకు అభిషేకాలు జరిపించారు.ఈ కార్యక్రమాలను టెంపుల్ ఇన్స్‌పెక్టర్ హరియాదవ్, వెంకటముని,రాజా, దాములు పర్యవేక్షించారు. ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో దీక్ష తీసుకున్న సురేష్ గురుకుల్‌తో చైర్మెన్ శ్రీనివాసులు



## ఎస్వీబిసి ట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం

**తిరుమల,మార్చి 3ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న ఎస్వీబిసి ట్రస్ట్‌కు దాత 10లక్షల రూపాయలు విరాళంగా అందజేశారు. తమిళనాడు చెన్నై కేంద్రంగా రోహిణీ ఎంటర్‌ప్రైజెస్ కంపెనీ ప్రతినిధి రాఘవేంద్ర ఈ విరాళాల డిడిని శుక్రవారం అన్నమయ్యభవనంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి,జెఇఒ సదా భార్గవి,ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖ కుమార్‌కు అందజేశారు.

## నాలుగేళ్లలో గుర్తుకురాని పారిశ్రామిక వేత్తలు ఇప్పుడు కనిపించారా?

### ఎన్నికల స్టంట్ అన్న టిడిపి ఎమ్మెల్యే నిమ్మల



**తిరుమల,మార్చి 3ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాలుగుసంవత్సరాలలో పెట్టుబడులు పెడతామని, పరిశ్రమలు నెలకొల్పు తామని ముందుకు వచ్చిన పారిశ్రామికవేత్తలను పంపేసి, ఎన్నికల ముందు సిఎం జగన్ ప్రజలను మోసగించేలా కొత్త మోసపు మాటలు మాట్లాడుతున్నారని టిడిపి ఎమ్మెల్యే, అసెంబ్లీ ఉపనాయకుడు నిమ్మల రామానాయుడు ధ్వజమెత్తారు. విశాఖపట్నంలో సమ్మిట్ పెట్టి ఏమి సాధిస్తారని, పరిశ్రమలను పెట్టే వాళ్ళు వస్తారా?లేక కాలక్షేపం కోసం నిర్వహించుకుంటారా అని ఎద్దేవాచేశారు. నెలలో 10వతేదీ దాటినా ఉద్యోగులకు జీతాలివ్వలేని పరిస్థితిలో ఉన్న జగన్ ప్రభుత్వంపై ఉద్యోగులు, ఉద్యోగసంఘాల నాయకులు తిరగబడుతుంటే ప్రజలను పక్కదారిపట్టించడానికి ఇలా మోసపు కార్యక్రమాలకు పూనుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో నాలుగేళ్ళుగా రాని పరిశ్రమలను ఇప్పుడు ఏమి తీసుకువస్తారు,ఎవరికి రాష్ట్రాన్ని తాకట్టుపెడతారు? అంటూ ఘాటుగా ప్రశ్నించారు. ఏడాదిలో వైసిపి ప్రభుత్వం పోవడం ఖాయమని, మళ్లీ ప్రజలు చంద్రబాబు నాయకత్వంలో టిడిపి ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోల్పోయారని ఆందోళన చెందారు. శుక్రవారం ఉదయం తిరుమలేశుని దర్శించుకుని ఈ రాష్ట్రం బాగుపడాలంటే టిడిపికి మంచిరోజులు తీసుకురావాలని ప్రార్థించానన్నారు.

## ప్రముఖ రచయిత్రి కె.రామలక్ష్మి ఆరుద్ర కన్నుమూత

**హైదరాబాద్ (మలక్‌పేట), మార్చి 3 ప్రభాతవార్త :** ఆరుద్ర సతీమణి రచయిత్రి, కవి కె.రామలక్ష్మి (92) వయోభారంతో మృతి చెందారు. మలక్‌పేట అస్మాన్‌ఘడ్‌లో నివసిస్తున్న ఆమె శుక్రవారం మృతి చెందారు. మొదటి మహిళా జర్నలిస్ట్‌గా పేరుగాంచిన ఆమె జీవనజ్యోతి, గోరింటాకు సినిమాలకుగాను నంది అవార్డును అందుకున్నారు. అదే విధంగా పలు అవార్డులను ఆమె అందుకున్నారు. 1978లో ఉత్తమ జర్నలిస్టుగా రామానాయుడు అవార్డును అందుకున్నారు. 1930 డిసెంబర్ 31న కోట నందూరులో జన్మించిన ఆమె మద్రాసు విశ్వ విద్యాలయంనుండి బిఎ పట్టా పొందారు. 1951నుంచి రచనలు ప్రారంభించారు. ఆంగ్ల, ఆంధ్ర సాహిత్యం, ప్రాచీనాంధ్ర సాహిత్యం అభ్యసించారు. తెలుగు స్వతంత్రలో ఇంగ్లీష్ విభాగానికి ఉపసంపా దకులుగా పని చేసారు. స్త్రీ సంక్షేమ సంస్థ విధులు నిర్వర్తించారు. 1954లో కవి, సాహిత్య విమర్శకుడు ఆరుద్రతో రామలక్ష్మికి వివాహం జరిగింది. అనంతరం 'రామలక్ష్మి ఆరుద్ర' కలం పేరుతో రచనలు సాగించారు. వీరికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. రచయితగా సుమారు 100కు పైగా పుస్తకాలు రచించారు. పలు సినిమాలకు సైతం ఆమె కథలు అందించారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె తన నివాసంలో కన్నుమూసారు. రచయిత్రి రామలక్ష్మిఆరుద్ర మృతి పట్ల పలువురు తమ సంతాపాన్ని తెలియజేశారు.

## చోడవరం ఏటిపాయ వద్ద ముగ్గురు యువకులు గల్లంతు

**విజయవాడ,మార్చి3,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జిల్లా పెనమలూరు మండలం చోడవరం ఏటిపాయ వద్ద ముగ్గురు యువకులు నీళ్ళలో గల్లంతయ్యారు,ముగ్గురు యువకులు ఏటిపాయలో కొట్టుకుని పోతుండగా సమీప ప్రజలు వారిని రక్షించే ప్రయత్నం చేసారు.ప్రకృత్తి విపత్తుల నియంత్రణ అధికారులకు,పోలీసులకు సమాచారం అందించారు.స్థానికులు చేసారు.ప్రకృత్తి విపత్తుల నియంత్రణ అధికారులు, పోలీసులు, గజ ఈతగాళ్ళు ఏటి పాయలో గల్లంతైన యువకుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేసారు.ముగ్గురిలో యువకుడి మృతదేహం గాలింపు చర్యల్లో లభ్యమైంది.మిగిలిన ఇద్దరికోసం గాలింపు చర్యలు ముమ్మరంగా జరుగుతున్నాయి. వీరంతా విజయవాడ మొగలరాజపురానికి చెందిన వారిగా గుర్తించారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

వార్త

పరిస్థితులు మానవుడి ఆధీనంలో ఉండవు. అయితే అతడి ప్రవర్తన మాత్రం అతడి ఆధీనంలోనే ఉంటుంది.

-బెంజమిన్ డిజ్రాయలి

# కొండెక్కిన ధరలు!


సన్నాయి నొక్కులే కానీ సంగీతం లేదన్నట్లుగా ఉంది ధరల నియంత్రణ విషయంలో పాలకులు వ్యవహరిస్తున్నతీరు. అదుపు ఆజ్ఞాలేకుండా పెరిగిపోతున్న ధరలను నియంత్రిస్తాం, నల్లబజారుదారులపై ఉక్కుపాదం మోపుతాం అంటూ పాలకులు పదేపదే చెబుతున్నా ఆచరణలో ఏమీ చేయలేకపోతున్నారు. అధికారంలో ఎవరున్నా ఇదే పరిస్థితి కొనసాగుతున్నది. స్వరంమారుతున్నదే తప్ప పాట మాత్రం పాతదేనన్నట్లుగా ఉంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ధరల విషయంలో ఆందోళన వ్యక్తం చేసి రోడ్లపైకి వచ్చి ఉద్యమాలు చేపట్టిన పెద్దలే అధికారంలోకి రాగానే మారిపోతున్నారు. ఇటీవల అదుపు లేకుండా పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలతో అన్నివర్గాల ప్రజలు విలవిల్లాడిపోతున్నారు. ప్రజల అవసరాలను ముందుగానే పసికట్టి కృత్రిమ కొరతను సృష్టించి ఇష్టానుసారంగానే ధరలను పెంచుకుంటున్నారు. ఒకరోజు ఉన్న ధర మరుసటి రోజు ఉండడం లేదు. ఒక పట్టణంలో ఉన్న ధర మరో నగరంలో ఉండడంలేదు. ఈ ధరలు ఇలా కొండెక్కడానికి కారకులెవరో? కారణాలు ఏమిటి? ఎవరికి చెప్పుకోవాలో? చర్యలు ఎవరు తీసుకుంటారో దిక్కుతోచక సన్నజనంతో పాటు మధ్యతరగతి కుటుంబాలు కూడా కొట్టుమిట్టాడుతున్నాయి. తాజాగా కేంద్రపెద్దలు మళ్లీ గ్యాస్‌ధర పెంచారు. 2014లో మోడీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు వంటగ్యాస్ సిలిండర్ ధర రూ.414 ఉంటే ఇప్పుడది రూ.1155లకు చేరుకుంది. ఇక వాణిజ్య సిలిండర్ ధరకు అదుపే లేదని చెప్పొచ్చు. ఆనాడు రూ.752 ఉండగా అది ప్రస్తుతం రూ.2325కు చేరింది. దాదాపు మూడింతలకుపైగా పెరిగిపోయిందని చెప్పొచ్చు. అయితే వాణిజ్య సిలిండర్ ధర వ్యాపారులకు మాత్రమే వర్తిస్తుందని పెద్దలు చెప్పే మాట వినడానికి సొంపుగా ఉన్నా కానీ చివరికి ఈ భారం అంతా మోయాల్సింది వినియోగదారులనే విషయం పెద్దలు విస్మరించకూడదు. పెరిగిన గ్యాస్ ధరలకు నిరసనగా భారత రాష్ట్రసమితి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో గత రెండు రోజులుగా నిరసనలు జరుగుతున్నాయి. గ్యాస్ సిలిండర్లతో రోడ్లపైకివచ్చి అక్కడే కట్టెల పొయ్యిపై వంటావార్పు లాంటికార్యక్రమాలు చేపట్టి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర మంత్రులు సైతం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మరోకపక్క పెట్రోలు, డీజిల్ ధరలు ఇప్పటికే పెరిగి పోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో ముడిసరుకు క్రూడా యిల్ ధరలు తగ్గినా ఇక్కడ మాత్రం తగ్గే అవకాశాలే కన్పించవు. జిఎస్టీ అన్నా మరోకటయినా అన్నింటిని మోయాల్సింది వినియోగదారుడే. పోని ఉత్పత్తి చేస్తున్న రైతులకు గిట్టుబాటుధర వస్తున్నదంటే అదీ లేదు. అక్కడ పెట్టుబడులు పెరుగుతున్నాయి. గిట్టుబాటు ధరలు రాక అన్నదాతలు అల్లాడిపోతున్నారు. రైతుల వద్దపంటలు ఉన్నప్పుడు వాటి ధరలు విపరీతంగా పడిపోతున్నాయి. వారి వద్ద నుంచి ప్రైవేట్‌వ్యక్తుల గోదాముల్లోకి చేరుకోగానే అందుకోలేనంతగా పెరిగిపోతున్నాయి. అదేదో ఇప్పుడు కొత్తగా చెప్పడంలేదు. ఎప్పటి నుంచో జరుగుతున్నది. రానురాను పెరిగిపోతున్నది. తాజాగా ఉల్లిరైతుల పరిస్థితి ఇందుకు ఉదహరించవచ్చు. ఉల్లిధరలు రెండు, మూడు నెలల క్రితంవరకు కిలో డెబ్బై, ఎనభై రూపాయలకుపైగా ఉన్నాయి. పంటల దిగుబడులు వచ్చి రైతులు అమ్ముకుం దామనేసరికి పదిరూపాయల లోపుకు పడిపోయాయి. మహారాష్ట్రలో రెండు, మూడు రూపాయలకు కూడా కొనే వారు లేకపోవడంతో రైతులపరిస్థితి వర్ణనాతీతంగాఉంది. ఇవన్నీ రైతుల నుంచి తరలిపోయిన తర్వాత కొరతసృష్టించి రేట్లు పెంచుతున్నారు. కొందరు దళారులు కమి షన్ల రూపంలో కోట్లాది రూపాయలు భోంచేస్తున్నారు. చట్టప్రకారం లైసెన్సు పొందినా నిబంధనలను అతిక్రమించి అటు రైతులను, ఇటు వినియోగదారులను దోపిడీ చేస్తు న్నారు. ఇలా దోపిడీకి గురికాకుండా నివారించి రైతులకు గిట్టుబాటు ధరఇప్పించి వినియోగదారులకు సరైనధరలకు నిత్యావసర వస్తువులను అందించడంలో కీలకపాత్ర వహించాల్సిన మార్కెట్ కమిటీలు ఇటు రైతులు, అటు వినియోగదారులకు భక్షక కంపెనీలుగా తయారయ్యాయి. తాజాగా ఖమ్మం మార్కెట్లో మిర్చిరైతులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. కొందరి దళారుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన దురదృష్టపరిస్థితులుఏర్పడ్డాయి. ఇందుకు ప్రధాన కారణం ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యం అంటూ వేదికలెక్కి ఉపన్యాసాలు ఇచ్చే పెద్దలే మార్కెట్ కమిటీ విషయంలో అదే ప్రజాస్వామ్యాన్ని భూస్థాపితం చేశారు. నామినేషన్ పద్ధతిని ఎప్పుడు, ఎవరు ఎందుకు ప్రవేశపెట్టారో కానీ ఈమార్కెట్ కమిటీలు రైతులపాలిట శాపాలుగా పరిణమించాయి. ప్రజాస్వామ్యపద్ధతిలో ఎన్నికకావాల్సిన ప్రజాప్రతినిధులు రైతు ప్రతినిధులకు బదులుగా రాజకీయ కార్యకర్తలను ఈ కమిటీల్లో నియమించుకుంటున్నారు. రాజకీయాలు పునరావాసాలుగా రూపాంతరం చెందాయి. చాలాచోట్ల దళారుల సంక్షేమానికే పని చేస్తున్నాయేమోననిపిస్తున్నాయి. డీజిల్, పెట్రోల్ పెరుగుదల ప్రత్యక్షంగా దేశంలో కోట్లాది మంది వాహనాలపై పడినా పరోక్షంగా వ్యవసాయరంగంపై తీవ్రప్రభావం చూపుతున్నది. పెట్టుబడి పెరగడానికి ఇదికూడా ఒక ప్రధాన కారణమైంది. ఒక్క విషయం మాత్రం వాస్తవం. అదుపులేకుండా పెరిగిపోతున్న ఈ ధరలు జన జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. బడుగు, పేదవర్గాలే కాదు మధ్యతరగతి ప్రజలు అల్లాడిపోతున్నారు. రానురాను ఈవర్గాల్లో అసంతృప్తి పెరిగిపోతున్నది. ఈసమస్యను ఇలాగే నిర్లక్ష్యంచేస్తే భవిష్యత్తులో భారీమూల్యం చెల్లించక తప్పదు.

పేదరికం, అసమానత్వాల మధ్య ఏ ప్రజాస్వామ్యమైనా ఎక్కువ కాలం మనజాలదు.



నెహ్రూ

ప్రతీకారాన్ని తీర్చుకుంటే ప్రతి వ్యక్తి తన శత్రువుతో సమానుడే. కాని దాన్ని వదులుకుంటే అతనికన్నా గొప్పవాడవుతాడు.



బేకన్

# పాదయాత్రలతో ప్రజాభిమానం సాధ్యమా?

**ప్రజలెప్పుడూ చైతన్యవంతులే. ప్రజావసరాలు, సమస్యలు ఏమిటో నాయకులకు కూడా తెలియందికాదు. ప్రజలు విపత్తుల బారినపడినప్పుడో లేక ఇతర కష్టాల్లో ఉన్నప్పుడో వారి దగ్గరకు పోవాలి. వారి బాధలు తీర్చినా, తీర్చకపోయినా ఓపికగా వినాలి. ఆపదలో ఉన్నప్పుడు మా గోడు వినేందుకు ఒకరున్నారనే నమ్మకం వారిలో కలిగించాలి. అంతేకానీ ఓట్ల కోసం, సీట్ల కోసం అవసరం ఉన్నప్పుడే పాదయాత్రల పేరుతో ప్రజల దగ్గరకు వెళ్లితే ఏం ప్రయోజనం ఉంటుందో గతంలో ఎన్నోసార్లు రుజువు అయింది. ప్రజల అంతరంగాలను తెలుసుకొని సమస్యలను పరిష్కరించే నాయకులే ప్రజల హృదయాల్లో నిలిచిపోతారు తప్ప పాదయాత్రలు, సైకిల్,బస్సు యాత్రలతో కాదు.**

దామెర్ల సాయిబాబ

కాకి ఎన్నివంకలు తిరిగినా చివరకు ఇంటికి చేరాల్సిందేనన్నట్లు రాజకీయ నేతలు ఎంతఎత్తుకు ఎదిగినా, ఎన్ని విన్యాసాలుచేసినా ఎన్నికలు అనేసరికి ప్రజలవద్దకు వెళ్లకతప్పదు. ఓటర్లను ఆకర్షించేందుకు సర్వశక్తులు ఒడ్డాల్సిందే. సమావేశాలు పెట్టి ఉపన్యాసాలు ఇవ్వడంలేక రోడ్‌షోలతోనో ఆకర్షించే ప్రయత్నాలతోపాటు, ఏమిచేస్తే తమవైపు మొగ్గుతారో, ఆయా ప్రాంతాల పరిస్థితులను బట్టి సమస్యలను అర్థం చేసుకొని హామీల వర్షం కురిపిస్తుంటారు. ఇటీవలకాలంలో పాదయాత్రలతో ప్రజలమనసులో చోటు సంపాదించుకోవచ్చని ఆశలు పెరిగిపోతున్నాయి. పాదయాత్రలు కొందరి జీవితాల్లో ఊహించని మలుపుతీసుకువచ్చింది. అధికారపీఠంవైపు నడిపించాయనేది కొంతవరకు వాస్తవమే కావచ్చు. మండల స్థాయినేతల నుండి, రాష్ట్ర, కేంద్ర స్థాయి నేతల వరకు పాదయాత్ర చేయాలనే ఉబలాటం ఎక్కువైపోతున్నది. వారివారి స్థాయిని బట్టి కొందరు మండలస్థాయిలో చేస్తే, కొందరు నియోజకవర్గ స్థాయిలో, మరికొందరు జిల్లాస్థాయిలో, ఇంకొందరు రాష్ట్రస్థాయిలో యాత్రలు చేసేందుకు ఆరాటపడుతున్నారు. కాలి నడకన చేసే ఈ పాదయాత్రలు ఇప్పటికిప్పుడు ప్రారంభమైనవి కావు. ఏనాటినుంచో ఉన్నాయి. పురాణాల్లో వీటి ప్రస్తావన ఉంది. పాదయాత్ర అని పేరు పెట్టకపోయినా కారణాలు, లక్ష్యం వేరైనా అయోధ్య నుండి శ్రీలంకవరకు శ్రీరాముడు సతి, సోదరుడితోసహా కాలినడకనే ప్రయాణించారు. ఆ నడకద్వారానే అడవుల్లో ఉండే వానరులు, రుషులతో పరిచయం, సాన్నిహిత్యం పెంచుకొని వారి సహాయ సహకారాలతోనే లంకపై విజయం జయించారు. అలాగే పాండవులు అరణ్యవాసం అంతా కాలినడకతోనే సాగింది. వనవాస కాల అనుభవాలను తరువాత జరిగిన కురుక్షేత్రయుద్ధంలో ఉపయోగించుకొన్నారు. రాజుల కాలంలో కూడా కాలినడక ప్రస్తావన ఉంది. ఆధ్యాత్మికవేత్తలు, పీఠాధిపతులు మరెందరో స్వామీజీలు పాదయాత్రలు చేశారు. మానవకళ్యాణం శ్రేయస్సు, శాంతి సౌభాగ్యాలే లక్ష్యాలుగా ఆ పాదయాత్రలు కొనసాగాయి. సనాతన సంప్రదాయాలను విస్తరింపచేయడానికి మానవత్వమే దైవత్వమని చాటి చెప్పడానికి మహోన్నత జ్ఞానసంపదను అందరికి పంచిపెట్టడానికి ఆదిశంకరాచార్యుల్లాగానే చంద్రశేఖర సరస్వతిస్వామి 1918 నుంచి 1939వరకు 21 సంవత్సరాలపాటు భారతదేశమంతాపాదయాత్ర చేశారు. ఇక భూమిలేని నిరుపేదలకు, వ్యవసాయకూలీల సమస్యల గురించి పోరాటంచేయాలనే ఆలోచనలో భాగంగా భూదానోద్యమాన్ని ప్రారంభించిన వినోబాభావే తెలంగాణలోని భూదాన పోచంపల్లి గ్రామం నుండి ప్రారంభమై ఆంధ్రప్రదేశ్‌లో అనేక గ్రామాల్లో కాలి నడకన కలియతిరిగారు. ఎందరో భూస్వాములు స్వచ్ఛందంగా వందలాది ఎకరాలకొద్దీ భూములను దానం చేశారు. స్వాతంత్ర్య సమరంలో భాగంగా మహాత్ముడు చేపట్టిన దండీయాత్ర ఎంతో ప్రభావం చూపింది. 1930మార్చి 12న సబర్మతీ ఆశ్రమం నుండి ప్రారంభమైన ఈ పాదయాత్ర నవ్సారీ జిల్లాలోని దండీ ప్రాంతం వరకు 386 కిలోమీటర్లు కొనసాగింది. కానీ ఇప్పుడు జరుగుతున్న పాదయాత్రల లక్ష్యాలు వేరు. అధికారం కోసం, పదవుల కోసం ఈ పాదయాత్రలు జరుగుతున్నాయని చెప్పొచ్చు. 1983లో మాజీ ప్రధాని చంద్రశేఖర్ కన్యాకుమారి నుంచి ఢిల్లీలో రాజ్‌ఘాట్‌వరకు దాదాపు 4,260 కిలోమీటర్లకుపైగా పాదయాత్ర చేశారు. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి అప్పుడప్పుడు స్థానిక సమస్యలపై చిన్న చిన్న పాదయాత్రలు జరిగినా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేపట్టిన పాదయాత్రకు అప్పట్లో ప్రాచుర్యం లభించింది. దశాబ్దాలపాటు అధికారంలో ఉన్న కాంగ్రెస్‌పార్టీ వైభవాన్ని కోల్పోయి అధికారానికి దూరమై ఉనికి కోల్పోతుందేమోనన్న దశలో రాజశేఖర్ రెడ్డి పార్టీకి పూర్వవైభవం తీసుకువచ్చి అధికారాన్ని కైవసం చేసుకునే లక్ష్యంగా ఈపాదయాత్రసాగింది. ప్రధానంగా వరుస కరవులతో సాగునీటికి, మంచినీటికి అల్లాడుతున్నగ్రామీణం అంతకంటే అన్నపూర్ణగా పేరు గాంచిన ఆంధ్రప్రదేశ్‌లో అన్నదాతల అన్నం దొరక్క, అప్పుపుట్టక ఆత్మాభిమానం చంపుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి. ఒకపక్క కన్నవారిని, ఉన్నఊరిని వదిలి కడుపు చేతపట్టుకొని వలస పోతున్న కూలన్నలు మరోకపక్క, మొత్తం గ్రామీణరంగమే అస్తవ్యస్తమైపోతున్న తరుణంలో రాజశేఖర్‌రెడ్డి జరిపిన పాదయాత్ర గ్రామీణులకు ఆశాజనకంగా కన్పించింది. ఆయన తమకేదోచేస్తారని, తమ బాధలన్నీ పోగొడతారని విశ్వాసం లేకపోయినా తమ గోడు వినేవారు ఒకరున్నారనే భావన ఏర్పడింది. మండుటెండలో రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నుంచి ప్రారంభించిన ఆయాత్రకు నాలుగైదు రోజుల్లోనే మంచి స్పందన లభించింది. ఒక ఊరి నుంచి మరో

## ఒక్క మాట

ఊరివరకు పార్టీలకు అతీతంగా సామాన్యజనాలు కూడాఆయనతో పాటునడిచారు. అందుకే అప్పట్లో వైఎస్ పాదయాత్ర పట్ల ప్రారంభంలో పెదవి విరిచిన రాజకీయ పెద్దలు ఆ తర్వాత ప్రశంసల వర్షంకురిపించారు. జాతీయస్థాయిలో గుర్తింపు లభించింది. కాంగ్రెస్ పార్టీతోపాటు వైఎస్ వ్యక్తిగతప్రతిష్ట కూడా పెరిగింది. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు 2012 అక్టోబరు రెండున హిందూపురం వద్ద ప్రారంభించి దాదాపు 208 రోజుల పాటు 2,800 కిలోమీటర్లు నడిచి 2013 ఏప్రిల్ 27న విశాఖపట్నం వద్ద ముగించారు. కాంగ్రెస్‌పార్టీకి జీవంపోసిన తన తండ్రి రాజశేఖర్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ ద్రోహం చేసిందంటూ మరో ప్రస్థానం పేరుతో రాజశేఖర్‌రెడ్డి కుమార్తె షర్మిల వైఎస్సార్ జిల్లాలోని ఇడుపులపాయవద్ద 2012అక్టోబరు 18నుండి ప్రారంభించినా అనారోగ్య కారణాలతో డాక్టర్లసలహామేరకు తాత్కాలికంగా పాదయాత్రకు ఫుల్‌స్టాప్‌పెట్టి తిరిగి 2013ఫిబ్రవరి ఆరు నుంచి230 రోజుల పాటు 3,112 కిలోమీటర్లు కొనసాగించి 2013 ఆగస్టు 4న ఇచ్ఛాపురంలో ముగించారు. మళ్లీ ఇప్పుడు ఆమె తెలంగాణాలో మొదలుపెట్టిన పాదయాత్ర పోలీసుల అడ్డంకుల మధ్య కొనసాగుతున్నది. ఇక ప్రజాసంకల్పయాత్ర పేరుతో వైఎస్ కుమారుడు జగన్మోహన్‌రెడ్డి అప్పటి ప్రతిపక్షనేతగా 2017 నవంబరు ఆరున ఇడుపులపాయలోనే ప్రారంభమైన యాత్ర 3,648 కిలోమీటర్లు కొనసాగి ఇచ్ఛాపురం వద్ద ముగిసింది. తండ్రిసానుభూతితోపాటు ఆయన చేసిన వాగ్దానాలు, ప్రత్యర్థిపార్టీపై ఉన్న వ్యతిరేకత కలిసివచ్చాయి. ఇవేకాక అడపాదడపా రాష్ట్ర జిల్లానాయకులు కొన్ని సందర్భాల్లో పాదయాత్ర చేసినా అవి అంతగా ప్రాచుర్యంలోకి రాలేదు. ఇక తాజాగా కాంగ్రెస్‌పార్టీ ప్రతిష్టాకరంగా నిర్వహించిన భారత్‌జోడో యాత్ర విజయవంతమైంది. ఆ పార్టీ అగ్రనేతరాహుల్ గాంధీ వెంట వివిధ రాష్ట్రాల నుంచి 117 మంది కాంగ్రెస్‌నేతలు నడకసాగించారు. కన్యాకుమారిలో ఆరంభమై జమ్మూకాశ్మీర్‌లోని శ్రీనగర్ వరకు కొనసాగింది. పన్నెండు రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల మీదుగా ఈ పర్యటన కొనసాగింది. మళ్లీ రెండోదశ పాదయాత్రకు ఆయన సంసిద్ధమవుతున్నట్లు వార్తలు అందుతున్నాయి. తెలంగాణలో ఎన్నికలు మరో ఏడెనిమిది నెలలు ఉండడంతో ఇప్పటి నుండే పాదయాత్రల హడావుడి ప్రారంభమైంది. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండిసంజయ్ పాదయాత్రలకు గత ఆగస్టులోనే శ్రీకారం చుట్టారు. దశలవారీగా పాదయాత్రలు కొనసాగిస్తున్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపాదయాత్ర కొనసాగుతున్నది. మరికొందరు రాజకీయ నేతలు కూడా వారి వారి నియోజకవర్గాల్లో పాదయాత్రలు చేసేందుకు ఉబలాటపడుతున్నారు. కానీ అందుకు అయ్యేఖర్చు, తమ పాదయాత్రలో ప్రజలు ఏమేరకు పాల్గొంటారు, ఒకవేళ జనం రాకపోతే పరిస్థితి ఏమిటనే భయం కూడా వారిని వెంటాడుతున్నది. పాదయాత్రలపై అన్ని స్థాయిల్లోనూ చర్చజరుగుతున్నది. అసలు రాజకీయాల్లో ఎదగాలనే వారికి, గుర్తింపు పొందాలనుకునేవారికి పాదయాత్రలు సర్వరోగ నివారిణిగా తయారైంది. ప్రజలను కలుసుకునే పేరుతో యాత్రలు నిర్వహించడం ఒక ఫ్యాషన్‌గా మారిపోయింది. అన్నింటిలోనూ పాదయాత్ర ప్రజలకుమరింత చేరువలోకి తీసుకువెళ్తుందనే వాదనలో కొంతమేరకు వాస్తవంఉండవచ్చు. పాదయాత్రలు చేసే నాయకుడు ఎంతోకొంత సానుభూతి గడించుకోగలగడనే విషయంకూడా నిజమే కావచ్చు. కానీ పాదయాత్రలకు సమయం, సందర్భం ఉండాలి. ప్రజలు ఆపదలో ఉన్నప్పుడు అవసరాలునప్పుడు దుర్భినికి కూడా దొరకని కొందరు నేతలు ఇప్పుడు పాదయాత్రలతో ప్రజలకు దగ్గరవుతామనుకుంటే సాధ్యమవుతుందా? ప్రజాసమస్యలు తెలుసుకోవడంతోపాటు వారినిచైతన్యవంతులను చేసేందుకుతాము పాదయాత్రలు చేస్తున్నామని కొందరు నేతలు ఉపన్యాసాలిస్తున్నారు. దేశస్థాయిలో ఉన్న నేతలుదేశంలోని మారుమూల ప్రాంతాల్లో పర్యటిస్తే వారికి ఆయా ప్రాంతాల ప్రజల సమస్యలు, కష్టాలు అవగాహన అయ్యే అవకాశాలుంటాయి. కానీ స్థానిక నాయకులకు స్థానిక ప్రజల సమస్యలు తెలియవా? పాదయాత్రలు మాత్రమే విజయానికి బాటలు వేయలేవు. ప్రజల దగ్గరకు చేరుకోవడానికి ఇవి ఒక మెట్టుమాత్రమే. ప్రజలెప్పుడూ చైతన్యవంతులే. ప్రజావసరాలు, సమస్యలు ఏమిటో నాయకులకు కూడా తెలియంది కాదు. ప్రజలు విపత్తుల బారినపడినప్పుడో లేక ఇతర కష్టాల్లో ఉన్నప్పుడో వారి దగ్గరకుపోవాలి. వారి బాధలు తీర్చినా, తీర్చకపోయినా ఓపికగావినాలి. ఆపదలో ఉన్నప్పుడు మా గోడు వినేందుకు ఒకరున్నారనే నమ్మకం వారిలో కలిగించాలి. అంతేకానీ ఓట్ల కోసం, సీట్లకోసం అవసరం ఉన్నప్పుడేపాదయాత్రల పేరుతోప్రజల దగ్గరకు వెళ్లితే ఏం ప్రయోజనం ఉంటుందో గతంలో ఎన్నోసార్లు రుజువు అయింది. ప్రజల అంతరంగాలను తెలుసుకొని సమస్యలను పరిష్కరించే నాయకులే ప్రజల హృదయాల్లో నిలిచిపోతారు తప్ప పాదయాత్రలు, సైకిల్, బస్సు యాత్రలతో కాదు. ●

# దేశ భవిష్యత్తుకు పెను సవాలుగా డ్రగ్స్


రావుశ్రీ

ప్రపంచంలోనే అత్యధిక యువత కలిగిన దేశంగా భారత్ విరాజిల్లుతోంది. వివిధరంగాల్లో అభివృద్ధి అనేది యువత మీదనే ఆధారపడి ఉంటుంది అనేది వాస్తవం. నూతన పరిశోధనలకు, ఆవిష్కరణలకు నేటి యువత కృషి చేయాల్సి ఉంటుంది. ఆ విధంగా యువత పురోగతి సాధించాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందరికీ విద్య, వైద్యం అందించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలి. భారత రాజ్యాంగం ప్రకారం దేశంలో ప్రతీ ఒక్కరూ సమాన అవకాశాలు అందిపుచ్చుకుని ముందుకు సాగాలి. ఇటువంటి మహా సంకల్పం సాధించడానికి ప్రభుత్వాలు తమ ప్రణాళికలు రూపొందించి అమలు చేయడంతోపాటు కుటుంబ సభ్యులు ముఖ్యంగా తల్లిదండ్రుల పాత్ర కీలకం అని గ్రహించాలి. మొక్కై వంగనిది మ్రానై ఒంగునా అని పెద్దలు చెబుతారు. అనగా చిన్ననాటి నుంచి పిల్లలకు చదువు, సంస్కారం మంచి అలవాట్లు, ప్రవర్తన నేర్పాలి. అప్పుడు మాత్రమే కుటుంబాలకు, దేశానికి మంచి తరాలను అందించగలం. అయితే ఇటీవల కాలంలో దేశంలో యువతలో చాలా మంది అనేక చెడు వ్యసనాలకు బానిసలుగా మారుతూ అటు కుటుంబానికి, ఇటు దేశానికి అభివృద్ధి నిరోధకులుగా, సమాజానికి చీడ పురుగులుగా పరిణమిస్తూ వివిధ సమస్యలకు కేరాఫ్ అడ్రస్‌గా మారుతుండడం పట్ల సర్వత్రా ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. హత్యలు, మానభంగాలు, ప్రేమ కార్యక్రమాలు, కాదంటే యాసిడ్‌దాడులు, మత్తులకు బానిసలు, సామాజిక మాధ్యమాల్లో విహరించడం, అక్రమ సంబంధాలు, సైబర్ నేరాలు ఇలా అనేకవిధాలుగా మునిగి తేలుతూ ఉంటున్నారు. ముఖ్యంగా యువత, మద్యం, డ్రగ్స్ మత్తులో ఊగిపోతూ మునిగిపోతున్నారు. మనదేశంలోకి డ్రగ్స్ ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాల నుంచి ఎక్కువ మోతాదులో చేరుతున్నాయి. పాక్, మయన్మార్ సరిహద్దు ప్రాంతాల నుంచి ఈ డ్రగ్స్ కుప్పలు తెప్పలుగా దేశం నలుమూలల నుంచి వచ్చి చేరుతూ యువతను అన్నివిధాలా నాశనం చేస్తున్నాయి. మయన్మార్‌లోని పర్వత ప్రాంతాల్లో పండిస్తున్న గంజాయి ముఖ్యంగా నల్లమందు అసోం, నాగాలాండ్, మణిపూర్, మిజోరం మీదుగా దేశంలో ప్రవేశిస్తూ యువతను నిర్వీర్యం చేస్తున్నాయి. 2018లో జరిపిన ఒకసర్వేలో దేశంలో 23.2కోట్ల మంది డ్రగ్స్‌కు బానిసయ్యారు అని తెలిపింది. వీరిలో 10-17 సంవత్సరం వయస్సుగల వారు సుమారు 1.5 కోట్ల మంది ఉన్నారు అని తెలిపింది. ఐక్యరాజ్యసమితి యు.ఎన్.ఓ.డి.సి కూడా భారత్ యువతలోని మత్తులకు బానిసలు అవటంపట్ల తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేసింది. 2022 ఫిబ్రవరిలో నాటికి ఒక్క అసోం రాష్ట్రంలోనే 2,878 కేసులు నమోదు చేసి, 4691 మందిని అరెస్టుచేశారు అంటే ఎంతదారుణంగా ఈ దందా కొనసాగుతుందో అర్థంచేసుకోవచ్చు. ఇక 2023, ఫిబ్రవరి 20వ తేదీ నాటికి 1273.65కోట్ల విలువైన డ్రగ్స్‌స్వాధీనం చేసుకున్నారు. ఈ విధంగా మత్తు దందాలకు గోల్డెన్ ట్రయాంగల్‌గా పేరు పొందిన ఈసరిహద్దు ప్రాంతాలు దేశ యువతకు డెత్ ట్రయాంగల్‌గా మారుతోంది. ఇక మనదేశంలో హై స్కూల్ స్థాయి నుంచి కళాశాల విద్యార్థుల వరకూ పల్లెటూరు నుంచి పట్టణం వరకు ఈ డ్రగ్స్ మహమ్మారి కరోనా వైరస్ కంటే వేగంగా, విస్తృతంగా వ్యాప్తిచెందుతూ దేశ యువతను కబళిస్తున్నవేళ అందరూ అప్రమత్తంగాఉండాలి. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేకశ్రద్ధ వహించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డ్రగ్స్ విషయంలో మరింత కఠినంగా వ్యవహరించాలి. డ్రగ్ పెడ్లర్స్‌పై ఉక్కుపాదం మోపాలి. సరిహద్దుల్లో నిఘా పెంచాలి. ●

# ఒప్పందాలు అమలు జరపని పామాయిల్ కంపెనీలు!

బొల్లిముంత సాంబశివరావు

ఇండోనేషియాలోని గిరిజన జాతులను పామాయిల్ కంపెనీలు దారుణంగా దోపిడీ చేస్తున్నాయి. వారి భూములను మోసపు వాగ్దానాలతో స్వాధీనం చేసుకుంటున్నాయి. మోసపోయి భూములు కోల్పోయిన గిరిజనులు దుర్భర జీవితాలు గడుపుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా వంటనూనెల వాడకంలో పామాయిల్ అత్యధికంగా ఉంది. పామాయిల్ సాగు, ఉత్పత్తిలో ఇండోనేషియా అగ్రస్థానంలోఉంది. విదేశీకంపెనీలు పామాయిల్ వ్యాపారం ద్వారా వేలకోట్ల రూపాయలు లాభాలు పొందుతుంటే పామాయిల్ తోటలకు కేంద్రంగా ఉన్న గిరిజన తెగల ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారు. భూములు కోల్పోయిన గిరిజనప్రజలకు ఉపాధి సమస్యగా మారటమే కారణం. సంచార తెగలలో ఒరాంగ్ రింబా తెగకు చెందినవాడు. ఈతెగకు చెందినవారు సుమత్రా ద్వీపంలోని అడవిలో నివసిస్తున్నారు. రబ్బరు పండించడం, వేటాడటం, పండ్లను సేకరించడం వారి ప్రధానవృత్తి. 1990 ఒక పామాయిల్ కంపెనీ డబ్బులు ఇస్తామని అభివృద్ధి చేస్తామంటూ మారుమూల ప్రాంతమైన టెబింగ టింగికి వచ్చింది. మాయమాటలతో పూర్వీకుల నుంచి హక్కుగా పొందిన వారి భూములను స్వాధీనం చేసుకుంది. భూముల్లో పామాయిల్ మొక్కలునాటింది. స్థానికుల నుంచి వ్యతిరేకత రాకుండా చేసుకునేందుకు ఆప్రాంత ఆర్థికాభివృద్ధికి హామీ ఇచ్చింది. ప్రభుత్వం నుంచి పెట్టుబడి సమకూర్చు కునేందుకు ప్లాస్మా (అభివృద్ధిచేసిన భూమిలో ఇచ్చేవాటా భూమి) అని పిలిచే ప్లాట్లతో స్థానికులకు భాగం కల్పిస్తామని చెప్పింది. 2008 ఇండోనేషియా చట్టంప్రకారం కంపెనీలు కొత్తగా ప్లాంటేషన్ మొదలు పెడితే అందులో ఐదోవంతు కమ్యూనిటీలకు ఇవ్వాలి. ఇంకా అనేక కంపెనీలు ఇలాంటి వాగ్దానాలుచేశాయి. కంపెనీలన్నీ ఇచ్చిన హామీలను అమలు జరపలేదు. చట్టపరమైన బాధ్యతలను నెరవేర్చలేదు. ఇండోనేషియాలో గిరిజన తెగల ప్రజల సమస్యల తీవ్రతను తెలుసుకోవడానికి గత రెండు సంవత్సరాలుగా 'ది గెక్కో ప్రాజెక్టు, పర్యావరణ వార్తల సైట్ మొంగాబేతో ఒక బృందంగా కూడా బిబిసి పనిచేసింది. ఈబృందం పరిశోధన ప్రకారం ఒక్క సెంట్రల్ కాలి మంతన్ ప్రావిన్స్‌లోనే ప్లాస్మారూపంలో స్థానికులకు ఇవ్వాల్సిన భూమి 2.5లక్షల ఎకరాలను కంపెనీలు ఇవ్వలేదు. ఈ భూముల విస్తీర్ణత లాస్ ఎంజల్స్ నగరమంతా ఉంది. ఇవన్నీ ప్రభుత్వ డాక్యుమెంట్లతో వెల్లడైన వివరాలే. పామాయిల్ నుండి లభించే లాభాలను కొలిచే సాంప్రదాయ ప్రమాణాల ప్రకారం స్థానిక తెగలు ప్రతిసంవత్సరం 90 మిలియన్ల డాలర్లు (667 కోట్లు) నష్టపోయారు. ఇండోనేషియాలో కార్పొరేట్ కంపెనీల మొత్తం పామాయిల్ సాగులో ఈ ప్రాంతంలోనే ఐదవవంతు ఉంది. వ్యవసాయ మంత్రిత్వ శాఖ డేటాను పరిశీలించినప్పుడు ఇతర ప్రాంతాల్లోని పామాయిల్ తోటల్లో కూడా కంపెనీలు



ఒప్పందాలను అమలు జరపలేదు. ఇండోనేషియా వ్యాప్తంగా ప్రతియేటా వందల మిలియన్ డాలర్లు స్థానిక తెగలు నష్టపోతున్నారు. తమ ప్లాంటేషన్లను స్థానిక కమ్యూనిటీలతో పంచుకోవడానికి చేసిన వాగ్దానాలను, చట్టపరమైన హక్కులను నెరవేర్చటంలో విఫలమైనట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న 13 కంపెనీల డేటాను ఐక్యబృందం రూపొందించింది. అందులో కోల్‌గేట్, పామోలివ్, రెకిట్ లాంటి సంస్థలున్నాయి. జాన్సన్ అండ్ జాన్సన్ కెల్లాగ్స్ కంపెనీలు సలీమ్ గ్రూప్ నుంచి పామాయిల్‌ను కొనుగోలు చేస్తాయి. సలీమ్ కంపెనీకి ఒరాంగ్‌రింబా భూమిలో తోటలున్నాయి. ప్లాస్మా నిబంధనలు పాటించడంలో విఫలమై నిషేధాలు ఎదుర్కొంటున్న అనేక కంపెనీలకు సరఫరా జరుగుతూనే ఉంది. అలా సరఫరా అవుతున్న కంపెనీల్లో జాన్సన్ అండ్ జాన్సన్, కెల్లాగ్, మోండెల్జ్ ఉన్నాయి. పామాయిల్ తోటల పెంపకంతో కంపెనీలకు డబ్బుల వర్షం కురిసింది. పెద్దఎత్తున పంట మిల్లుకు చేరింది. సలీమ్ గ్రూప్‌సంస్థ మిలియన్ డాలర్ల ఎడిబుల్ ఆయిల్ ఉత్పత్తి చేసింది. కార్పొరేట్ కంపెనీలు అత్యాశతో ఉన్నాయని అటవీరంగాన్ని పర్యవేక్షిస్తున్న ఇండోనేషియా ఎంపి డేనియాల్ జోహన్‌చెప్పారు. పామాయిల్ కంపెనీలు ఒప్పందాలను అమలు జరపని ఫలితంగా ప్రజలు తీవ్రంగా ఆహార సమస్యను ఎదుర్కొంటున్నారు. పామాయిల్ కంపెనీలు ప్లాస్మాను, ఒప్పందాలను అమలు జరపకపోవడంతో భూములు కోల్పోయిన గిరిజనులు గత ఆరు సంవత్సరాలుగా ప్రతినెల ఫిర్యాదులతో నిరసన ఆందోళనలు కొనసాగిస్తున్నారు. వాటిని నిర్బంధంతో అణచివేతకు ప్రభుత్వం పూనుకుంటున్నది. వివాద పరిష్కారానికి 2015లో స్థానిక రాజకీయ నాయకులు మధ్యవర్తిత్వం వహించిన ఒప్పందంలో సలీమ్ గ్రూప్ ప్లాస్మాను అందచేస్తానని వాగ్దానంచేసి కొత్త ఒప్పందంపై సంతకం చేసింది. అయినా ఒప్పందం అమలు జరగలేదు. ఒప్పందాలు అమలు చేయని సలీమ్ గ్రూప్‌పై ప్రజలు ఆగ్రహం చెందివారి తోటలను ఆక్రమించారు. ప్రజలు అన్నివిధాల కంపెనీ దోపిడీ, దౌర్జన్యాలను ప్రతిఘటించారు. సమస్యకి ఎటువంటి పరిష్కారం లభించలేదు. వ్యవస్థ విఫలమైతే ఇందుకు కారణమని ఇండోనేషియా ఎంపి డేనియల్ జోహన్ అన్నారు. ప్రజల నిరసనల తర్వాత ఒరాంగ్‌రింబా తెగ పూర్వీకుల భూమిని తిరిగివ్వాలని పార్లమెంటరీ కమిషన్ సలీమ్ గ్రూప్‌ని కోరింది. సలీమ్ గ్రూప్ పార్లమెంటరీ కమిషన్ సూచనను పట్టించుకోలేదు. ఇండోనేషియా ప్రభుత్వానికి సలీమ్ గ్రూప్ లాంటి కంపెనీలపై చర్యలు తీసుకునే ధైర్యంలేదు. కారణం వాటి ప్రయోజనమే పాలకులకు ముఖ్యం కాబట్టి. తమ భూములకోసం ఒప్పందాల అమలుకోసం పోరాడుతున్న గిరిజన ప్రజలను నిర్బంధం ద్వారా అణచివేసే విధానాలు అనుసరిస్తున్న ఇండోనేషియా ప్రభుత్వంపామాయిల్ కంపెనీల ప్రయోజనాల కోసం ఎడిబుల్ ఆయిల్ విదేశాలకు ఎగుమతులపై నిషేధాన్ని తొలగిం చింది. ప్రపంచవ్యాప్తంగా ఆయిల్‌ధరలు విపరీతంగా పెరుగుతుం డడంతో పామాయిల్ కంపెనీలకు బాగా లాభాలు పెరిగి వాటి అధిపతులు బిలియనీర్లుగా మారారు. తమ భూముల కోసం, హక్కుల కోసం పామాయిల్ కంపెనీలకు వ్యతిరేకంగా గిరిజన తెగల ప్రజలు చేసే పోరాటం న్యాయమైనది. ●

## ప్రజావాక్కు

### రాష్ట్రానికి గంజాయి ముప్పు!

రాష్ట్రంలో గంజాయిరవాణా, వినియోగం గణనీయంగా పెరుగుతున్న వైనం ఆందోళన కలిగిస్తున్నది. ఈ గంజాయి అక్రమ రవాణా, అమ్మకాల్లో పలువురు అధికారపార్టీ నేతలు పట్టుబడుతున్న వార్తలు నిత్యం పత్రికల్లో వస్తున్నాయి. మరోవైపు ఇలా పట్టుబడిన గంజాయి, రవాణా వాహనాలు పోలీసు అధికారులు దుర్వినియోగంచేస్తున్న వైనాలు వెలుగుచూస్తున్నాయి. రాష్ట్రంలో తగినంత మంది పోలీసు సిబ్బంది లేకపోవడం, ఉన్నసిబ్బంది రాజకీయ ఒత్తిళ్లకు లొంగిపనిచేయడంతో అసాంఘిక, అక్రమ, చట్టవిరుద్ధ కార్యక్రమాలను అదుపు చేయడం, సాధ్యంకాదని స్పష్టమవుతుంది. ఉపాధి, ఉద్యోగ అవకాశాల్లేక యువత పెడదారి పట్టడం కూడా సమస్యను తీవ్రం చేస్తున్న వైనం పాలకులు గుర్తించాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### బలవుతున్న సామాన్యులు

ప్రభుత్వం పేరుతో కొన్ని రాజకీయ పార్టీలు వాటిని స్థాపించిన అధినేతలు సంక్షేమం పేరు చెప్పి శాశ్వత అధికారం కోసం ఎన్నికల్లో ఉచిత పథకాలకు శ్రీకారం చుట్టి ప్రభుత్వ ఏర్పాటుకి తమ బెర్తును ముందే ఖాయం చేసుకుంటున్నారు. అమాయక జనానికి పచ్చనోట్లను ఎరగావేసి తమ సమీపప్రత్యర్థిని ఓడించడానికి పరోక్షంగా రాజకీయ హత్యలకు పాల్పడుతున్నారు. ఒకవేళ ప్రజాబలంతో గెలిచిన అభ్యర్థులను అదే ప్రజాధనాన్ని ఎరగా వేసి, ఫిరాయింపుల పేరుతో తమ పార్టీలో కలుపుకుని ప్రజాస్వామ్యాన్ని, అసెంబ్లీ, పార్లమెంట్ వేదికగా ఖూనీ చేస్తూ ఎన్నికలను అపహాస్యం చేస్తున్నారు. సామాన్యులు పన్నులు కట్టే బానిసలుగా మాత్రమే మిగిలిపోతున్నారు. ఇప్పటి ఎమ్మెల్యేలు, ఎంపిలు తాము ప్రజాప్రతినిధులమని ఎప్పుడో మరచిపోయారు ఇప్పటికైనా మేలుకోకపోతే శాశ్వతంగా కట్టుబానిసలుగా మిగిలిపోవాల్సిందే.

-ఆర్.బి.రెడ్డి, వెంపల్లి

### హింసావాదం వద్దు

ఇటీవలకాలంలో మనదేశంలో కొన్నిప్రాంతాల్లో పట్టపగలు హత్యలు జరుగుతున్నాయి. కారణాలు ఏవైనా, కారకులు ఎవరైనా హింసావాదం తగదు. బుద్ధుడు, మహాత్మాగాంధీ అహింసయే పరమధర్మంఅన్నారు. హింసావాదం మంచిది కాదు. జాతస్యమరణం ధృవంప్రతిజీవి ఎప్పుడో ఒకప్పుడు మరణించాలి. కానీ అది ప్రశాంతంగా వెళ్లిపోవాలి. చేతనైతే ప్రాణం పోయాలి. ప్రాణం తీయరాదు. మంచి చేయకున్నాపర్వాలేదు. చెడు చేయరాదు. పభుత్వాలు ప్రజలకు దిశ, నిర్దేశనం చేయాలి.

-ఎస్. రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

### మైక్రో రుణాల ఉచ్చులో యువత

తెలుగు రాష్ట్రాలలో సులభ లోన్‌యాప్‌ల హవా యధేచ్ఛగా సాగుతోంది. తక్కువవడ్డీ, ఎలాంటి షూరిటీ అవసరం లేకుండా సులభతర విధానంలోక్షణాలలో రుణాలమంజూరు వంటి కారణాల వలన యువత సులభంగా ఈ యాప్‌ల ఉచ్చులో పడిపోతున్నారు. మొబైల్‌ల ద్వారా కనీసం నిబంధనలు, షరతులు చదవకుండా అంగీకారం తెలపడంతో యువత మరీ తొందరపాటు ప్రదర్శిస్తున్నారు. దీనికి అలుసుగా చేసుకొని, రుణాలను మంజూరు చేశాక, అసలు వడ్డీవిధానాన్ని బయటకు తీసుకువచ్చి ఒక రూపాయికి నాలుగింతలు వసూలు చేస్తున్నారు. ఒకవేళ వడ్డీని సకాలంలో చెల్లించకపోతే ఫోన్లు చేసి అసభ్యకర విచక్షణారహిత సంభాషణలతో మనోవేదనకు గురిచేస్తున్నారు. ప్రభుత్వం, మీడియా ఈ సులభతర రుణాల ఉచ్చులో పడవద్దని ఎంతగాప్రచారం చేస్తున్నా, పాకెట్‌మనీ సులభంగా అందివస్తుండడంతో కనీసం తల్లిదండ్రులు, బంధువుల సలహా కూడా తీసుకోకపోవడం వలనఉచ్చులో పడిపోతున్నారు. బ్యాంకు అకౌంటు, ఆధార్ నెంబర్, పాన్‌కార్డు నెంబర్లు వంటి వ్యక్తిగత డేటా అంతా యాప్ల చేతుల్లోకి వెళ్లిపోతున్నాయి.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

### నత్తనడకన సాగుతున్న ప్రాజెక్టులు

రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు నత్తనడకన సాగుతున్నాయి. ఆర్థిక పరిస్థితి దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులకు సక్రమంగానిధులు కేటాయించకపోవడం వలన ఏఒక్క ప్రాజెక్టు పనులు పూర్తికావడం లేదు. కేంద్రప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిందేగాని సత్వరం పూర్తి చేయడానికి తగినన్ని నిధులు కేటాయించకుండా జాప్యం చేయడం వలన ఎక్కడికక్కడ పనులు ఆగిపోయి నిర్వాసితులకు సైతం పరిహారం అందడం లేదు. ఇక గోరుచుట్టు మీద రోకలిపోటులా కేంద్రప్రభుత్వం అప్పర్ భద్రాలిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు 5,300 కోట్ల రూపాయల నిధులుకేటాయించి ఆంధ్రప్రదేశ్‌కు ప్రయోజనాలకువిఘాతం కలిగించేలా నిర్ణయంతీసుకోవడం బాధాకరం.

-సి.ప్రతాప్, శ్రీకాకుళం

### ప్రజల తీర్పుతో మార్పురావాలి

మేధావులు, ఐఎఎస్, ఐపిఎస్‌లు నిజాయితీపరులు రాజకీయాల్లోకివచ్చారు. పార్టీలు పెట్టారుఎన్నికల్లో పోటీ చేశారు. అయితే ప్రజలు వీరి పార్టీలను ఆదరించలేదు. పోటీ చేసిన వారిని గెలిపించలేదు. జాతీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీలకు చెందిన రౌడీలు, గూండాలు, అవినీతిపరులు, నేర చరిత గలవారు కోటీశ్వరులను గెలిపించారు. వారి చేతులకి అధికారాన్నిఅందించారు. ఇలాచేసిప్రజలుచాలాపెద్దతప్పు చేశారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# భూగర్భ శాస్త్రం ఎంతో విశిష్టమైంది

**-జియాలజీ విభాగం ఆధ్వర్యంలో ప్రారంభమైన జాతీయ సదస్సు --విసి ఆచార్య రాజశేఖర్**

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి 03,ప్రభాతవార్త :**
భూగర్భ శాస్త్రం ఎంతో విశిష్టమైందని విసి ఆచార్య పి.రాజశేఖర అన్నారు.వర్సిటీ జియాలజీ విభాగం ఆధ్వర్యంలో రీసెంట్ ట్రెండ్స్ ఇన్ జీయోసైన్సెస్ అండ్ ఇటస్ అప్లికేషన్స్ అనే అంశంపై 2రోజుల జాతీయ సదస్సు శుక్రవారం ప్రారంభమైంది.కార్యక్రమానికి సదస్సు డైరెక్టర్ ఆచార్య జీవి రత్నాకర్ అధ్యక్షత వహించారు.ముఖ్యఅతిధిగా హాజరైన విసి ప్రసంగిస్తూ శాస్త్రాలన్నింటిలో కెల్లా భూగర్భ శాస్త్రం ఎంతో ప్రత్యేకమైందన్నారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని అనేక కోణాల్లో అధ్యాయనాలు చేస్తున్నప్పటికీ భూమిని సరైన కోణంలో నిపుణులు అర్థం




చేసుకోలేకపోతున్నారన్నారు.కానీ అడవిజాతుల వారు,గిరిజనుల మాత్రం భూమి సంబంధించిన అన్ని అంశాలను క్షుణ్ణంగా చెప్పగలరన్నారు.సాంకేతిక నిపుణుల కంటే ఏ పరిజ్ఞానం లేని గిరిజనులే నిజమైన భూగర్భ శాస్త్ర నిపుణులని మనం ఒప్పుకోవాల్సిందేనన్నారు.నేడు ఉన్న అవసరాలు,పరిస్థితుల దృష్ట్యా సైన్స్ తెలిసినవారు భూమికి నస్టాన్ని కలిగించేచర్యలు చేస్తుంటే ఏ శాస్త్రము తెలియని గిరిజనులు,అడవిజాతుల వారు భూమిని,పర్యావరణాన్ని పరిరక్షిస్తున్నారని తెలిపారు.భూగర్భ శాస్త్రంలోని విప్లవాత్మక పరిశోధనలు చేసి సమాజ హితానికి కృషిచేయాలని యువశాస్త్రవేత్తలకు సూచించారు.హైదరాబాద్ ఎన్‌జీఆర్ఐ మాజీ ముఖ్య శాస్త్రవేత్త డాక్టర్ వి.బలరామ కీలకోపన్యాసం చేస్తు గతంలో పోల్చితే నేడు భూగర్భ శాస్త్రంలో సాంకేతికత విస్తృతంగా అందుబాటులోనికి వచ్చిందన్నారు.సదస్సు డైరెక్టర్ జియాలజీ విభాగాధిపతి రత్నాకర్ అధ్యక్షోపన్యాసం చేస్తూ భూగర్భ శాస్త్రంలో అనేక కోణాల్లో అధ్యాయనాలు పరిశోదనలు జరుగుతున్నాయన్నారు.మొత్తం 70కీలక పరిశోధన పత్రాలు సమర్పించనున్నారన్నారు.ఏఎన్‌యు రిజిస్ట్రార్ ఆచార్య కరుణ ప్రసంగిస్తూ భూగర్భ శాస్త్రం,భౌగోళిక స్థితిని అధ్యయనం చేయడమనేది నిరంతర ప్రక్రియ అన్నారు.ఉత్తర ప్రదేశ్ బుందేల్‌ఖండ్ యూనివర్సిటీ అధ్యాపకుడు ఆచార్య ఎంఎం సింగ్ ప్రసంగిస్తూ దేశ ఆర్థిక వ్యవస్థలో భూగర్భ రంగం కీలకపాత్ర పోషిస్తుందన్నారు.సదస్సులో సమర్పిస్తున్న పరిశోధనా పత్రాల సావనీర్‌ను విసి అతిధులు ఆవిష్కరించారు.ఎఎండి శాస్త్రవేత్తలు ఎస్‌సి గుప్తా,రాజారామన్,శ్రీనివాసరావు,ఏఎన్‌యు సిడిసీ డిన్ ఆచార్య కె.మధుబాబు,జియాలజీ విభాగ అధ్యాపకుడు డాక్టర్ నాగేశ్వరరావు,డాక్టర్ ఇశ్రాయేలు,పలువురు అధకారులు,అధ్యాపకులు పరిశోధకులు పాల్గొన్నారు.

# 5న అవగాహన..లో ఉచితనేత్ర పరీక్షల శిబిరం

**గుంటూరు కల్చరల్, మార్చి 3,ప్రభాతవార్త :**
అవగాహన సంస్థ గత 7సంవత్సరాలుగా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్యసభలో భాగంగా ఈవారం ఉచితనేత్ర పరీక్షల శిబిరం,కంటి సమస్యలపై అవగాహన సభ ఏరాపటు చేయబడిందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.మార్చి 5వ తేది ఉదయం 10గంటలకు సంస్థ కార్యాలయంలో శంకర్ ఐ హాస్పటల్ పెదకాకాని సహాకారంతో ఈనేత్ర పరీక్షల,సమస్యలపై సమగ్ర అవగాహన సభ ఏర్పాటుచేయబడ్డాయి.
శిబిరంలో ప్రముఖ నేత్ర వైద్యనిపుణులు డాక్టర్ మయూరి ,డాక్టర్ రియా కంటి సమస్యలైన నీటికాసులు,శుక్లాలు,రెటీనీ తదితరాలపై అవగాహన కలుగజేస్తారని ఉచిత పరీక్షలు చేయించుకున్నవారికి తగు వైద్యం గురించి తెలియజేస్తారని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

విజయవాడ వార్త

# ఎస్సీల వర్గీకరణపై ప్రభుత్వాల మెండివైఖిరి విడనాడాలి

**చనుబండ(చాట్రాయి)మార్చి3,ప్రభాతవావర్త**
ఎస్.సి. వర్గీకరణ విషయంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న మెండి వైఖిరి విడనాడాలని ఎమ్మార్పీస్ జిల్లా కన్వీనర్ కోటేశ్వరరావు మాదిగ అన్నారు. ఎమ్మార్పీస్ అధినేత కృష్ణమాదిగ ఇచ్చిన పిలుపు మేరకు చాట్రాయి మండలంలో చనుబండలో నూజివీడు నియోజవకర్గ కన్వీనర్ కంకట



వేంకటేశ్వరరావుమాదిగ తలపెట్టిన పాదయాత్రను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్‌కు, మాజీ ఉప ప్రదాని బాబూ రాజేంద్రప్రసాద్ విగ్రహలకు పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎబిసిడి వర్గీకరణ బిల్లును కేంద్రంలో ఉన్న బి.జె.పి. ప్రభుత్వం ఆమోదించాలని లేనిపక్షంలో ఏప్రిల్ 4న విజయవాడ నగరాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.మాదిగల హక్కులు సాధించుకునేందుకు ఐక్యంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని ఎబిసిడి వర్గీకరణతోనే జాతి వృద్ధి చెందే అవకాశం ఉందని చెప్పారు. మాదిగల హక్కుల విషయంలో కేంద్రంలో బి.జె.పి. ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని దీనికి వ్యతిరేకంగా పోరాడాలని అప్పుడే ప్రభుత్వం దిగి వస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ తొమ్మండ్రు రుద్రయ్య, మొలుగుమాటి రవిరామ్,కంచర్ల భాస్కరరావు, గార్లపాటి మారేష్, కోట జోషి,ఆడిమెల్లి లాజర్ తదితరులు పాల్గొన్నారు.

# చీమలపాడులో కుక్కల బెడద ప్రజలపై పశువులపై దాడి..

**ఎ కొండూరు, మార్చి 3, ప్రభాతవార్త :** ఎ కొండూరు మండలం చీమలపాడు గ్రామంలో కుక్కల బెడదతో ప్రజలు, పశువులు, కోతుల బెడదతో బెంబేలెత్తుతున్నారు. ఈ గ్రామంలో సుమారు 200 కుక్కలు వీధుల్లో తిరుగుతూ పాదచారులను, సైక్లిస్టలను, ద్విచక్రవాహన చోదకులను వెంబడించి కరుస్తుండటంతో, పశువులపై గేదెలపై సైతం దాడి చేస్తుండటంతో ప్రజలు, పశుపోషకులు, పశు కాపరులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ గ్రామంలో సుమారు 200 కుక్కలు విచ్చలవిడిగా తిరుగుతూ ప్రజలపై గేదెలపై దాడి చేస్తూ నష్టం కల్గిస్తున్నా సంబంధిత గ్రామ పంచాయతీ సర్పంచ్, అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తున్నారని గ్రామ ప్రజలు బాధిత రైతులు, పశుపోషకులు, ప్రజలు ఆరోపించారు. ఇకనైనా ఈ గ్రామంలో గ్రామ సింహాల బెడద నివారణకు చర్యలు తీసుకొని కుక్కలు, కోతుల బెడద నుండి కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఎన్‌ఎస్‌పి జమలాపురం మేజర్ కాల్వకు సాగర్ నీటిని వెంటనే విడుదల చేయాలని రైతుల ధర్నా..

**రైతుసంఘం సిపిఎం పార్టీ నాయకుల డిమాండ్**

**ఎ కొండూరు, మార్చి 3, ప్రభాతవార్త :**
ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ - తిరువూరు జాతీయ రహదారి-30పై ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎన్‌ఎస్‌పి జమలాపురం మేజర్ కాల్వ వద్ద సాగర్ జలాలను వెంటనే విడుదల చేసి మిర్చి, మొక్కజొన్న, మామిడి తదితర ఆరుతడి పంటలను రక్షించి సన్నచిన్నకారు ఆయకట్టు రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ జాతీయ రహదారిపై బైఠాయించి శుక్రవారం రైతుల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ జమలాపురం మేజర్ కాల్వ ఆయకట్టు పరిధిలో ఎ కొండూరు మంలం రేపూడి, రేపూడి తండా, ఎ కొండూరు తండా, మత్రియా తండా, కుమ్మరికుంట్ల తండా, రెడ్డిగూడెం మండలం ముచ్చనపల్లి, శ్రీరాంపురం, గంపలగూడెం మండలం కనుమూరు, అనుముల్లంక వినగడప గ్రామాల ఆయకట్టు సన్న,చిన్నకారు రైతులు మొక్కజొన్న, మిర్చి తదితర ఆరుతడి పంటలతో పాటు మామిడి తోటలకు నీటి అవసరం ఉందని, వెంటనే సాగర్ జలాలు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని రైతుసంఘం నాయకులు, సిపిఎం మండల పార్టీ కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. పోలీసులు రంగప్రవేశం చేసి రైతులను రైతు సంఘ నాయకులను సిపిఎం నాయకులను చెదరగొట్టారు.

# ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉపకరణాల కోసం ఉచిత నిర్ధారణ పరీక్షలు

**గుంటూరు విద్య, మార్చి 3,ప్రభాతవార్త :** సమగ్ర శిక్షా గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉపకరణాల కోసం ఉచిత నిర్ధారణ పరీక్షలు గుంటూరు ఉర్దూ బాయిస్ హైస్కూల్లో శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమం సమగ్ర శిక్షా గుంటూరు జిల్లా అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ జి.విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు.బుద్ధిమాంధ్యం, వినికిడి,దృష్టిలోపాలున్న వారికి పరీక్షలు నిర్వహిస్తామని,ఈ ప్రత్యేక అవసరాలు గల బాలబాలికలకు శారీరక వైకల్యం ఉన్నవారికి వీల్ చైర్స్,ట్రైసైకిల్స్,రోలేటర్స్,బుద్ధిమాంద్యం ఉన్నవారికి ఎమ్మార్ కిట్స్,కంటి చూపు దెబ్బతిన్న వారికి బ్రెయిలీ కిట్లు అందిస్తామని తెలిపారు.ప్రభుత్వం వాటిని ఉచితంగా అందిస్తున్నట్లు ఆమె వివరించారు.ఉచిత వైద్య శిభిరాలను అందరూ కూడా సద్వినియోగం చేసుకోవాని ఆమె తెలియజేశారు.సమగ్ర శిక్షా గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో భవిత కేంద్రాల్లో ఫిజియోథెరఫీ సేవలు మరియు స్పీచ్ థెరపీ సేవలు అందిస్తున్నామని,అలాగే ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు రవానా అలవెన్స్,ఎస్కార్ట్ అలవెన్స్,హెచ్‌బిఏ,అలవెన్స్ రీడర్ అలవెన్సు మరియు గరల్స్ స్టైఫండ్ ప్రభుత్వం అందజేస్తుందని ఆమె తెలయజేశారు.శుక్రవారం జరిగిన పరీక్షలకు 301మంది హాజరైయ్యారని సహిత విద్యా విభాగం జిల్లా సమన్వయకర్త ఎన్.శ్రీనివాసరావు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిజిహెచ్ వైద్యులు యశస్వీ రమణ,సైకాలజిస్టు సాయికిరణ్,ఆప్తామాలజిస్టు చంద్రశేఖర్,చెవి ముక్కు గొంతు డాక్టర్ అరుణ్‌కుమార్,ఆడియాలజిస్టు డాక్టర్ నివేదిత,పిల్లలకు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.కార్యక్రమంలో ఉర్దూ డిఐ ఖాసీం పాల్గొన్నారు.సమగ్ర శిక్ష నుండి ఐఇ ఆర్పీలు,ఫిజియోథెరపిస్టు,స్పీచ్ మరియు ఆడియాలజిస్టులు,సిఆర్‌పి లు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఎగ్జామ్ వారియర్స్ పుస్తకాలు పంపిణీ

**గుంటూరు విద్య, మార్చి 03,ప్రభాతవార్త :** "లైవ్ భారత్ ఫౌండేషన్"స్వచ్చంద సేవా సంస్థ చైర్మన్,జాతీయ లేబర్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్,బిజెపి నాయకులు వల్లూరు జయప్రకాష్ నారాయణ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్రమోడీ విద్యార్థులు మానసిక ఒత్తిడి లేకుండా పరీక్షల్లో ఉత్తీర్ణులు ఎలా అవ్వాలి అన్న విషయం మీద అధ్యాయనం చేసి రచించిన "ఎగ్జామ్ వారియర్స్" అనే పుస్తకాన్ని శుక్రవారం పంపిణీ చేశారు.స్థానిక పాటిబండ్ల సీతారామయ్య హైస్కూల్,చలమయ్య హైస్కూల్,శ్రీసత్యసాయి హైస్కూళ్ళ విద్యార్థులకు పుస్తక వితరణ చేసి వారిలో అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ నేటి విద్యార్థులు రేపటి భావి భారత పౌరులుగా ఎదిగి సైంటిస్టులు,ఆటగాళ్ళు,వ్యాపారవేత్తలు,డాక్టర్లు, న్యాయమూర్తులు,అనేక రకాలుగా గొప్పవాళ్ళు అవుతారని పేర్కొన్నారు.పరీక్షలు రాసే విషయంలో మానసిన ఒత్తిడిని సైతం తట్టుకొని ఏ విధంగా పరీక్షలు రాయాలి అన్నది ప్రధాని మోడీ చెప్పిన 25సూత్రాలను అనుసరించి పాటిస్తే ఒత్తిడి అధిగమించి విజయం సాధించగలరని,మానసిక ఒత్తిడి తట్టుకుంటూ టీ అమే స్థాయి నుంచి ప్రపంచాన్ని శాసించే స్థాయికి ఎదిగిన నరేంద్రమోడీని రోల్‌మోడల్‌గా తీసుకోవాలని,ప్రతినెలలో చివరి ఆదివారం ప్రధాని మోడీ సందేశం మన్‌కి బాత్ ద్వారా వింటూ దేశంలో జరుగుతున్న విశేషాలు తెలుసుకునే ప్రయత్నం చేయాలని,విద్యార్థులు అందరూ శ్రద్ధగా ఈ బుక్‌ని చదివి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఈదర శ్రీనివాసరెడ్డి,వనమా నరేంద్ర,వెలగలేటి గంగాధర్,దారా అంబేద్కర్,ఇండ్ల శ్రీదర్,సాధు రామకృష్ణ,కామేపల్లి వెంకటేశ్వర్లు,కారంశెట్టి రమేష్,కన్నెగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వైకాపాతోనే సామాజిక సమానత్వం

**రాజుపాలెం, మార్చి 3 ప్రభాతవార్త :**
యువ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన సంస్కరణలు, సరికొత్త ఆలోచనలతోనే బడుగు, బలహీన వర్గాల వారికి నియామక పదవుల్లోనూ రిజర్వేషన్లు లభించాయని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. గురువారం ఆయన రాజుపాలెం మండలం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మాజీమంత్రి, నెల్లూరు శాసనసభ్యులు అనీల్‌కుమార్‌యాదవ్‌తో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమానికి మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ మర్రి సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అంబటి రాంబాబు మాట్లాడుతూ గత చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అట్టడుగు వర్గాలకు ఆవకాశాలు కల్పించి, సామాజిక సమానత్వం వైపు

**- జగన్ కృషితోనే నియామక పదవుల్లో రిజర్వేషన్లు**
**- దుష్ట చతుష్టం పైనే మన పోరాటం**
**: మాజీమంత్రి అనీల్‌కుమార్ యాదవ్**

నడిపిస్తున్న ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. నియోజకవర్గంలో మొదటిసారి పాల్గొన్న ఎన్నికల్లో ఓటమిపాలైన మిమ్మల్ని నమ్ముకొని కష్టపడ్డానని ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించారన్నారు. నియోజకవర్గాన్ని వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు. మాజీమంత్రి అనీల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ దమ్మూ, ధైర్యం, సిగ్గు,శరం ఉంటే నిజంగా నీ ఒంట్లో రాయలసీమ రక్తం ఉంటే 2024లో టిడిపి 175 నియోజకవర్గాల్లో పోటీ చేస్తుందని చెప్పు లోకేష్ అని సవాల్ విసిరారు. వైకాపా ఎప్పుడూ సింగిల్‌గానే పోటీ చేస్తుందని, సిఎం జగన్ దమ్మున్న నాయకుడని ప్రజల మనస్సు గెలిచిన లీడర్ అని అనీల్‌కుమార్ యాదవ్ స్పష్టం చేశారు. లోకేష్ ది ఓ పిచ్చి మాలోకం పాదయాత్రని సెటైర్లు వేశారు. చంద్రబాబు, దత్తపుత్రుడు కలిసి వచ్చినా పీకేదేమీ లేదని విమర్శలు గుప్పించారు. చతుష్టయం పైనే మన పోరాటం అన్నారు. సంక్షేమమంటే ఏంటో పారదర్శకంగా అందించి నిరూపించాడు జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. స్వాతంత్ర్యానంతరం ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు రాజ్యాధికార నియామకాల్లో, పదవుల్లోనూ సమాన పాత్రిపదికన అవకాశం కల్పించిన ఘనత జగనన్నదేనన్నారు. ఎమ్మెల్సీ దొక్కా మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని రెండు మార్కెట్‌యార్డు పదవులు, ఎస్సీ, ఎస్టీలకు కేటాయించడం నిజంగా స్ఫూర్తిదాయకమని, అంబటి నిర్ణయం అభినందనీయమని కొనియాడారు. ఈ వర్గాలను రాజ్యాధికారం వైపు నడిపించడం ప్రభుత్వాల బాధ్యత అన్నారు. నియోజకవర్గాన్ని నమ్ముకుని ఉన్న అంబటి ప్రతిష్టను డామేజ్ చేయాలని ప్రతిపక్షాలు చూస్తున్నాయని మీరందరూ సమిష్టిగా తిప్పి కొట్టాలన్నారు. నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలలో వాస్తవాలు ఉండటం లేదన్నారు. ఈ ప్రభుత్వ హయాంలో 90 శాతం మంది ప్రజలు పారదర్శకంగా లబ్ది పొందారన్నారు. ప్రతిపక్షాలు ప్రజలతో మమేకం కాకుండా పత్రికల పైనే ఆధారపడుతున్నాయని విమర్శించారు.



నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ ఎస్టీ మహిళకు మార్కెట్ యార్డు ఛైర్మన్ పదవి కేటాయించడం అనూహ్యం అభినందనీయమన్నారు. గత పాలకులు బడుగు, బలహీన వర్గాలకు ఓటు బ్యాంక్‌గానే ఉపయోగించుకున్నాయని ఈ ప్రభుత్వంలోని వారికి సమానత్వం లభిస్తుందన్నారు. టిడిపి కాంట్రాక్టర్లకు కూడా బిల్లులు చెల్లించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కిందన్నారు. ముందుగా అతిథులను వేదిక వద్దకు కార్యకర్తలు ర్యాలీగా తీసుకువచ్చారు. మార్కెట్‌యార్డు ఛైర్మన్ కొండ్రెడ్డి సుజాత, వైస్ ఛైర్మన్ కోలా ధన్వంతరిలచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఛైర్మన్, వైస్ ఛైర్మన్ మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి, మంత్రి అంబటి రాంబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు వెన్న హనిమిరెడ్డి, వైకాపా రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల రాజనారాయణ, తాడిశెట్టి మురళి, మండల కన్వీనర్ ఏపూరి శ్రీనివాసరావు, ఎంపిపి తేలుకుట్ల రాజేశ్వరి, జెడ్పిటీసీ సభ్యులు దొంతిరెడ్డి సునీతారెడ్డి, జోనెబోయిన హరీష్, సత్తెనపల్లి మార్కెట్ యార్డు ఛైర్మన్ పెండెం బాబురావు, మండల కన్వీనర్లు భవనం రాఘవరెడ్డి, ఎంజెఆర్ లింగారెడ్డి, జేఎంసి మండల ఇన్‌చార్జి పులిబండ్ల అశోక్, ఎంపిటిసి బత్తుల సాంబశివరావు, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# 175 నియోజకవర్గాలలో పోటిచేసే దమ్ము తెదేపాకి ఉంది

**చిలకలూరిపేట,మార్చి3 ప్రభాతవార్త:** రాష్ట్రంలో 175 నియోజకవర్గాలలో పోటిచేసే దమ్ము తెలుగుదేశానికి ఉంది అని, ఇచ్చినమాట నిలబెట్టుకునే దమ్ము ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ఉందా అని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ప్రశ్నించారు. శుక్రవారం పట్టణంలోని తన నివాసంలో ఎర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రికి ఓటు హక్కు రాకముందే తెలుగుదేశం పార్టీ 294 నియోజకవర్గాలలో పోటీచేసి గెలిచిందని, ఇప్పుడు కొత్తగా 175 నియోజకవర్గాలలో పోటీ చేయగలరా అని ముఖ్యమంత్రి టిడిపిని ప్రశ్నించడం హస్యాస్పదంగా ఉందని అన్నారు. ఈ దేశంలో మీతో కలిసి పోటీచేసే ఒక్క పార్టీని మీరు దమ్ముఉంటే చూపించండి అని ప్రత్తిపాటి సవాల్ విసిరారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే దమ్ము మీకు ఉందా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. ప్రత్యేకహోదా, మద్యనిషేదం, వారంలో సిపిఎస్ రద్దు, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్, సంవత్సరానికి 5లక్షల ఇళ్లు, రాష్ట్ర ప్రభుత్వమే ఇవ్వాల్సిన రైతుభరోసా 13,500, 3వేలు పెన్షన్, అమ్మఒడి 15వేలు ఇస్తానని 13వేలు ఇవ్వడం, 2021,22 విద్యా సంవత్సరానికి అమ్మఒడి ఎగవేత, సన్నబియ్యం, బాబాయి హత్య వంటి ఎన్నో విషయాలలో మాట నిలబెట్టుకునే దమ్ములేని మీకు తెలుగుదేశం పార్టీ పోటీ చేసే విషయంలో ప్రశ్నించే అర్హత ఎక్కడ ఉంది అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. పట్టణంలో 52 ఎకరాలలో 4500 ఇళ్ల పూర్తిచేసి ఎలాట్‌మెంట్ ఇస్తే 4 సంవత్సరాలుగా వాటిని లబ్దిదారులకు ఇవ్వడం చేతకాని దద్దమ్మ ప్రభుత్వం ప్రస్తుతం ఉందని ఎద్దేవా చేశారు. చిలకలూరి పేట పురపాలక సంఘంలో 2కోట్లు బిల్లులు స్వాహ: చిలకలూరిపేట మున్సిపాలిటిలో ఏమి పనుల చేయ కుండా షుమారు రెండు కోట్లు బిల్లులు స్వాహచేసారని ప్రత్తిపాటి అన్నారు. పూర్తి ఆధారాలతో టిడిపి కౌన్సిలర్లు నిరూపిస్తారని తెలిపారు. ఈ అవినీతిని పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిని వదిలేది లేదు అని ఈ విషయాన్ని కౌన్సిల్‌లో నిరూపించి శిక్ష పడేవరకూ పోరాడతామన్నారు.దీనిపై లోకాయుక్తకి కూడా పిర్యాదు చేస్తున్నామని ఆయన అన్నారు.పండరీపురంలో ఏటువంటి నోటీస్ లేకుండా, సమాచారం ఆ వార్డులో వారికిగాని, ప్రతిపక్షానికి కూడా తెలియకుండా, సంబందిత అధికారులు అధికార పార్టీ తొత్తులుగా పనిచేస్తూ పోలింగ్ బూత్‌ను మార్చారని అన్నారు. పోలింగ్ బూత్‌ను పోలింగ్ బూత్‌ను యధాస్దానంలో కొనసాగించా లని ప్రత్తిపాటి డిమాండ్‌చేశారు. ఈ విషయం పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సంబందిత అధికారులను శిక్షించే వరకు వదిలిపెట్టేది లేదని ప్రత్తిపాటి అన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసి మైనారిటీవారు నావారు అని మాయమాటలు చెపుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి : ఎస్సీ,ఎస్టీ బీసీ మైనారిటీ వారు నావారని ఏందుకు మాయయాటలు చెపుతున్నావని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి ప్రశ్నించారు. తను అధికారంలోకి రాగానే పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గిస్తానని హామీ ఇచ్చి ఎస్టీ,ఎస్సీ, బీసి మైనారిటీ వర్గాలకు భారమయ్యే విధంగా ధరలు ఎందుకు పెంచావని ప్రత్తిపాటి ప్రశ్నించారు. అధికారంలోకి రావటం కోసం ఎన్నో మాయమాటలు చెప్పి ఓటు వేయించుకొని అధికారంలోని వచ్చి, తరువాత మాట నిలబెట్టుకోలేదని ప్రత్తిపాటి విమర్శించారు. వైసిపికి ఓటు వేసిన వారు సైతం ఎప్పుడు ఎన్నికలు వస్తాయా, ఎప్పుడు ఓడిద్దామా అని ఎదురుచూస్తున్నారన్నారు



# మైనర్ అత్యాచారం కేసులో యావజ్జీవం

**-బాధితురాలి తల్లికి రూ.4లక్షల పరిహారం**

**గుంటూరు లీగల్, మార్చి 03,ప్రభాతవార్త :**
12సంవత్సరాల మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడికి యావజ్జీవ కారాగారశిక్ష, జరిమాన విధిస్తూ గుంటూరు పోక్సో కోర్టు న్యాయమూర్తి కే.సీతారామకృష్ణారావు శుక్రవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం బాలిక తన తల్లితో కలసి దుర్గి మండలం లోని ఓ గ్రామంలో నివశిస్తుంది.మూడో తరగతి వరకు మాత్రమే చదువుకొని అనారోగ్యరిత్యా ఇంటివద్దనే ఉంటుంది.2018 మే 12న బాలిక ఇంట్లో పనులు చేయలేక అస్వస్థతతో ఉండగా బాలిక తల్లిమందలించింది.దీంతో అప్పటికి రెండు నెలల క్రితం తనపై జరిగిన అత్యాచారం గురించి తల్లికి వివరించింది.రెండు నెలల క్రితం దుర్గిలో ఉంటున్న తన అత్త ఇంటికి వెళ్ళే క్రమంలో ఆటో డ్రైవర్ కామ రామాంజీ ఆటోలో బాలిక ప్రయాణం చేసింది.అయితే రామాంజీ బాలికను సమీపంలోని వ్యవసాయ భూమిలోనికి తీసుకెళ్ళి అత్యాచారం చేశాడు. అనంతరం బాలికను అత్తయ్య ఇంటివద్ద దించి వెళ్ళిపోయాడు.ఎవరికైనా చెబితే గొంతు కోసేస్తానని రామాంజీ బెదిరించడంతో ఆ విషయాన్ని బాలిక దాచిపెట్టింది.బాలికకు స్వతహాగా ఉన్న అనారోగ్యంతో పాటు అత్యాచారం కూడా తోడవ్వడంతో తీవ్ర అనారోగ్యానికి గురైంది.తల్లి మందలించడంతో తనకు జరిగిన విషయాన్ని తెలియజేసింది. దీంతో బాలిక తల్లి దుర్గి పోలీసులకు ఫిర్యాదుచేశారు.అప్పటి ఏఎస్పీ కె.జి.వి.సరిత నిందితుడ్ని అరెస్టు చేసి చార్జీషీటు దాఖలు చేశారు.కోర్టులో ఈ కేసు విచారణలో ఉండగా బాలిక అనారోగ్యానికి గురై మృతిచెందింది. పోలీసులు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కేసులో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కారుమంచి శ్యామల ప్రాసిక్యూషన్ నిర్వహించారు.
రామాంజీ పై నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి కే.సీతారామకృష్ణారావు యావజ్జీవ కారాగార శిక్షతోపాటు రూ.3500లు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.అంతేకాకుండా బాధితురాలి తల్లికి రూ. 4లక్షల పరిహారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE-CUM-IV METROPOLITAN MAGISTRATE MEDCHAL-MALKAJGIRI DISTRICT AT LB NAGAR
O.S. No. 597 OF 2022
BETWEEN:
1. **Koppineni Raghavamma,** W/o. Late K.Satyanarayana, Aged about 62 years, Occ.: House Wife, R/o. Plot No.158, Flat No.103, Swastik Towers, Motinagar, Hyderabad - 500018.
2. **Koppineni Sudheer,** S/o. Late K. Satyanarayana, Aged about 38 years, Occ.: Private Employee R/o. Plot No.158, Flat No.103, Swastik Towers, Motinagar, Hyderabad - 500018.
3. **Koppineni Sasikanth,** S/o.Late K. Satyanarayana, Aged about 36 years, Occ.: Private Emplpoyee, R/o.D.No.: 9-192, Jamadagni Street, Ashok Nagar, Vijayawada, Andhra Pradesh- 520007.
...Plaintiffs No.1 to 3
AND
1. The Mandal Revenue Officer, Ghatkesar Mandal, Medchal Malkajgiri District, Telangana-501301
2. The Mandal Revenue Officer, Mahcilipatnam, Krishna District, Andhra Pradesh-521001
3. All the concerned
...Defendant no.1 to 3
Please take notice that the above named Petitioners filed above suit for Declaration to declare Plaintiffs No.1 to 3 as Legal Heirs of Late Koppineni Satyanarayana, against the Respondents No.1 to 3, which stands posted on dt. 07-03-2023 at 10:30 a.m. for appearance of Respondent No.3, you are required to appear before the Hon'ble Court either in person or through an advocate without fail, otherwise the case will be decided in accordance with law.
SCHEDULE OF PROPERTY
ITEM NO. I: All that the Piece and parcel of the Housing site bearing plot no.29, admeasuring 200 square yards, in survey no.176/A,176/Aa, 178/A,Aa, 182/Aa, situated at Kondapur Village, Ghatkesar Mandal, Under Kondapur Gram Panchayat, Ranga Reddy District (Now Medchal-Malkajgiri District) Under S.R.O. Ghatkesar, bounded by: North : 30' Wide Road, South: Owner's Land, East: Plot No.30, West: Plot No.28.
ITEM NO. II: All that the Piece and parcel of the Open Plot admeasuring 212.57 square yards, in Municipal Ward No.20, Near Door No.20/516-1, situated at Parasupeta, Machilipatnam Town, Krishna District, Andhra Pradesh, vide Registered Doct. No.2156 of 2009, dated 03-06-2009, registered at Machilipatnam SRO, Krishna District, Andhra Pradesh. North: Adjacent to this compound wall land belonging to Cosmopolythene land, 40', South: Land of Vasudha sold by Krishna Mohan, 40', East: 48'.2" Road, West: Land Krishna Mohan, 47'.6".
// BY ORDER OF THE COURT //
M/s. S. MAHESH KUMAR, CH.VENKATESWARA RAO, ADVOCATES
Counsel for the Plaintiff No.1 to 3, # Flat No.302, 'A' Block, AMEENA COMPLEX, Opp. Survey of India, Uppal, Hyderabad – 500039.
Ph.: 9505676999

వార్త VAARTHA CLASSIFIEDS
CLASSIFIEDS
CHANGE OF NAME
★ I, MAILA VENKATA SAI Prasannakumar (Male) S/o Maila Kotaiah R/o Ganapavaram Vill., Tripuranthakam MDL., Prakasam, AP-523326 My Name Change As MAILA SAI LEKHA (Female) D/o Maila Kotaiah.
(Ro.No.56475)
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# వైభవంగా నృసింహుని సింహవాహన సేవ



**మంగళగిరి, మార్చి 3,ప్రభాతవార్త :** మంగళగిరిలో వేంచేసి ఉన్న శ్రీలక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహోత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీస్వామి వారు సింహ వాహనంపై కనువిందుగా దర్శనమిచ్చారు.ఉత్సవ విశిష్టతను ఆలయ అర్చకస్వాములు వివరించారు.హింసించే స్వభావం కలిగిన వారిని హింసించేవాడు నారసింహుడు రూపుదైన స్వామి సింహ వాహనోత్సవం మృత్యువుకు కూడా మృత్యువును కలిగించగలిగిన మన స్వామివారి ఈ ఉత్సవాన్ని తిలకించిన వారికి దుర్మార్గుల వలన కలిగే భయాన్ని శ్రీస్వామివారు తొలగిస్తారని భక్తుల విశ్వాసం అభయాయచ సాధునాం,సాధుజనులకు అభయాన్ని ఇసూ ,దుర్మార్గుల యందలి దుర్మార్గాన్ని శ్రీస్వామివారు సింహవాహనంపై భక్తులకు దర్శనం ఇస్తారు.పక్షుల్లో గరుత్మంతుడు మృగాల్లో సింహం తానేనని స్వామివారు చెప్పారని భక్తుల విశ్వాసం ,ఈ ఉత్సవానికి కైంకర్యపరులుగా మాల్యవంతం వెంకట కృష్ణమాచార్యులు వారి జ్ఞాపకార్థం వారి మనుమలు వ్యవహరించారు.ఉత్సవ ఏర్పాట్లను ఆలయ కార్యనిర్వాహణాధికారి అన్నపురెడ్డి రామకోటిరెడ్డి పర్యవేక్షించారు.

# భారత్ బచావో జిల్లా సదస్సును జయప్రదం చేయాలి

**తాడేపల్లి, మార్చి 3,ప్రభాతవార్త :** గుంటూరులోని సిపిఐ కార్యాలయంలో ఈనెల 5వ తేది నిర్వహించ తలపెట్టిన భారత్ బచావో జిల్లా సదస్సును జయప్రదం చేయాలని ఏపి ఆర్గనైజింగ్ సెక్రటరీ సి.భాస్కరరావు పిలుపునిచ్చారు.నగరంలోని ఐబిఎన్ భవన్ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం భారత్ బచావో జిల్లా సదస్సుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో భాస్కరరావు మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో అత్యంత ప్రమాదకరంగా ఉన్న భవిష్యత్తులో అత్యంత భయంకరమైన పరిపాలన అందించనున్న భారతీయ జనతా పార్టీని ఓడించడమే లక్ష్యంగా భారత్ బచావో ఆవిర్భవించిందన్నారు.



వంద సంవత్సరాల పుట్టుకతోనే బిజెపి ఆర్ఎస్ఎస్‌ను స్థాపించి దేశంలోతమకు నాలుగు సామాజిక రాజకీయ వర్గాలు శతృవులుగా ప్రకటించిందని గుర్తుచేశారు.వారిలో ముస్లింలు,క్రైస్తవులు,దళితులు,కమ్యూనిస్టులను ఉన్నారన్నారు.జేఏహెచ్ ప్రతినిధి యూసఫ్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి కొన్ని లక్షల కోట్లు అప్పులు చేసిందన్నారు.నోట్లను రద్దుచేసి నల్లధనం వెనక్కి తెస్తామని,నిరుదోయగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని నమ్మబలికిన బిజెపి ప్రభుత్వం భారతదేశాన్ని అట్టడుగు స్థాయికి తీసుకెళ్ళిందని విమర్శించారు.యూపిలో దళిత మహిళ కాల్వలోస్నానం చేసిందని ఆర్ఎస్ఎస్ మూక ఆమెను కొట్టి చంపేశారని రానున్న ఎన్నికల్లో బిజెపి మళ్ళీ అధికారంలోనికి వస్తే లక్షలాదిమంది ప్రజలు చనిపోవడం ఖాయమన్నారు.యూపిలోఓ జర్నలిస్టును సైతం జైల్లో వేశారంటే బిజెపి పాలకుల నిరంకుశత్వాన్ని అర్థం చేసుకోవచ్చున్నారు.పాస్టర్ బి.రవిప్రకాష్ మాట్లాడుతూ బిజెపి అధికారంలోనికి వచ్చిన నాటి నుండి క్రైస్తవులపై దాడులు పెరిగిపోయయని నార్త్ ఈస్ట్ ఇండియాలోని అనేక ప్రాంతాల్లో చర్చిలను పడగొట్టడంతోపాటు ఎంతోమంది పాస్టర్లను కిరాతకంగా చంపేశారని గుర్తు చేశారు.దేశంలో నానాటికి పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలతో సామాన్య ప్రజలు జీవించలేని పరిస్థితులు నెలకొనడం భాదాకరమన్నారు.దేశంలో పేదప్రజల హక్కులను కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో గద్దె దించేందుకు ఐక్య పోరాటాలు చేయాలి స్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.కార్యక్రమంలో బచావో ఏపి కమిటీ ప్రతినిధులు ఆకురాతి,మురళీకృష్ణ రేఖా కృష్ణార్జునరావు,బి.కొండారెడ్డి,అజీమ్ పాల్గొన్నారు.

# ఎన్నారైలో హెర్నియా పై వర్క్‌షాప్

**మంగళగిరి, మార్చి 3,ప్రభాతవార్త :** ఎన్నారై అకాడమీ ఆఫ్ సైన్సెస్‌లోని సర్జికల్ స్కిల్ ల్యాబ్‌లో "జనరల్ సర్జరీ డిపార్ట్‌మెంట్" విభాగాధిపతి డాక్టర్ శివశంకర్‌రావు ఆధ్వర్యంలో "వర్క్‌షాప్ ఆన్ హెర్నియా" అనే కార్యక్రమం 'బిడి ఇండియా' మరియు 'బెస్ట్ అకాడమీ' సహకారంతో ఘనంగా ప్రారంభమైంది.డాక్టర్ శివశంకర్ మాట్లాడుతూ ఆధునికతలను వినియోగించుకుంటే వైద్యరంగంలో అనేక మార్పులను రేపటి తరానికి అందించవచ్చున్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ వైద్యులు వివిధ అంశాలపై పిపిటీ ద్వారా ప్రదర్శించి వివరించారు.కార్యక్రమంలో సమన్వయకర్త డాక్టర్ అనురూప్,ప్రధాన వక్తలు డాక్టర్ దినకర్‌రెడ్డి,డాక్టర్ చక్రపాణితో పాటుగా డిపార్ట్‌మెంట్ వైద్యులు డాక్టర్ సుష్మ,డాక్టర్ శ్రీకాంత్,డాక్టర్ మల్లికార్జునరెడ్డి,డాక్టర్ ఖాజా అబ్దుల్ పాల్గొన్నారు.

# బిజెపికి ప్రజల్లో తగ్గని నమ్మకం


**పొన్నూరు, మార్చి 3,ప్రభాతవార్త:** భారతీయ జనతాపార్టీని ప్రజలంతా నమ్ముతున్నారని, ప్రజల నమ్మకం వల్లే ఇటీవల గత రెండు రోజుల క్రితం జరిగిన ఎన్నికల్లో త్రిపుర, మిజోరాం ప్రాంతాల్లో బిజెపి విజయపతాకాన్ని ఎగురవేసిందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కలపాల శ్రీనివాసరావు అన్నారు. దేశాన్ని పరిపాలించే సత్తా ఒక్క బిజెపికి మాత్రమే ఉందని దేశ, రాష్ట్రాల ప్రజల నమ్ముతున్నారన్నారన్నారు. అందుకే బిజెపికి పట్టం గట్టారన్నారు.



రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూడా బిజెపి హ్యాట్రిక్ సాధిస్తుందని, నరేంద్రమోడి మూడవ పర్యాయం ప్రధానమంత్రిగా హ్యాట్రిక్ సాధించబోతున్నట్లు చెప్పారు. బిజెపి అధికారం చేపట్టిన శుభసందర్భంలో బిజెపి నాయకులు విజయోత్సవ వేడుకలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. బాణా సంచా పెద్ద కాల్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోవాడ వెంకటకృష్ణారావు, తోట జనార్ధనరావు, ఆరె వెంకట్రావు, పాతూరి సోమేశ్వరరావు, తన్నీరు శివరామకృష్ణ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి విజ్ఞాన్ నిరులోత్సవ్-2023

**పొన్నూరు, మార్చి 3,ప్రభాతవార్త:** పలకలూరులోని విజ్ఞాన్ నిరుల మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నుంచి రెండు రోజులపాటు జాతీయస్థాయి టెక్నికల్, కల్చరల్,ఫైన్ ఆర్ట్స్, లిటరరీ, స్పోర్ట్స్ ఫెస్ట్ జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాతూరి రాధిక తెలిపారు. స్థానిక కళాశాలలో ఏర్పాటు చేసిన గోడపత్రికల ఆవిష్కరణ కార్యక్రమంలో ఆమె వివరాలను వెల్లడించారు. మొదటి రోజు జరిగే ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి, నరసాపురం జిల్లా సబ్ కలెక్టర్ ఎం.సూర్యతేజ హాజరవుతారని చెప్పారు. ఆదివారం జరిగే ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యులు, ఇండియన్ స్క్రీన్ రైటర్ అండ్ ఫిల్మ్ డైరెక్టర్ కె.వి.విజయేంద్ర ప్రసాద్, ఇండియన్ యాక్టర్ అండ్ కమెడియన్ పి.ప్రియదర్శిని హాజరవు తారని తెలిపారు.



ఫెస్ట్‌కు సుమారుగా 200కళాశాలల నుంచి 15వేల మందికి పైగా విద్యార్థులు హాజరవుతారని స్పష్టం చేశారు. ఉత్సవాల్లో భాగంగా విద్యార్థులకు సాంస్కృతిక, క్రీడాంశాల్లో జాతీయస్థాయిలో పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఇంజనీరింగ్, ఎంబీఏ విద్యార్థులతో పాటు డిగ్రీ, ఇంటర్ విద్యార్థులు కూడా ఈ పోటీల్లో పాల్గొనవచ్చని తెలిపారు.

**39విభాగాల్లో పోటీలు:** జాతీయ ఉత్సవాల్లో భాగంగా మొత్తం 39 అంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రాధిక తెలిపారు. ఆయా అంశాలను టెక్నికల్, కల్చరల్, ఫైన్ ఆర్ట్స్, లిటరరీ, ఎంబీఏ ఈవెంట్స్, స్పోర్ట్స్...ఇలా ఆరు విభాగాలుగా విభజించినట్లు చెప్పారు. ఐడియాథాన్, క్విజిల్లా, కోడ్ హంట్, డాన్స్, మ్యూజిక్, ఫ్యాషన్ పరేడ్, స్కిట్, తెలుగమ్మాయి, తెలుగబ్బాయి, స్టాండప్ కామెడి, మిమ్ క్రియేషన్, షార్ట్‌ఫిల్మ్, థీమ్ పెయింటింగ్, మెహందీ, క్రియేటివ్ రైటింగ్, వొకాబులరీ గేమ్స్, గ్రూప్ డిస్కషన్, బిజినెస్ క్విజ్, యంగ్ మేనేజర్, త్రోబాల్, ఖోఖో, టెన్నికాయిట్, షాట్‌పుట్, వాలీబాల్, కబడ్డీ, షటిల్, చెస్, క్యారమ్స్ తదితర అంశాల్లో పోటీలు ఉంటాయని చెప్పారు. తొలి రెండు స్థానాల్లో నిలిచిన వారికి ఆకర్షణీయ నగదు బహుమతులు, మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ సంస్థల ఛైర్మన్ డాక్టర్ లావురత్తయ్య, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు పాల్గొంటారని చెప్పారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# ఓటమి భయంతోనే నరేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు

**- వైకాపా జిల్లా కార్యదర్శి ఆకుల వెంకటేశ్వరరావు**

**పొన్నూరు, మార్చి 3,ప్రభాతవార్త:** మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకు ఈసారి కూడా ఓటమి తప్పదనే భయంతోనే ప్రభుత్వంపై, ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యపై అవాకులు చెవాకులు పేలుతున్నారని, నరేంద్రకుమార్ మళ్ళీ ఓడిపోవడం ఖాయమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఆకుల వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక వైకాపా కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు నరేంద్రకుమార్‌ను మరిచిపోతున్నారని, అందుకోసమే ఇదేం ఖర్మ అని ఖర్మపట్టి ఇంటింటికి తిరుగుతున్నారన్నారు. ఈ రాష్టానికి పట్టిన ఖర్మ టిడిపియేనన్నారు. దేవాదాయ భూములు కాజేసేందుకే ఎమ్మెల్యే కిలారి వెంకట



రోశయ్య తన సతీమణిని ధర్మకర్తల మండలిలో సభ్యురాలుగా నియామకం చేసుకొన్నారని చెప్పడంలో వాస్తవం లేదన్నారు. దేవాలయ భూములను కాపాడడంతోపాటు, దేవాలయాన్ని అన్ని విధాలు అభివృద్ధి చేసేందుకే కృషి చేస్తున్నారన్నారు. వాస్తవాలు తెలుసుకొని నరేంద్రకుమార్ కానీ, టిడిపి నాయకులు కానీ మాట్లాడితే బాగుంటుందన్నారు. దేవాలయ భూములను అతి తక్కువ ధరకు పేదల ఇంటి స్థలాల పేరుతో కాజేసిన ఘనత నరేంద్రకుమార్‌దేనన్నారు. ప్రభుత్వ సొమ్ముతో దేవాలయ భూములను కొనుగోలు చేసి నరేంద్రకుమార్ తన తండ్రి, సోదరిడి పేర్లు పెట్టుకొన్నారు. నరేంద్రకుమార్ హయాంలో డీవీసి కాలనీలో ఇంటి స్థలాలు అన్యాక్రాంతం అయ్యాయని, అందుకే సిబిసిఐడి విచారణ జరుగుతుందన్నారు. నరేంద్రకుమార్ అవినీతి అక్రమాలకు నిదర్శనమే డీవీసి కాలనీపై జరుగుతున్న సిబిసిఐడి విచారణ అని అన్నారు. 25సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్న నరేంద్రకుమార్ భావనారాయణస్వామి దేవాలయం అభివృద్ధి ఎందుకు చేయలేపోయారని ప్రశ్నించారు. ఎన్జీవో కాలనీకి, వైష్ణవినగర్‌కు, డీవీసి కాలనీలకు దేవాలయ భూములను దారాదత్తం చేసిన ఘనత నరేంద్రదేనన్నారు. నరేంద్రకుమార్ హయాంలో ఆరుగురు మునిసిపల్ కమిషనర్లు మారారని, నరేంద్రకుమార్‌కు అనుకూలంగా వ్యవహరించకపోవడం వల్లే కమీషన్లను మార్చేశారన్నారు. నరేంద్రకుమార్ గతాన్ని మర్చిపోయి మునిసిపల్ కమిషనర్, ఎమ్మెల్యే కిలారి ఇరువురు కలిసి బినామీ పేర్లతో అభివృద్ధి పనులు చేస్తూ అవినీతికి పాల్పడుతున్నారని చెప్పడం సత్యదూరమన్నారు. నరేంద్రకుమార్ చేసిన ఆరోపణలపై చర్చకు సిద్దామా..? అని ఆకుల సవాల్ విసిరారు. ఇకనైనా నరేంద్రకుమార్ వైకాపా ప్రభుత్వం, ఎమ్మెల్యే కిలారి చేస్తున్న అభివృద్ధికి సంబంధించిన వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితూ బాగుంటుందన్నారు. లేనిపోని ఆరోపణలను పదేపదే చెప్పినంతమాత్రాన అవన్నీ వాస్తవాలు కావని, ప్రజలెవరూ నమ్మే పరిస్థితిలో లేరన్న విషయాన్ని గుర్తించాలన్నారు. జన్మభూమి కమిటీల పేరుతో దోచుకొన్న చరిత్ర టిడిపిది అయితే, పార్టీలకు అతీతంగా అర్హులందరికీ పథకాలను అందిస్తున్న ఘనత వైకాపా ప్రభుత్వానిదన్నారు. సమావేశంలో యందేటి వెంకటసుబ్బయ్య, వట్టిప్రోలు రంగారావు, భవనం వంశీరెడ్డి, బొద్దులూరి రంగారావు, కొల్లేరు శ్రీనివాసరావు, అల్లం సాంబయ్య, ప్రగడ వీరభద్ర బాలాజి, మూకిరి అనీల్‌కుమారి, అమిరినేని సాంబశివరావు, గూడవల్లి గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు.

# వంట గ్యాస్ ధరను తగ్గించాలి

**పొన్నూరు, మార్చి 3,ప్రభాతవార్త:** వంట గ్యాస్ ధరను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో భారత్ గ్యాస్ గోదాము వద్ద దర్నా నిర్వహించారు. ఎఐటియుసి పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షుడు ఆరేటి రామారావు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోడి ప్రధాని అయిన తర్వాత అనేకసార్లు గ్యాస్ ధరలను పెంచి సామాన్య, మధ్యతరగతి ప్రజలపై భారాన్ని మోపారన్నారు.




పేద ప్రజల కంటే నరేంద్రమోడికి అదాని, అంబానిపై ఎక్కువ మమకారమన్నారు. మన పక్కన్ను రాజస్థాన్‌లో సిలిండర్‌ను రూ.500లకు ఇస్తున్నారని, మోడి ఆ ప్రభుత్వాని చూసి నేర్చుకోవాలన్నారు. బిజిపికి రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పేందుకు దేశ ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. ఈసారి బిజెపి ఓటమి తథ్యమన్నారు. కార్యక్రమంలో ఆర్ సుగుణ, హనీప్, రమణమ్మ, మొత్తీ తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు బాసటగా సిఎం సహాయనిధి

**పొన్నూరు, మార్చి 3,ప్రభాతవార్త:** బాధితులకు బాసటగా ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ఎంతగానో దోహదపడుతుందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. చేబ్రోలు మండల పరిధిలోని వేజండ్ల గ్రామానికి చెందిన పోలూరి శేషిరెడ్డికి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.1.10లక్షలు చెక్కును అందజేశారు. అర్హులైనవారు అందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కిలారి కోరారు.



# గొల్లపూడి శ్రీనివాసరావుకు ఎన్టీఆర్ పురస్కారం

**తెనాలి, మార్చి 3, ప్రభాత వార్త :** శకపురుషుని శత జయంతి మహోత్సవాల్లో భాగంగా స్థానిక పెమ్మసాని థియేటర్‌లో శుక్రవారం ఎన్టీఆర్ నటించిన భాగ్యరేఖ చిత్రాన్ని ప్రదర్శించారు. శత జయంతి సత్కారాల పండుగలో భాగంగా ప్రముఖ పౌరాణిక, రంగస్థల నటులు గొల్లపూడి శ్రీనివాసరావుకు థియేటర్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ పురస్కారాన్ని అందజేశారు. పార్టీ నాయకులు పెమ్మసాని



పోతురాజు, రమావత్తు శ్రీనివాసనాయక్, దాసరి నరసయ్య, వినుకొండ శ్రీరామమూర్తి, గొల్లపూడి నాగపృథ్వీ, సాయి సుబ్రమణ్యంలు సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సత్కార గ్రహీత శ్రీనివాసరావు మాట్లాడుతూ నవరసనటనా సార్వభౌముడు నందమూరి తారకరామారావు శత జయంతి ఉత్సవాలను తెనాలిలో నిర్వహిస్తున్న తీరు భవిష్యత్‌లో ఓ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. కళాకారులను గుర్తించి వారికి ఎన్టీఆర్ పురస్కారాన్ని అందజేసే విషయంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఏర్పాటు చేసిన కమిటీ నిర్వాహకుల కృషి అభినందనీయమన్నారు. తమకు జరిగిన సత్కారం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, ఈదర శ్రీనివాసరావు, కుదరవల్లి శ్రీనివాసరావు, దేవిశెట్టి భాస్కర్, దేవరపల్లి భవాని, కన్నెగంటి మధు, దేవిశెట్టి కృష్ణారావు, ఎం.రాఘవరావు, ఎస్.సాంబశివరావు, మండే ఏబు, నల్లూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# షాదీఖానా నిర్మాణానికి సిఎం హామీ హర్షణీయం

**తెనాలి, మార్చి 3, ప్రభాత వార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెనాలి పర్యటనలో నియోజకవర్గ అభివృద్ధి వివిధ సామాజిక వర్గాల అవసరాలను గుర్తించి నిధులు కేటాయించేందుకు సుముకత వ్యక్తం చేయడం పట్ల పట్టణ ముస్లిం మత పెద్దలు, మైనార్టీ నాయకులు హర్షం వెలిబుచ్చారు. శుక్రవారం స్థానిక శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్‌ను కలసి



మైనార్టీ నాయకులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ దుశ్శాలు, పుష్పగుచ్ఛంతో శివకుమార్‌ను సత్కరించారు. షాదీఖానా నిర్మాణానికి రూ.4కోట్లు నిధులు మంజూరు చేస్తున్నట్లుగా సిఎం జగన్మోహనరెడ్డి ఇచ్చిన హామీ పట్ల ముస్లిం మత పెద్దలు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# అంగరంగ వైభవంగా బీఈసీలో బెక్టగాన్ 2023 ఉత్సవాలు

**బాపట్లరూరల్,,మార్చి3,ప్రభాతవార్త :**

విద్యార్థుల్లో దాగియున్న సృజనాత్మకత శక్తిని వెలికితీసి వారు ఉన్నత శిఖరాల వైపు పయనించడానికి బెక్టగాన్ ఎంతగానో దోహదపడుతుందని బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు తెలిపారు.స్థానిక ఇంజనీరింగ్ కళాశాల్లో శుక్రవారం బెక్టగాన్ 2023 ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అధ్యక్షులు




ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల పురోగాభివృద్దిలో విద్యాప్రధాత స్వర్గీయ ముప్పనేని శేషగిరిరావు పాత్ర మహోన్నతమైనదన్నారు.బెక్టగాన్ ఉత్సవాల్లో భాగంగా 60కు పైగా సాంకేతిక,సాంస్కృతిక సాహిత్య,క్రీడా విభాగాల్లో వివిధ పోటీలను జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలలకు సంభందించిన సుమారు 700 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. సొసైటీ కార్యదర్శి మానం నాగేశ్వరరావు మాట్లాడుతూ కొవిడ్ కారణంగా గత రెండు సంవత్సరాలుగా బెక్టగాన్ కార్యక్రమాన్ని నిర్వహించలేకపోయామన్నారు. ఈ ఏడాది బెక్టగాన్ కార్యక్రమాన్ని ఇంజనీరింగ్ కళాశాల్లో అంగరంగ వైభవంగా నిర వ్హిస్తున్నామన్నారు. విద్యార్థులకు ఉపయోగపడే ఎటువంటి కార్యక్రమాలకైనా బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటి సంపూర్ణ సహాకారం ఉంటుందన్నారు.కళాశాల ప్రిన్సిపల్ షేక్ నజీర్ మాట్లాడుతూ వివిధ కళాశాలల నుంచి ఉత్సాహంతో వివిధ పోటీల్లో పాల్గొనడానికి వచ్చిన విద్యార్థులందరికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించటంలో తమకు ప్రోత్సాహాన్ని అందిస్తున్న కళాశాల యాజమాన్యానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.అనంతరం నిర్వహించిన భువనేశ్వరి భారత నాట్యం అహుతులను ఎంతగానో అలరించింది,ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యాక్షులు దోప్పలపూడి రామమోహన్‌రావు,గెల్లి దీలీప్‌కుమార్,ముఖ్య అతిధి ఈఎస్ చక్రవర్తి,రమేష్, విద్యార్థినీ, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయ శిఖరం కోటంరాజు రామారావు

**బాపట్లరూరల్,మార్చి3,ప్రభాతవార్త :** జాతీయ పత్రికా రంగంలో తెలుగువారి సత్తా చాటిన వారిలో అగ్రగణ్యుడు కోటంరాజు రామారావు అని ఫోరంఫర్ కార్యదర్శి పిసి సాయిబాబు అన్నారు. కోటం రాజు 62వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఫోరంఫర్‌బెటర అధ్వర్యంలో స్థానిక పటేల్ నగర్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ కోటంరాజు నిప్పులు చెరిగే సంపాదకీయాలతో ఆంగ్లేయుల గుండెల్లో రైలు పరిగెత్తించారన్నారు. ఆయన అంగ్లేయు



అగ్రహానికి గురైజైలు శిక్ష కూడా అనుభవించారన్నారు. తన రచనల ద్వారా ప్రజల్లో స్వాతంత్ర కాంక్ష రగిల్చారన్నారు. సమరయోధ సంపాదకుడిగా ఖ్యాతికెక్కారన్నారు.ఎక్కడా రాజీ పడని దోరణితో పాతిక పత్రికల్లో పనిచేశారన్నారు. జర్నలిస్టుల సంఘాన్ని స్థాపించి వారి సంక్షేమం కోసం పాటు పడ్డారన్నారు. రాజ్యసభ సభ్యుడిగా ప్రణాళికా సంఘం సలహాదారుడిగా,దేశానికి సేవలు అందించారన్నారు.కలం యోధుడు కోటం రాజు పటేల్ నగర్ బిల్డింగ్ సొసైటీలో సభ్యులు కావడం విశేషం అన్నారు. ఈకార్యక్రమంలో రచయిత్రి చిల్లర భవానిదేవి,ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ డబ్ల్యుజికే మూర్తి,సొసైటీ కార్యదర్శి వెలగా శివారామయ్య,పాఠశాల హెచ్‌ఎం సునీత,విశ్రాంత తహశీల్దార్ విశ్వేశ్వరరావు,ఉపాధ్యాయులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# పండ్లు,కూరగాయలు,పాలతో వివిధ రకాల ఉత్పత్తుల తయారీపై మహిళలకు శిక్షణ

**కర్లపాలెం,,మార్చి3,ప్రభాతవార్త :**

బాపట్ల వ్యవసాయ కళాశాల దత్తత గ్రామమైన పేరలీలో మహిళలకు శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ముఖ్యంగా పండ్లు,కూరగాయలను బ్లాచింగ్ పద్దతిలో నిల్వచేసుకోనుట, వాటి యొక్క పోషక విలువలను గురించి మహిళలకు అవగాహన కల్పించారు. అదే విధంగా చిరుదాన్యాలు ఆమారంలో చేర్చుకోవడం వలన



కలిగే లాభాలు,వివిధ రకాల ఆహార పదార్థాలు,తయారు చేసుకోవడం మల్టిగ్రైన్ పొడి చిరుధాన్యాల లడ్డులు,అవిసిగింజల పొడి,కొర్రపాయసం మొదలకు పదార్థాలు తద్వారా దయాబెటిక్స్,కొలెస్ట్రాల్ నియంత్రించుకోవచ్చని తెలియజేసారు.అదే విధంగా జామ్స్,బెల్లిస్,పాలతో పన్నీరు. పాలకోవా,ఉసిరితో జామ్,జెల్లీ పచ్చడి మొదలగు పదార్థాల తయారి గురించి అవగాహన కల్పించారు.మహిళల ఆరోగ్యాన్ని చిరుదాన్యాలు,పండ్లు,ఆకుకూరలతో పోషక విలువలను మెరుగుపర్చుకోవడాన్ని గురించి తెలియజేసారు.ఈ కార్యక్రమంలో విస్తరణ విభాగం ప్రొఫెసర్ ఎం.రమాదేవి,కీటక విభాగం ప్రొపెసర్ సి సంధ్యారాణి,అసోసియేట్ ప్రొఫెసర్ విజయకుమార్,ఆసిస్టెంట్ ప్రొఫెసర్ డా.విమలాభీరా,వివిఎ సి.తిరుమలేశ్వరరావు,ఎఈవో భాగ్యలక్ష్మి,మహిళలు,విద్యార్థినీ,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# 7వ తేదిన ఐశ్వర్య ప్రత మహాలక్ష్మి పుష్పయాగపూర్వక పూజా కార్యక్రమం

**బాపట్ల,మార్చి3,ప్రభాతవార్త :**

బాపట్ల పట్టణంలోని శ్రీ పాండురంగా స్వామి దేవాలయంలో ఈ నెల 7వ తేదిన లలితా త్రిపుర సుందరీ పీఠం అధ్వర్యంలో ఐశ్వర్య ప్రద మహాలక్ష్మి పుష్పయాగపూర్వక కుబేర కుంకుమార్చన సహిత మహాలక్ష్మి హోమాన్ని నిర్వహిస్తున్నట్లు పీఠం నిర్వాహకులు నెమలికంఠి హానుమంతరావు తెలిపారు.శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ లక్ష్మిపూజలో పాల్గొన దల్చిన భక్తులు అమ్మవారిక ప్రీతికరమైన (గోధూళీ వేళ )సాయింత్రం 4 గంటలకు సంపెంగలు, తామరపూలు,మలెలలు,జాజులు,మందార,పున్నాగ,చామంతులు,గులాభీలు,మరువం,తులసీదమనంతో పాటు అందుబాటులో ఉన్న పూలు,ఆవునెయ్యి,తేనె తీసుకురావాలన్నారు.మహిళలు అవకాశాన్ని బట్టి పురుషులు పంచపాత్ర,ఉద్ధరిణె,ఒక పీచు కొబ్బరికాయ,ఒక మాములు కొబ్బరి కాయ,ఎరుపు రంగు జాకెట్టుముక్క,నాలుగు అరటిపండు్లు, తమలపాకులు, పసుపు, కుంకుమ,కర్పూరం ,సాంబ్రాణీ,కడ్డీలు,పల్లెపాత్ర తెచ్చుకోవాలన్నారు.పూజా కార్యక్రమం నిర్ణీత సమయం కంటె ముందుగా 3.30గంటలకు ఖచ్చితంగా ప్రాగణానికి చేరుకోవాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీక అర్చకస్వాములు రొంపిచర్ల కేశవాచార్యులు,పరాశరం రఘురామ్,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు బాధ్యతతో చదవాలి

**- స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ ఎన్ఎల్‌కెఎంవి ప్రసాద్**

**పొన్నూరు, మార్చి 3,ప్రభాతవార్త:** విద్యార్థులు బాధ్యతతో చదివితే ఉన్నత శిఖరాలను అందుకోవచ్చని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పొన్నూరు బ్రాంచి మేనేజర్ ఎన్ఎల్‌కెఎంవి ప్రసాద్ సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ఆలపాటి సుబ్బారాయుడు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ ప్రసాద్ మాట్లాడుతూ చదువు ద్వారానే సమాజంలో అసమానతలు తొలిగిపోతాయన్నారు. చదువు ఉపాధి, విజ్ఞానం కోసమన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. చదువు ద్వారా ఉన్నత శిఖరాలను అందుకొన్న వారి జీవిత చరిత్రలను చదవాలన్నారు. ప్రతి విద్యార్థి నైతిక విలువలు కలిగి ఉంటే సమాజంలో మంచి గౌరవం పొందవచ్చున్నారు. చిత్రలేఖనం, వ్యాసరచన, డిబేట్ తదితర అంశాలలో విజేతలయినవారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులరాలు జ్యోతిర్మయి, చీఫ్ మేనేజర్ పి.మురళీకృష్ణ, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.



## సత్తెనపల్లి బ్యాంక్ వద్ద యువకుల ఘర్షణ

**సత్తెనపల్లి, మార్చి 3 ప్రభాతవార్త :** సత్తెనపల్లిలోని బ్యాంక్ వద్ద యువకుల మధ్య ఘర్షణ జరిగింది. అప్పు తీర్చే విషయంలో ఘర్షణ జరిగినట్లు స్థానికులు తెలిపారు. రాత్రి పూట ఘర్షణ జరగడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. స్టేట్ బ్యాంక్ వద్ద జరుగుతున్న గొడవతో స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గొడవకు సంబంధించి వివరాలు సేకరించి యువకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.



## యువకుడిని చితకబాదిన యజమాని

**సత్తెనపల్లి, మార్చి 3 ప్రభాతవార్త :** మండలంలోని కట్టమూరులో అమానుష సంఘటన చోటు చేసుకుంది. హోటల్‌లో పని చేసే దగ్గర మహిళతో చనువుగా ఉంటున్నాడన్న కారణంతో హోటల్ యజమాని యువకుడిని గదిలో నిర్బంధించి చిత్రహింసలకు గురి చేసి గాయపరిచారు. స్థానికులు యువకుడిని వైద్యశాలకు తరలించారు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## బచ్చుల అర్జునుడు మృతికి సంతాపం

**సత్తెనపల్లి, మార్చి 3 ప్రభాతవార్త :** టిడిపి సీనియర్ నాయకులు, క్రమశిక్షణా సంఘం ఛైర్మన్ బచ్చుల అర్జునుడు అకాల మృతికి టిడిపి నాయకులు శుక్రవారం సంతాపం తెలియజేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఎల్లినేడి రామస్వామి, నాయకులు చౌటా శ్రీనివాసరావు, ఆళ్ళ సాంబయ్య, బత్తుల చంద్రశేఖర్, ఆళ్ళ అమరేశ్వరరావు, పోట్ల ఆంజనేయులు, సరికొండ వెంకటేశ్వరరాజు, గన్నమనేని శ్రీనివాస్, జవాజి రామ్మోహనరావు పాల్గొన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతిచేకూరాలని ఆకాంక్షించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



## వై.వి.ఆంజనేయులు ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్

**సత్తెనపల్లి, మార్చి 3 ప్రభాతవార్త :** సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు ఆధ్వర్యంలో ఉచిత అన్న క్యాంటీన్‌ను నిర్వహించారు. స్థానిక ఎన్టీఆర్ భవన్ వద్ద ఈ కార్యక్రమం జరిగింది. పట్టణంలోని పేదలతో పాటు పరిసర ప్రాంత ప్రజలు అన్న క్యాంటీన్ వద్ద భోజనాలు చేశారు. 153వ రోజు అన్న క్యాంటీన్ ఉచిత భోజనం పేద ప్రజలకు అందించినట్లు మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు తెలియజేశారు.



## హాస్పటల్ అభివృద్ధికి ఏసి, ఛైర్ బహూకరణ

**సత్తెనపల్లి, మార్చి 3 ప్రభాతవార్త :** సత్తెనపల్లి ప్రభుత్వ వైద్యశాలకు హాస్పటల్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో రూ.50 వేల ఖరీదు చేసే ఏసి, ఛైర్‌ను బహూకరించారు. హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ మాట్లాడుతూ ల్యాబ్‌లో పని చేస్తున్న సయ్యద్ మహమ్మద్ ఆలీ సహకారంతో ఏసి, ఛైర్ బహూకరించామన్నారు. ల్యాబ్‌లో ఎన్నో కొత్త మిషన్‌లు తీసుకురావడం జరిగిందన్నారు. సూపరింటెండెంట్ వెంకట్రావు మాట్లాడుతూ హాస్పటల్‌లో విధులు నిర్వహిస్తూ హాస్పటల్ అభివృద్ధికి దోహదపడుతున్న ఆలీని అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఖాజా, సిబ్బంది పాల్గొన్నారు.




## శ్రీ అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వరస్వామికి ప్రత్యేక కుంకుమ పూజలు

**పెదకూరపాడు, మార్చి 3 ప్రభాతవార్త :** మండల పరిధిలోని 75 తాళ్ళూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వరస్వామి దేవాలయంలో శుక్రవారం అన్నపూర్ణాదేవికి మహిళా భక్తులు భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆలయ పూజారి నుదురు పాటి హనుమంతరావుశర్మ, హరినాథ్ శర్మ ఆధ్వర్యంలో మహిళా భక్తులచే తెల్లవారుజామున మహిళలు పుణ్యస్నానాలు ఆచరించి ప్రత్యేకంగా కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులచే లలితా సహస్రనామం పఠణం చేశారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు. అన్నపూర్ణాదేవి కృపకు భక్తులు పాత్రులయ్యారు.



## సైనిక్ పాఠశాలలో సీటు సాధించిన సిహెచ్.నిహాల్ ఆర్యన్

**దాచేపల్లి, మార్చి 3, ప్రభాతవార్త:** పట్టణంలోని ఏలియంపేట మండల పరిషత్ పాఠశాల నందు 5వ తరగతి చదువుతున్న సిహెచ్.నిహాల్ ఆర్యన్ గుంటూరులో జరిగిన ఆల్ ఇండయా సైనిక్ పాఠశాల ప్రవేశ పరీక్ష నందు 300 మార్కులకు గాను 212 మార్కులు సాధించి సీట్ సాధించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యయులు వి.నాగేశ్వరరావు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యయులు ,ఉపాధ్యాయులు పద్మావతి కాలనీ వాసులు నిహాల్ ఆర్యన్‌కు అభినందనలు తెలిపారు.



## నేడు కేసీపీ వ్యవస్థాపకుడు రామకృష్ణ జయంతి

**మాచర్ల, మార్చి 3 ప్రభాతవార్త:** కేసీపీ సిమెంట్స్ వ్యవస్థాపకుడు వెలగపూడి రామకృష్ణ జయంత్యుత్సవాలను శనివారం మాచర్ల పట్టణంలో నిర్వహించనున్నారు. పట్టణంలోని కిడ్స్ పాఠశాలలో ఇందుకోసం స్థానిక కేసీపీ సిమెంట్ ఉద్యోగులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పాఠశాల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాట్లు చేశారు.



## ప్రతి వార్డును అభివృద్ధి చేస్తాం

### మున్సిపల్ ఛైర్మన్ రఘురామిరెడ్డి

**మాచర్ల, మార్చి 3 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలో ప్రతి వార్డును అభివృద్ధి చేస్తామని మున్సిపల్ ఛైర్మన్ బోయ రఘురామిరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 25వ వార్డులో ఆయన పర్యటించారు. వార్డులోని వీధి వీధికి దిరిగి మౌలిక వసతుల ను పరిశీలించారు. వీధీదీపాలు, డ్రైనేజీ ల వసతులకు చర్యలు తీసుకుంటామన్నారు. వార్డుల్లో ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. త్వరలోనే ఇంటింటికి తాగునీరు అందస్తామన్నారు. ఎమ్మెల్యే పీఆర్కే చొరవతో పట్టణాభివృద్ధి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.



# పల్నాడు జిల్లా వార్త



**పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,**

## వైభవంగా వరసిద్ధి వినాయక ఆలయ ప్రతిష్ఠా మహోత్సవం

**నరసరావుపేట, మార్చి 3 ప్రభాతవార్త :** పల్నాడురోడ్డులోని రెడ్డినగర్‌లో వేంచేసియున్న వరసిద్ధి వినాయకస్వామి ఆలయ ప్రతిష్ఠా మహోత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. రెడ్డినగర్ పెద్దలతో పాటు ఆలయ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి దంపతులు మూడవ రోజు ప్రత్యేక పూజలకు హాజరయ్యారు. జీవధ్వజ, విమానవికర, నాగరాజ, నవగ్రహ, మహాప్రతిష్ఠా మహోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వరసిద్ధి వినాయకుని ఆలయ నిర్మాణం ఎంతో సంతోషమన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమాని ్న విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. అన్ని కుటుంబాలు ఐకమత్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు వేలాది మందికి అన్నదానం చేసిన కమిటీ సభ్యులను ఎమ్మెల్యే గోపిరెడ్డి అభినందించారు. అదే విధంగా వరసిద్ధి వినాయకుని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. రాష్ట్రం మొత్తం పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని వరసిద్ధి వినాయకుని అనుగ్రహం ఎల్లప్పుడు లభించాలని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆకాంక్షించారు. తొలుత ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దంపతులకు ఘన స్వాగతం పలికారు.



## అక్రమాలపై లీగల్ సెల్ సహకారంతో నిరంతర పోరాటం

**నరసరావుపేట, మార్చి 3 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ నాయకుల సహకారంతో రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, దౌర్జన్యాలపై నిరంతర పోరాటం చేస్తామని పల్నాడు జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబులు అన్నారు. ఈ సందర్భంగా లీగల్‌సెల్‌కు నూతనంగా ఎంపికైన వారిని అభినందించారు. పార్టీకి లీగల్ సెల్ కీలకమన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులపై న్యాయ పోరాటం చేస్తుందని, వారి సేవలను పార్టీ ఎప్పుడూ గుర్తుంచుకుంటుందన్నారు. ప్రస్తుత పాలనలో అక్రమ మైనింగ్, భూ కబ్జాలు పెరిగాయన్నారు. వైకాపా నాయకులు న్యాయమూర్తులను సైతం ధూషించే స్థాయికి వెళ్ళారన్నారు. ఓటమి భయంతో వైకాపా దాడులు చేస్తుందన్నారు. నామినేషన్లు సైతం టిడిపి నాయకులతో న్యాయవాదులు ఎన్నికల సమయంలో వేయించారని తెలిపారు. పంచాయితీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థులపై పోలీసులు నాటుసారా, గంజాయి కేసులు మోపారన్నారు. న్యాయవాదులు దానిపై కోర్టులలో పోరాడి బెయిల్ తీసుకురావడం జరిగిందన్నారు. వారి సేవలను భవిష్యత్తులో ఖచ్చితంగా పార్టీ గుర్తు పెట్టుకొని సముచిత స్థానాలు అందిస్తుందని జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు పోసాని ఆంజనేయులు, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు చంద్ర ఆంజనేయులు, పంగులూరి ఆంజనేయచౌదరి, వెంకటేశ్వర్లు, నాగోతు శౌరయ్య తదితరులు పాల్గొన్నారు.



## అన్నవరంలో గుర్తు తెలియని మృతం


**రొంపిచర్ల, మార్చి 3 ప్రభాతవార్త :** మండలంలోని అన్నవరం గ్రామంలో గుర్తు తెలియని మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. శుక్రవారం పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామ పొలాలకు వెళ్ళే రోడ్డు పక్కన గుర్తు తెలియని మృతదేహాన్ని గుర్తించడం జరిగిందన్నారు. పోలీసులు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మృతునికి 50 సంవత్సరాల వయస్సు ఉందన్నారు. సబ్బు రంగు కలిగి నిండు చేతుల చొక్కా, నలుపు రంగు లుంగీ ధరించినట్లు తెలిపారు. ఎవరికైనా సమాచారం తెలిస్తే పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని ఎస్.ఐ. సురేష్‌బాబు కోరారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో అవగాహన సదస్సు

**నరసరావుపేట టౌన్, మార్చి 3 ప్రభాతవార్త :** క్రిష్టియన్‌పాలెం అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపిల్లల అవగాహన సదస్సును నిర్వహించారు. బరంపేట సెక్టార్‌లోని క్రిష్టియన్‌పాలెం అంగన్‌వాడీ సెంటర్ నందు వయస్సుకు తగిన ఎత్తు లేని పిల్లలు వారి తల్లులతో ఈ కార్యక్రమం జరిగింది. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎస్.కె.గౌసియా ఈ సందర్భంగా మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రంలోని పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించాలన్నారు. కోడిగుడ్లు ఆహారంలో ఉండాలన్నారు. పిల్లలకు మంచి చదువు నేర్పించాలని, భవిష్యత్తులో సమాజానికి ఆదర్శవంతంగా వారు ఉండేలా తీర్చిదిద్దాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం మహాలక్ష్మీ, ఆశ వర్కర్ కోటేశ్వరమ్మ, కల్పన, జయకుమారి, రాజ్యలక్ష్మీ, స్వరూపారాణి, లక్ష్మి, జయమ్మ పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలి : ప్రజా సంఘాలు

**నరసరావుపేట, మార్చి 3 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని ఎంఐఎం, టిడిపి, పీడీఎం, అమరావతి రజక ఐక్యవేదిక, జై భీమ్ భారత్ పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట మహాత్మాగాంధీ విగ్రహం వద్ద వారు నిరసనలో పాల్గొన్నారు. నాయకులు మస్తాన్‌వలి, నల్లపాటి రామారావు, గోదా జాన్‌పాల్, ఉదయగిరి వెంకటస్వామి, నాగుల్‌మీరా, దరియావలి, మహ్మద్ రఫీ తదితరులు మాట్లాడారు. కేంద్రం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించేవరకు పోరాటం చేయాలన్నారు. నిర్ణీత సమయంలో ముఖ్యమంత్రి జగన్ రాష్ట్ర ప్రయోజనాల కోసం వైఎస్సార్‌సీపీ కేంద్రంపై పోరాటం చేస్తుందని చెప్పడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రజలు గ్యాస్ ధరలతో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. రాజస్థాన్‌లో రూ.500లకు గ్యాస్‌ను అక్కడి ప్రభుత్వం ఇస్తుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.



## కృష్ణవేణిలో లాంగ్‌టర్మ్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాం

**నరసరావుపేట, మార్చి 3 ప్రభాతవార్త :** కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో బికాం విద్యార్థులకు లాంగ్‌టర్మ్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాం ముగిసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు తెలియజేశారు. శుక్రవారం శిక్షణ ముగించుకున్న విద్యార్థులతో కలిసి ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌కు చెందిన శివశివాని ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో మూడు నెలలుగా వర్క్‌షాప్ జరిగిందన్నారు. విద్యార్థులు డిజిటల్ మార్కెటింగ్, క్యాపిటల్ మార్కెటింగ్‌పై అవగాహన పెంచుకొని మెళకువలు తెలుసుకున్నారని తెలిపారు. ఉద్యోగ అవకాశాలు వీరికి ఎక్కువగా ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో బి.లోహిత్‌కుమార్, తిరుమలరెడ్డి, పార్థసారధి, సర్ధార్, షరీఫ్, రామారావు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే బొల్లాకు ఘన సన్మానం

**వినుకొండ, మార్చి3, ప్రభాతవార్త:** ముస్లిం, మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. శుక్రవారం వైకాపా కార్యాలయంలో నియోజకవర్గ ముస్లిం మైనార్టీల నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడును గజమాలతో సన్మానించారు. గురుకుల మైనార్టీ కాలేజీ, షాదిఖానా, మర్కస్ మసీదు నిర్మాణం, తదితర ముస్లిం మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించడం అందుకు తగిన విధంగా పనులు చేపట్టడాన్ని స్వాగతిస్తూ ఎమ్మెల్యే బొల్లాకు, ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు, సోదరులు తదితరులు పాల్గొన్నారు.



## నకిలీ విత్తనాలతో నష్ట పోయిన రైతులకు న్యాయం చేయాలి

**వినుకొండ, మార్చి3, ప్రభాతవార్త:** నకిలీ విత్తనాలు వల్ల మిర్చి పంట నష్టం జరిగిన రైతులకు న్యాయం జరిగేంత వరకు సీపీఐ, రైతు సంఘం పోరాడుతుందని రైతు సంఘం నాయకులు ఉలవలపూడి రాము అన్నారు. స్థానిక శివయ్య భవనంలో ఈపూరు మండలం ఊడిచర్ల గ్రామ రైతులతో కలసి సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ ఊడిచర్ల గ్రామంలో మిర్చి సాగు చేసిన రైతులకు పంట నష్టం వాటిల్లిందని ఇందుకు సంబంధిత అధికారులుతో విచారణ జరపగా రైతులు మోసపోయినట్లు తేలిందని ఈ మేరకు రైతులకు న్యాయం జరిగేలా తాము పోరాడుతామన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఊడిచర్ల రైతులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం

**వినుకొండ, మార్చి3, ప్రభాతవార్త:** నేడు మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ఉదయం 11 గంటలకు సమావేశపు హాల్ నందు నిర్వహించనున్నట్లు ఛైర్మన్ డాక్టర్ షేక్ దస్తగిరి గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ మేరకు కౌన్సిల్ సభ్యులు, అధికారులు హాజరుకావాల్సిందిగా కోరారు.

## ఘనంగా మాజీ లోక్‌సభ స్పీకర్ బాలయోగి వర్ధంతి

**వినుకొండ, మార్చి3, ప్రభాతవార్త:** మాజీ లోక్‌సభ స్పీకర్ జిఎంసి బాలయోగి వర్ధంతి సందర్భంగా స్థానిక తెదేపా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. లోక్‌సభ స్పీకర్‌గా బాలయోగి ఎంతో మంచి పేరు తెచ్చుకున్నారని ఆయన సేవలను కొనియాడారు. అలాగే తెదేపా క్రమశిక్షణ సంఘం ఛైర్మన్ అండ్ శాసనమండలి సభ్యులు బచ్చుల అర్జునుడు అకాల మరణం చెందడం ఎంతో బాధాకరమన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయన అకాల మరణం తెదేపాకు తీరని లోటని సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు పి.వి సురేష్‌బాబు, పి. నాగేశ్వరరావు, జి. వెంకయ్య, జి. వీర మస్తాన్‌రావు, ఎం. కొండలు, ఎం. మురళీకృష్ణయాదవ్,పి. వెంకటనారాయణ, జి. సాంబశివరావు, పి. కృష్ణ, ఏ. ఖాసిం, రామయ్య, జి.హనుమంతరావు, రమణారావు, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్గానిక్ వ్యవసాయంపై రైతులకు అవగాహన

**వినుకొండ, మార్చి3, ప్రభాతవార్త:** మండలంలోని కోటప్పనగర్ గ్రామంలో ఐటిసి, నాబార్డు ఆధ్వర్యంలో డబ్ల్యూడిఎఫ్ వాటర్‌షెడ్‌అగ్రికల్చర్ వర్క్‌షాప్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లిఖార్జునరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్గానిక్ వ్యవసాయానికి ఐటిసి వారు రైతులకు అవగాహన ఇస్తూ ప్రోత్సహిస్తున్నందుకు ఒక ఆర్గానిక్ రైతుగా తాను గర్విస్తున్నాని అన్నారు. అనంతరం ఐటిసి వారిని అభినందించారు. కార్యక్రమం రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పది విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం

**నూజెండ్ల, మార్చి3, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన నూజెండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీఎంసి ఛైర్మన్ వంగూరి ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు ఆందోళనకు దూరంగా ఉండి ఏకాగ్రతతో ప్రణాళికాబద్ధంగా చదవాలన్నారు. మంచి మార్కులు సాధించి పాఠశాలకు, గ్రామానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అన్నపూర్ణమ్మ, మాజీ ఎస్ఎంసి ఛైర్మన్ గంగినేని వీరయ్య, టి. వెంకట నరసయ్య, గంగినేని రాఘవ, గోవిందయ్య, కుమార్, రమేష్, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ పద్మజ, ఉపాధ్యాయులు అంజిరెడ్డి, సుభాష్, చంద్రారెడ్డి, పి. కిరణ్‌బాబు, లచ్చానాయక్ పాల్గొన్నారు.



## ఎల్ఐసి ఆధ్వర్యంలో స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ అవార్డులు

**వినుకొండ, మార్చి3, ప్రభాతవార్త:** మండలంలోని నాగులవరం గ్రామంలో జెడ్పి స్కూల్ నందు ఎల్ఐసి ఆధ్వర్యంలో 2021-22 ఏడాదికి గాను స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ అవార్డులు విద్యార్థులకు అందజేశారు. ఎల్ఐసి బ్రాంచి మేనేజర్ లక్ష్మానాయక్ చేతుల మీదుగా ఈ అవార్డుల ప్రధానం జరిగింది. ఈ సందర్భంగా మేనేజర్ లక్ష్మానాయక్, స్కూల్ హెచ్ఎం శారదాదేవి, సర్పంచ్ కోటేశ్వరరావు, ఏజెంట్ ్స ప్రెసిడెంట్ చెరుకూరి హరనాథ్‌బాబు తదితరులు విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. చిన్న వయసు ్స నుంచే పొదుపు విధానం విద్యార్థులు అలవర్చుకోవాలన్నారు. విద్యతో ఉన్నత భవిష్యత్ ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## మానవతా దృక్పధాన్ని తెలిపిన వెల్ఫేర్ అసిస్టెంట్

**విజయపురిసౌత్, మార్చి 3 ప్రభాతవార్త :** విజయపురిసౌత్ సచివాలయం-1 లో విధులు నిర్వహిస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్ నాగేశ్వరరావు తన మానవత్వాన్ని చాటు చెప్పారు. గ్రామంలో డౌన్ మార్కెట్ నందు ఉంటున్న ఏలే హనుమాయమ్మ గత కొద్దికాలంగా గుండె జబ్బుతో బాధ పడుతున్నారు. ఆమెను గుంటూరులోని లలితా హాస్పటల్‌లో చేర్పించారు. ఆరోగ్యశ్రీ పథకంలో ఆమెకు గుండె ఆపరేషన్ చేసేందుకు వైద్యులు నిర్ణయించారు. పింఛన్‌ను నాగేశ్వరరావు లలిత హాస్పటల్‌కు వెళ్లి అందజేశారు. ఆసుపత్రిలో ఉన్న తనకు 300 కిలో మీటర్లు వచ్చి ఆమెకు పింఛన్ ఇవ్వడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా హనుమాయమ్మ కుటుంబసభ్యులు, గ్రామస్తులు వెల్ఫేర్ అసిస్టెంట్ నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు.



# లైకా ప్రొడక్షన్స్‌లో రజనీకాంత్ 170వ చిత్రం

సూపర్‌స్టార్ రజనీకాంత్ 170వ చిత్రానికి సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చేసింది.. ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుభాస్కరన్ ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. జైభీమ్ వంటి సూపర్‌హిట్ చిత్రాన్ని తెరకెక్కించిన దర్శకుడు టిజె జ్ఞానవేల్ ఈ సినిమాను డైరెక్ట్ చేస్తున్నారు నిర్మాత సుభాస్కరన్ పుట్టినరోజు సందర్భంగా తలైవర్ 170వ చిత్రం అనౌన్స్‌మెంట్ చేశ్మారు.. ఈమేరకు వారెకు '।ఈరోజు మా చైర్మన్ సుభాస్కరన్ పుట్టిన రోజు సందర్భంగా సూపర్‌స్టార్ రజనీకాంత్‌గారి తలైవర్ 170వ సినిమాను మా మ్యానర్‌లో రూపొందించబోతున్నట్టు ప్రకటించటం ఆనందంగా ఉందన్నారు. టిజె జ్ఞానవేల్ ఈసినిమాను డైరెక్ట్ చేయబోతున్నారు. రాక్‌స్టార్ అనిరుధ్ రవీంద్రన్ సంగీతం అందిస్తున్నారు. జికెఎం తమిళ్



కుమరన్‌గారి నేతృత్వంలో త్వరలోనే ఈచిత్రం షూటింగ్‌ను ప్రారంభిస్తామన్నారు. అలాగే 2024 లో ఈచిత్రాన్ని విడుదల చేస్తామన్నారు. తలైవర్‌గారితో లైకా ప్రొడక్షన్స్ సంస్థకు ఉన్న అనుబంధం అందరికీ తెలిసిందే. ఆయనతో కలిసి ఎన్నో విజయవంతమైన చిత్రాలను రూపొందించామని, ఆయనతో ఉన్న అనుబంధం ఇలా కొనసాగటాన్ని ఎంతో గౌరవంగా భావిస్తున్నామన్నారు. ఫ్యాన్స్, ప్రేక్షకులు సంతోషపడేలా ఎంతో గొప్పగా ఈసినిమాను రూపొందించటానికి అందరికీ ఆశీర్వాదాలు మాకు ఇవ్వండి అంటూ నిర్మాణ సంస్థ పేర్కొంది. హీరోయిన్, ఇతర నటీనటుల వివరాలను త్వరలో తెలియజేస్తామన్నారు.

# గోపీచంద్ 31వ చిత్రం ప్రారంభం

మ్యాచో హీరో గోపీచంద్ తన 31వ చిత్రం కోసం ప్రముఖ కన్నడ దర్శకుడు ఎ.హర్షతో చేతులు కలిపారు. ప్రతిష్టాత్మక బ్యానర్ శ్రీసత్యసాయి ఆర్ట్స్ నుంచి ప్రొడక్షన్ నెం 14గా కెకె రాధామోహన్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ అద్భుతమైన కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ఈఅవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ పూజా కార్యక్రమం శుక్రవారం యూనిట్ సమక్షంలో లాంఛనంగా జరిగింది. ఈసందర్భంగా నిర్మాత కెకె రాధామోహన్ మాట్లాడారు. మా ప్రొడక్షన్ నెం 14లో హీరో గోపీచంద్, దర్శకుడు హర్షతో కలిసి పనిచేయటం చాలా హ్యాపీగా ఉందన్నారు. ఈనెలలోనే సినిమా షూటింగ్ ప్రారంభం అవుతుందన్నారు.. కన్నడలో పలు బ్లాక్‌బస్టర్ చిత్రాలను



అందించిన హర్ష. భారీ బడ్జెట్‌తో భారీస్థాయిలో రూపొందనున్న ఈచిత్రం ద్వారా టాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్నారని అన్నారు గోపీచంద్ ఇంతకు ముందు కొన్ని హైఆక్టేన్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లను చేసినప్పటికీ ఇది పూర్తిగా భిన్నంగా ఉంటుందన్నారు. మంచి ఫ్యామిలీ ఎమోషన్స్ , ఇతర ఎలిమెంట్స్‌తో కూడిన మాసివ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ అన్నారు. ఈచిత్రంలో కొంతమంది అగ్రశ్రేణి సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారని తెలిపారు. రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు.

# వరుణ్‌తేజ్ విటి 13.. ద్విభాషా చిత్రం

కొన్ని నెలల క్రితం మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ హీరోగా ఓ బిగ్గెస్ట్ మూవీని అనౌన్స్ చేసింది సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్..యదార్థ సంఘటనల ప్రేరణతో రూపొందుతున్న యాక్షన్ డ్రామా ఇది.. వరుణతేజ్ పాత్రను భారతీయ వైమానిక దళ పైలట్‌గా మేకర్స్ ఒక ఆసక్తికరమైన వీడియోతో పరిచయం చేసినపుడు ఈ తెలుగు, హిందీ యాక్షన్ డ్రామా సినీ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని క్రియేట్ చేసింది.. సినిమాపై అంచనాలను పెంచేసింది. సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్





ఇపుడు మరో ప్రత్యేకమైన అనౌన్స్‌మెంట్ వీడియాఎతో మానుషి చిల్లర్ ఈసినిమాలో నటిస్తున్నట్టు తెలిపింది.. మానుషి చిల్లర్ ఇందులో రాడార్ ఆఫీసర్ పాత్రలో కన్పించనుంది.. పాత్ర గురించి మనూషి మాట్లాడారు.. యాక్షన్‌తో కూడిన ఈ అద్భుతమైన సినిమాలో భాగమైనందుకు సంతోషం గా ఉందని, మేకర్స్‌కు ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచిన ధ్శకుడు శక్తి ప్రతాప్‌సింగ్ హడాకి కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు వరుణ్‌తేజ్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవటం ఎక్జయిటింగ్‌గా ఉందన్నారు.ఇంకా టైటిల్ ఖారారు కాని ఈచిత్రం దేశభక్తి, ఎడ్జ్ ఆఫ్ ది సీట్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. యదార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న ఈచిత్రం వైమానిక దళం ఎదుర్కొనే సవాళ్లను చూపనుంది. విఎఫ్ఎక్స్ లో దిట్ట అయిన శక్తి ప్రతాప్‌సింగ్ హడా ఈసినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.




మెగాస్టార్ చిరంజీవి, మాస్ మహారాజా రవితేజ, బాబీ కొల్లి మైత్రీ మూవీ మేకర్స్ 'వాల్తేరు వీరయ్య' 115 సెంటర్లలో 50 రోజులు పూర్తిచేసుకుంది.. మెగాస్టార్ చిరంజీవితో కలిసి రవితేజ నటించి మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'వాల్తేరు వీరయ్య' టాలీవుడ్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల్లో ఒకటిగా నిలిచిన సంగతి తెలిసిందే.. సంక్రాంతి కానుకగా విడుదలైన ఈచిత్రం భారీ ఓపెనింగ్స్ సాధించటంతోపాటు రోజురోజుకు కలెక్షన్లు పెరిగాయి.. కాగా, ఈసినిమా శుక్రవారం తో 70 డైరెక్టు సెంటర్లలో , ఓవరాల్‌గా 115 సెంటర్లలో 50 రోజుల రన్ పూర్తి చేసుకుంది. ఇది కచ్చితంగా గొప్ప విజయమే.. ఏ సినిమా అయినా లాంగ్ రన్ ఇవ్వటం ఛాలెంజింగ్ టాస్క్.. వింటేజ్ మెగాస్టార్‌ని చూపించటంతోపాటు, రవితేజను ఇంటెన్స్ క్యారెక్టర్‌లో ప్రజంట్ చేసి అందరి మనసుని గెలుచుకున్నారు దర్శకుడు బాబీ కొల్లి.. ఈసినిమాలో శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటించింది. మైత్రీ మూవీ మేకర్స్ ఈచిత్రాన్ని మెగా బడ్జెట్‌తో రిచ్ ప్రొడక్షన్ వాల్యూస్ , టాప్ క్లాస్ టెక్నికల్ స్టాండర్డ్స్‌తో నిర్మించారు.. రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించారు. పాటలతోపాటు నేపథ్య సంగీతం కూడ సినిమా విజయంలో కీలకపాత్ర పోషించింది



# పెళ్లిపై ఇంట్రెస్టింగ్ పోస్ట్

టాలీవుడ్ హీరో మంచు మనోజ్ శుక్రవారం రాత్రి భూమా మౌనికరెడ్డిని వివాహం చేసుకున్నారు. హైదరాబాద్ ఫిల్మ్‌నగర్‌లోని మంచు మనోజ్ సోదరి లక్ష్మి నివాసంలో వివాహం జరిగింది.. ఇరుకుటుంబాలకు చెందిన సన్నిహితులు పెద్దలు నూతన వధూవరులను ఆశీర్వదించారు.. సంగీత్, మెహందీ వేడుకల్లో ఇరు కుటుంబసభ్యులు సందడి చేశారు. ఈ ఏడాది జనవరిలో మనోజ్ త్వరలో పెళ్లిపీటలు ఎక్కనున్నట్టు ధృవీకరించారు. కాగా శుక్రవారం ఉదయం ఆయన మౌనికతో అందమైన ఫొటోను అభిమానులతో పంచుకున్నారు. ఆమె పేరుకు ముందు పెళ్లికూతురు అనే క్యాప్షన్ ఇచ్చారు..

# నాని 'దసరా' థర్డ్‌సాంగ్




నాచురల్ స్టార్ నాని , దర్శకుడు శ్రీకాంత్ ఓదెల పాన్‌ఇండియా చిత్రం 'దసరా'.. ఫస్ట్‌లుక్ పోస్టర్ల నుంచి టీజర్ వరకు ఆకట్టుకునే ప్రొమోషనల్ కంటెంట్‌తో దేశవ్యాప్తంగా దృష్టిని ఆకర్షిం చింది.. ఈసినిమాలోని మొదటి రెండు పాటలకు కూడ ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది.. ఇపుడు 'దసరా' నుంచి థర్డ్ సింగిల్ వస్తోంది.. సంతోష్ నారాయణ్ సంగీతం అందిస్తున్న దసరా చిత్రం లోని మూడవ పాట చమ్కీలా అంగీలేసి.. మార్చి 8న విడుదల చేయనున్నారు. ఇది ప్రతి పెళ్లిళ్ల సీజన్‌కు జానపద పాట. అనౌన్స్‌మెంట్ పోస్టర్ క్యూరియాసిటీని పెంచుతోంది.. పోస్టర్‌లో నాని దసరా బుల్లోడుగా కన్పిస్తున్నారు.. కీర్తి సురేష్ చీరలో అందంగా కన్పించింది. లీడ్ పెయిర్ యొక్క అందమైన కెమిస్ట్రీని ఈ పాట చూపించనున్నట్టు తెలుస్తోంది. శ్రీలక్ష్మి వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్‌చెరుకూరి భారీఎత్తున నిర్మిస్తున్న ఈచిత్రంలో దీక్షిత్ శెట్టి, సముద్రఖని, సాయికుమార్, జరీనా వహాల్ ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. విజయ్ చాగంటి ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రం మార్చి 30న తెలుగు, తమిళ,కన్నడ, మలయాళ,హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది.

# 'మహావీరుడు' ఫస్ట్ సింగిల్

వరుస బ్లాక్‌బస్టర్ విజయాలతో దూసుకుపోతున్న హీరో శివకార్తికేయన్.. ఇంటెన్స్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్న చిత్రం 'మహావీరుడు'. మడోన్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈచిత్రాన్ని శాంతి టాకీస్ పతాకంపై అరుణ్ విశ్వ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన మహావీరుడు టైటిల్ పోస్టర్, యాక్షన్ గ్లింప్స్‌కు మంచి స్పందన వచ్చింది. శుక్రవారం మేకర్స్ ఫస్ట్‌సింగిల్ 'గానగాన..' పాటను విడుదల చేశారు.. సంగీత దర్శకుడు భరత్ శంకర్ గాన గాన పాటను ఆకట్టుకునే ఫుట్ ట్యాపింగ్ నెంబర్‌గా కంపోజ్ చేశారు. యాజిన్ నిజార్ ఎనర్జిటిక్‌గా పాడగా, గోల్డెన్ గ్లోబ్ విన్నర్ చంద్రబోస్ సాహిత్యం అందించారు.. ఈ పాటలో శివకార్తికేయన్ చేసిన మాస్ మూమెంట్స్ అందరినీ అలరించాయి.. ఈచిత్రలో శివకార్తికేయన్‌కు జోడీగా ఆదితి శంకర్ నటిస్తున్నారు.. విధు అయ్యన్న సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.



# 'కస్టడీ'లో అరవింద్‌స్వామి క్యారెక్టర్ లుక్

అక్కినేని నాగచైతన్య, వెంకట్ ప్రభు క్రేజీ కాంబినేషన్‌లోరూపొందుతున్న ప్రతిష్టాత్మక తెలుగు, తమిళ చిత్రం కస్టడీ. ఇటీవల షూటింగ్ పూర్తిచేసుకుంది.. ప్రస్తుతం యూనిట్ పోస్ట్‌ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది.. ఇటీవల విడుదలైన చిన్న గ్లింప్స్ ప్రతిఒక్కరికీ ఆకట్టుకుంది. కృతిశెట్టి పాత్ర పోస్టర్ కూడ క్యూరియాసిటీ పెంచింది.. శుక్రవారం మేకర్స్ నటుడు అరవింద స్వామి పాత్ర పోస్టర్‌ను విడుదల చేశా రు. ఇందులో ఆయన రాజు అలియాస్ రాజు పాత్ర పోషిస్తు



న్నారు. ఆయన లుక్ చాలా పవర్‌ఫుల్‌గా ఉంది. సంకెళ్ల తో బార్స్ వెనుక కన్పిస్తున్నారు. అరవింద్‌స్వామి ఈచిత్రంలో బలమైన పాత్ర పోషిస్తున్నారని ఈ పోస్టర్‌ను చూస్తే తెలుస్తోంది. ఈ ఫెరోషియస్ లుక్ ఈ యాక్షన్ థ్రిల్లర్‌పై అంచనాలను పెంచేసింది. కృతిశెట్టి హీరోయిన్‌గా నటస్తోంది. ప్రియమణి మరో పవర్‌ఫుల్ పాత్రలో కన్పించనున్నారు. ఈచిత్రంలో శరత్‌కుమార్, సంపత్‌రాజ్, ప్రేమ్‌జీ, వెన్నెల కిశోర్, ప్రేమి విశ్వనాథ్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు నాగచైతన్య కెరీర్‌లో అత్యంత ఖరీదైన చిత్రాల్లో కస్టరీ ఒకటి.. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ పతాకంపై శ్రీనివాస చిట్టూరి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు. ఈ ఏడాది మే 12న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# నేటి ట్రెండ్‌కు తగ్గట్టు 'ట్రెండింగ్'

మనం ఉదయం లేచింది మొదలు మనకు ఎక్కువుగా విన్పించే పదం ట్రెండింగన.. మన నిత్యజీవితంలో జరిగే ప్రతివిషయాన్ని ట్రెండ్ చేయాలని తపన పడే మనస్తత్వం మనలో ఉంటుంది. దీనిపై సెటైరికల్‌గా చేసిన పాటే 'ట్రెండింగ్'.. ఈ పాటకు సంగీత దర్శకుడు రఘు కుంచె సంగీతం, లిరిక్స్, కాన్సెప్ట్ అందించి పాడి నటించటం విశేషం.. ఈ పాటకు కెవికె దర్శకత్వం వహించారు. శ్రీనందన్ ఇన్‌ఫ్రా డెవలప్‌మెంట్ టి.విజయలక్ష్మి నిర్మించిన ఈపాటకు



హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో ఘనంగా విడుదల చేశారు. సీనియర్ హీరోయిన్ లయ, ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్‌పి పట్నాయక్, లిరిసిస్ట్ చంద్రబోస్, దర్శకుడు అనిల్ కన్నెగంటి, కరుణకుమార్, రైటర్ లక్ష్మీభూపాల్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. రఘు కుంచె మాట్లాడుతూ, ఈపాటలో ఎక్కువగా ఫన్‌ఎలిమెంట్ ఉంటుందన్నారు. ప్రపంచంలోని ఎన్నో విషయాలు మనం రోజూ చూస్తుంటామని, అందులో కొన్ని ట్రెండ్ అవుతాయన్నారు. కొన్నింటికి మాత్రం ట్రెండింగ్ అని పేరు పెట్టి దీన్ని ఎలా వైరల్ చేయాలని ప్రతిరోజు తపన పడుతుంటామన్నారు. అలాగే రోజు మనకు విన్పించే ట్రెండింగ్ అనే మాట ..ఇవన్నీచూసి తర్వాత ఇపుడున్న ట్రెండ్‌పై ఒక సాంగ్ చేస్తే ఎలా ఉంటుందనే ఆలోచన రావటంతో ఈ పాటకు లిరిక్స్ రాయటం జరిగిందని వివరించారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్ తదితరులు మాట్లాడారు.

# రైటర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలుగు టెలివిజన్

తెలుగు టెలివిజన్ కోసం గతంలోనూ ప్రస్తుతం రాస్తున్న రచయితలందరూ వారి సంక్షేమం కోసం ఏర్పాటు చేసుకున్నదే ది రైటర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలుగు టెలివిజన్ (వాట్).. ప్రఖ్యాత సినీ, టివి రచయిత డాక్టర్ సాయిమాధవ్ బుర్రా హైదరాబాద్ పుప్పాలగూడలోని తన కార్యాలయాన్ని వాట్‌కు ఉచితంగా అందించారు. శుక్రవారం కార్యాలయాన్ని మెగా నిర్మాత,




రచయిత, నటుడు నాగబాబు ప్రారంభించారు. ఇందులో ఆయన సభ్వత్యం కూడ తీసుకున్నారు. ఈసందర్భంగా నాగబాబు మాట్లాడారు. రచయితలకు ఆరోగ్యబీమా పథకం అమలుచేద్దామని దానికి తోడ్పాటు నిస్తానని అన్నారు.. వందమందికి పైగా ఉన్న ఈ అసోసియేషన్‌లో అందరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు. పెద్దల ఆధ్వర్యంలో ప్రభుత్వ పెద్దలను కలిసి వారి ఆశీస్సులు తీసుకుంటామని అసోసియేషన్ ప్రధాన కార్యదరనఇశ జి.శశాంక, అధ్యక్షుడు కొమ్మనాపల్లి గణపతి తెలిపారు. త్వరలో సీనియర్ రచయితలను కూడ కలిస సభ్వత్యం తీసుకుని, వృద్ధ రచయితలకు అండగా ఉండాలని, ప్రస్తుతం టివిలకు రాస్తున్న అందరినీ ఏకతాటిపై తీసుకువచ్చి వారి సమస్యల పరిష్కారానికి కార్యాచరణ చేస్తామని ఫౌండర్ ప్రెసిడెంట్ ఉషారాణి, అడ్వయిజర్ రవికొలికపూడి, కార్యవర్గం సభ్యులు అంజన్, ప్రభు, వెంకటేష్ బాబు, మహేంద్రవర్మ, ఫణికుమార్, రామారావు తెలిపారు.

# మేఘాలయ సిఎంగా రెండోసారి కాన్రాడ్ సంగ్మా



## గవర్నర్‌ను కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తానన్న సంగ్మా

## 7న ప్రమాణస్వీకారం, హాజరు కానున్న ప్రధాని మోడీ

**షిల్లాంగ్, మార్చి 3:** మేఘాలయలో మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి కాన్రాడ్ సంగ్మా తెలిపారు. శుక్రవారం ఆయన ఆ రాష్ట్ర గవర్నర్ ఫాగు చౌహాన్‌ను కలిసి రాజీనామా సమర్పించారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన బలం ఉన్నదని గవర్నర్‌కు తెలిపారు. గవర్నర్‌ను కలిసిన అనంతరం ఈ నెల 7న ఉదయం 11 గంటలకు ప్రమాణ స్వీకారం ఉంటుందని సంగ్మా వెల్లడించారు. ప్రధాని కూడా ఆ కార్యక్రమానికి హాజరవుతారని సంగ్మా తెలిపారు. గురువారం వెల్లడైన ఫలితాల్లో సంగ్మా నేతృత్వంలోని నేషనల్ పీపుల్స్ పార్టీ(ఎన్‌పిపి)కి 26 సీట్లు వచ్చాయి. మొత్తం 60 స్థానాలున్న అసెంబ్లీలో ప్రభుత్వ ఏర్పాటుకు 31 స్థానాల బలం ఉండాలి. అయితే, ఓ అభ్యర్థి మరణంతో ఓ స్థానానికి ఎన్నిక వాయిదా పడింది. దాంతో, 59 స్థానాలకు మాత్రమే ఎన్నికలు జరిగాయి. తనకు 32మంది ఎమ్మెల్యేల మద్దతు ఉన్నదని సంగ్మా తెలిపారు. తనకు 2 స్థానాలున్న బిజెపితోపాటు ఇద్దరు ఇండిపెండెంట్ సభ్యులు, ఇద్దరు హెచ్‌ఎస్‌పిడిపి సభ్యులు కూడా మద్దతు ఇస్తున్నట్లు సంగ్మా తెలిపారు. 2018 ఎన్నికల్లో బిజెపితో కూటమి ద్వారానే సంగ్మా విజయం సాధించారు. ఈసారి ఈ రెండు పార్టీల మధ్య ఎన్నికల ముందు విభేదాలు తలెత్తడంతో ఒంటరిగా బరిలోకి దిగాయి.

అయితే, సంగ్మా పార్టీకి గత ఎన్నికలకన్నా ఏడు సీట్లు అధికంగానే వచ్చాయి. గత ఎన్నికల్లో మరో మిత్రపక్షంగా ఉన్న యుడిపికి ఈసారి 11 సీట్లు వచ్చాయి. ఈసారి కూడా ఈ పార్టీ సంగ్మా ప్రభుత్వంలో భాగస్వామి అవుతుందా..? లేదా..? అన్నది ఇంకా స్పష్టం కాలేదు. మరోవైపు టిఎంసి, కాంగ్రెస్ కూడా చెరో ఐదు స్థానాల్లో గెలిచాయి.

# మళ్లీ గరిట తిప్పిన బిల్‌గేట్స్



**న్యూఢిల్లీ, మార్చి 3:** టెక్ దిగ్గజం, మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ మరోసారి చెఫ్‌గా మారారు. భారత్‌లో పర్యటిస్తున్న ఆయన, కేంద్ర మంత్రి స్మృతి ఇరానీతో కలిసి గరిట తిప్పారు. గతంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన సలహా మేరకు, ఈ సారి తృణధాన్యాలతో వంటకం చేసి దాన్ని రుచిచూశారు. గేట్స్ ఫౌండేషన్ ఇండియా ట్రస్టీ, సహ చైర్మన్ అయిన బిల్ గేట్స్, భారత్‌లో జరుగుతున్న 'పోషణతో సాధికారత' ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి స్మృతి ఇరానీతో కలిసి 'క్ష అన్న (తృణధాన్యాలు) కిచిడీ' తయారు చేశారు. ఆ కిచిడీని రుచి చూసిన బిల్‌గేట్స్, దాన్ని కొంతమంది చిన్నారులకు స్వయంగా తినిపించారు. ఈ విడియో, ఫోటోలను స్మృతి ఇరానీ తన ట్విట్టర్ ఖాతాలో పంచుకున్నారు. ప్రస్తుతం అవి సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. బిల్ గేట్స్‌తో కలిసి ప్రముఖ సెలబ్రిటీ చెఫ్ ఐటన్ బెర్నాత్ చేసిన ఓ కుకరీ విడియో వైరల్ అయిన విషయం విదితమే. అందులో గేట్స్, భారతీయ వంటకమైన రోటీని తయారుచేసి వంటలో తన నైపుణ్యాన్ని చాటుకున్నారు. ఆ విడియోను చూసిన ప్రధాని మోడీ గేట్స్‌పై ప్రశంసలు కురిపించారు. అంతేనా 'ఇప్పుడు భారత్‌లో మిల్లెట్స్ ట్రెండ్ నడుస్తోంది. అని ఆరోగ్యానికి ఎంతో మంచివి. తృణధాన్యాలతోనూ ఎన్నో వంటకాలు చేయొచ్చు. వాటిని కూడా ట్రై చేయండి' అంటూ సలహా ఇచ్చారు. ఇక జీ-20 సదస్సు నిమిత్తం బిల్ గేట్స్ ఇటీవల భారత్‌కు వచ్చారు. కొవిడ్ మహమ్మారి తర్వాత ఆయన మన దేశానికి రావడం ఇదే మొదటిసారి. పర్యటనలో భాగంగా ఆయన ప్రముఖ పారిశ్రామికవేత్తలు రతన్ టాటా, ఆనంద్ మహీంద్రా, క్రికెట్ దిగ్గజం సచిన్ తెండూల్కర్‌ను కలిశారు.

# ఎమ్మెల్యే తనయుడి తీగలాగితే..నోట్ల గుట్టలు



**బెంగళూరు, మార్చి 3:** ముడి వస్తువుల కొనుగోలుకు టెండరు ఇప్పిస్తానంటూ ఒక గుత్తేదారు నుంచి రూ.40 లక్షలు లంచం తీసుకుంటూ అడ్డంగా దొరికిపోయాడు ఓ ఎమ్మెల్యే తనయుడు. ఇప్పుడు అతడి ఇంట్లో సోదాలు చేపట్టిన అధికారులు భారీ సొమ్మును గుర్తించారు. సుమారు రూ.6 కోట్ల నోట్ల గుట్టలను గుర్తించినట్లు శుక్రవారం వెల్లడించారు. కర్ణాటకలోని దావణగెరె జిల్లా చెన్నగిరి శాసనసభ్యుడు మాడాళు విరూపాక్షప్ప తనయుడు ప్రశాంత్. ముడివస్తువుల కొనుగోలుకు టెండరు ఇప్పిస్తానంటూ ఒక గుత్తేదారు నుంచి రూ.40 లక్షలు లంచం తీసుకుంటూ గురువారం రాత్రి లోకాయుక్త అధికారులకు దొరికిపోయిన విషయం విదితమే. బెంగళూరు జలమండలిలో చీఫ్ అకౌంటెంట్‌గా పనిచేస్తున్న ప్రశాంత్, ఈ టెండరు విషయంలో రూ.80 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారనేది ప్రధాన ఆరోపణ. లంచం ఇవ్వడం ఇష్టం లేని బాధితుడు లోకాయుక్త అధికారులకు ఉప్పందించడంతో వారు ప్రశాంత్ కార్యాలయంపై ఆకస్మిక దాడి చేశారు. ఇక్కడ లంచం డబ్బులు స్వాధీనం చేసుకున్న అధికారులు అతడి నివాసానికి వెళ్లి సోదాలు నిర్వహించారు. మైసూర్ శాండల్ సబ్బును తయారు చేసే ప్రభుత్వ ఆధీనంలోని కర్ణాటక సోప్స్ అండ్ డిటర్జెంట్స్ లిమిటెడ్‌కు విరూపాక్షప్ప చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. గురువారం ప్రశాంత్‌ను అధికారులు ఈ కేఎస్‌డిఎల్ కార్యాలయంలోనే అరెస్టు చేశారు. మూడు బ్యాగుల్లో రూ.1.7 కోట్లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. తాజాగా ఆయన ఇంట్లో రూ.6 కోట్లు గుర్తించినట్లు చెప్పారు. కర్ణాటకలో బిజెపి అధికారంలో ఉంది. త్వరలో అక్కడ ఎన్నికలు జరుగనున్నాయి. ఇప్పటికే సిఎంతో సహా అక్కడి నేతలపై తీవ్ర అవినీతి ఆరోపణలు వస్తున్నాయి. ఈ క్రమంలో తాజా ఘటన బిజెపిని ఇరకాటంలో పడేసేదే.

# వేల కిలోమీటర్ల దూరంలోని ఇరాక్, అఫ్ఘానిస్థాన్‌లపై దాడులు జరిపిన అమెరికాను ప్రశ్నించరేం?

## రష్యా విదేశాంగమంత్రి సెర్గీలావ్రోవ్

**న్యూఢిల్లీ, మార్చి 3:** ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న సమస్యలకు అమెరికా, దాని మిత్ర దేశాలే కారణమని రష్యా విదేశాంగమంత్రి సెర్గీ లావ్రోవ్ విమర్శించారు. ఉక్రెయిన్‌పై తాము జరుపుతోన్న సైనిక చర్యను ఎవరూ తప్పు పట్టేందుకు వీల్లేదని ఆయన స్పష్టం చేశారు. యుద్ధానికి ముందు ఉక్రెయిన్‌కు పాశ్చాత్య దేశాలు ఆయుధాలు అందించాయని ఆయన అన్నారు. ఢిల్లీలో శుక్రవారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. అమెరికా చేసిన యుద్ధాల గురించి మాట్లాడరేమని ఆయన ప్రశ్నించారు.' తమ దేశం నుంచి వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇరాక్, అఫ్ఘానిస్థాన్, యుగోస్లావియా, సిరియాపై అమెరికా జరిపిన దాడులపై ఎందుకు నిశ్శబ్దంగా ఉన్నారు..? తమ దేశ ప్రయోజనాలకు ముప్పని ప్రకటిస్తూ అమెరికా యుద్ధాల్లో పాల్గొన్నది. వారినెందుకు ఈ విషయంలో ప్రశ్నించరు..? ఇరాక్‌లో అమెరికా చేపట్టిన చర్యలను ఉక్రెయిన్‌పై రష్యా చేస్తున్నదానితో పోల్చకూడదు. స్వతంత్ర దేశంపై అమెరికా రాత్రికిరాత్రే దాడికి దిగింది. కానీ, మేం 10 సంవత్సరాలుగా హెచ్చరికలు చేశాం. వారు చేస్తోన్న చర్యలు తగవని తెలిపాం. ఇవన్నీ ఎక్కడో సముద్రంలో కాదు. శతాబ్దాలుగా రష్యన్లు నివసిస్తున్న సరిహద్దుల్లో జరిగాయ్ఞి అని లావ్రోవ్ అన్నారు. అలాగే అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, జర్మనీ ఛాన్సలర్ ఒలాఫ్ షోల్జ్, నాటో చీఫ్..రష్యాను వ్యూహాత్మకంగా యుద్ధ క్షేత్రంలో ఓడించాలని చూస్తున్నారని లావ్రోవ్ విమర్శించారు. చర్చలకు ముందుకు రావడంలేదన్న విమర్శలనూ లావ్రోవ్ తిప్పికొట్టారు. గతేడాది సెప్టెంబర్‌లో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ..రష్యాకు పుతిన్ అధ్యక్షుడిగా ఉన్నంతకాలం చర్చలు జరపబోమని అన్న విషయాన్ని లావ్రోవ్ గుర్తు చేశారు. చర్చల విషయంలో ప్రశ్నించాల్సింది తమని కాదని, జెలెన్‌స్కీనని ఆయన ఎదురు దాడి చేశారు. అమెరికా విదేశాంగమంత్రి ఆంటోనీ బ్లింకెన్‌తో లావ్రోవ్ 10 నిమిషాలపాటు భేటీ అయ్యారు. ఉక్రెయిన్‌పై రష్యా దాడి మొదలైన తర్వాత వారిద్దరు సమావేశం కావడం ఇదే మొదటిసారి. దురాక్రమణకు ముగింపు పలకాలని, న్యూస్టార్ట్ ఒప్పందంలోకి తిరిగి రావాలని బ్లింకెన్..లావ్రోవ్‌కు సూచించారు. వీరిద్దరూ చివరిగా 2022 జనవరిలో జెనీవాలో సమావేశమయ్యారు. స్టార్ట్ అంటే వ్యూహాత్మక ఆయుధాల తగ్గింపు ఒప్పందమని అర్థం. ఫిబ్రవరి 20న అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ఉక్రెయిన్‌కు వెళ్లి జెలెన్‌స్కీకి సంఘీభావం తెలపడం పట్ల రష్యా ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ తర్వాత న్యూస్టార్ట్ నుంచి వైదొలుగుతున్నట్లు రష్యా ప్రకటించింది.



# నాపై గూఢచర్యానికి కేంద్రం పెగాసస్ వాడింది: రాహుల్

## కేంబ్రిడ్జ్ యూనివర్సిటీలో ఆరోపణలు



**కేంబ్రిడ్జ్, మార్చి 3:** లండన్‌లోని కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ వేదికగా భారత ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ. భారత ప్రజాస్వామ్య మూల స్వరూపం ప్రమాదంలో పడిందని ధ్వజమెత్తారు. తనపై నిఘా పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం పెగాసస్ ఉపయోగించిందని దుయ్యబట్టారు. లండన్ పర్యటనలో ఉన్న రాహుల్ శుక్రవారం కేంబ్రిడ్జ్ యూనివర్సిటీలో ఎంబిఎ విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.ప్రభుత్వం పెగాసస్ స్పైవేర్‌ను ఉపయోగించి తనపై గూఢచర్యం చేస్తుందని ఆయన ఆరోపించారు. '21వ శతాబ్దంలో లెర్నింగ్ టు లిజన్' అనే అంశంపై మాట్లాడిన ఆయన, నరేంద్రమోడీ సర్కారుపై ఘాటు వ్యాఖ్యలు చేశారు.' నా ఫోన్లోకి పెగాసస్ జొప్పించారు. చాలా మంది రాజకీయ నాయకుల ఫోన్లపైనా ఇలాగే నిఘా పెట్టారు. దీనిపై కొందరు ఇంటెలిజెన్స్ అధికారులు నాకు కాల్ చేసి, మీరు ఫోన్లో మాట్లాడేప్పుడు కాస్త అప్రమత్తంగా ఉండండి. మీ మాటలను రికార్డ్ చేస్తున్నాం అని హెచ్చరించారు. గత కొన్నేళ్లుగా మేం ఇలాంటి ఒత్తిడిని ఎదుర్కొంటున్నాం. ఇక ప్రతిపక్షాలపైన కేసులు సరేసరి. క్రిమినల్ చట్టాల పరిధిలోకి రాని ఎన్నో అంశాల ఆధారంగా నాపైనా కేసులు పెడుతున్నారు' అని మోడీ ప్రభుత్వంపై రాహుల్ మండిపడ్డారు. భారత ప్రజాస్వామ్యం ఒత్తిడిలో ఉందని, దానిపై దాడి జరుగుతోందని అందరికీ తెలుసు. ప్రజాస్వామ్యానికి మూలస్తంభాల్లాంటి పార్లమెంట్, స్వేచ్ఛాయుత మీడియా, న్యాయవ్యవస్థ వంటి వాటిని నిర్బంధిస్తున్నారు. దీంతో ప్రజాస్వామ్య మూల స్వరూపం ప్రమాదంలో పడుతోంది' అని రాహుల్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సమీపంలో పోలీసులు తనను అరెస్టు చేసినప్పటి ఓ ఫోటోను ప్రదర్శించిన రాహుల్, కేంద్రంపై ధ్వజమెత్తారు. 'పార్లమెంట్ హౌజ్ ముందు ప్రతిపక్ష నేతలంతా నిలబడి ఏదో ఒక విషయంపై చర్చించి నందుకు వారందరినీ తీసుకెళ్లి జైల్లో పెట్టారు. ఇటువంటి ఘటనలు తరచూ జరుగుతున్నాయి. కొన్ని హింసాత్మకంగా మారుతున్నాయి కూడా' అని రాహుల్ దుయ్యబట్టారు. వారం రోజుల పర్యటన నిమిత్తం రాహుల్ ఇటీవల లండన్ వెళ్లారు. కేంబ్రిడ్జ్ యూనివర్శిటీలో ఆయన బిగ్ డేటా, భారత్-చైనా సంబంధాలపైనా ప్రసంగాలు చేయనున్నారు. వారాంతంలో ప్రవాస భారతీయుల సదస్సులో పాల్గొని ప్రసంగించనున్నారు.

# వేర్వేరు మతాల ప్రేమికులను లవ్‌జిహాద్‌గా చూడలేం బాంబే హైకోర్టు

**ముంబై, మార్చి 3:** ప్రేమలో ఉన్న ఇద్దరు యువతీయువకులు వేర్వేరు మతాలకు చెందినవారన్న ఒకే ఒక్క కారణంతో దానిని 'లవ్ జిహాద్'గా పరిగణించలేమని బాంబే హైకోర్టు ఔరంగాబాద్ బెంచ్ స్పష్టం చేసింది. ముస్లిం యువతి, ఆమె కుటుంబసభ్యులకు బెయిల్ మంజూరు చేసింది. వారికి బెయిల్ నిరాకరిస్తూ ఫిబ్రవరి 26న స్థానిక కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను జస్టిస్ విభా కన్కవాడి, జస్టిస్ అభయన వాఘ్వాసేలతో కూడిన డివిజన్ బెంచ్ రద్దు చేసింది. మాజీ ప్రేయసి, ఆమె కుటుంబసభ్యులు యువకుడిని ఇస్లాంలోకి మారమన్నారని, సున్తీ చేయించుకోమన్నారని యువకుడి తరపు న్యాయవాది ఆరోపించాడు. కాబట్టి యువతి, ఆమె కుటుంబ సభ్యులు పెట్టుకున్న ముందస్తు బెయిలు దరఖాస్తును తిరస్కరించాలని అభ్యర్థించారు. అంతేకాకుండా, దీనిని 'లవ్ జిహాద్' కేసుగా అభివర్ణించారు. అయితే ఆయన వాదనను కోర్టు కొట్టివేసింది. ఎఫ్ఐఆర్ ప్రకారం, యువకుడు ఆమెతో రిలేషన్‌షిప్‌లో ఉన్నాడని, ఆ తర్వాత పలు అవకాశాలు వచ్చినప్పటికీ ఆమెతో అతడు తెగదెంపులు చేసుకోలేదని కోర్టు ఎత్తివేసింది. ఇప్పుడు దీనికి లవ్ జిహాద్ రంగ పులిమే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రేమను అంగీకరించినప్పుడు అతడు ఇరుక్కుపోయే అవకాశాలు తక్కువగా ఉంటాయని వ్యాఖ్యానించింది. యువతీ యువకులు ఇద్దరూ మార్చి 2018 నుంచి రిలేషన్‌షిప్‌లో ఉన్నారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన యువకుడు ఆ విషయాన్ని ఆమెతో ఎప్పుడూ పంచుకోలేదు. ఇస్లాంలోకి మారి తనను పెళ్లి చేసుకోవాలంటూ యువకుడిని ఆమె బలవంతం చేసినప్పుడు మాత్రమే అతడు తన కులాన్ని బయటపెట్టాడు. అయినప్పటికీ అమ్మాయి తల్లిదండ్రులు అతడిని వ్యతిరేకించలేదు సరికదా ఆమెను కూడా ఒప్పించారు. అయితే ఆ తర్వాత ఇద్దరి మధ్య చెడడంతో కేసులు పెట్టుకోవడం వరకు వెళ్లింది. యువతి, ఆమె కుటుంబసభ్యులకు బెయిల్ మంజూరు చేసిన కోర్టు, దర్యాప్తు దాదాపు ముగిసింది, కాబట్టి కస్టడీ అవసరం లేదని తేల్చి చెప్పింది.

# పాక్ నెత్తిన మరో టైంబాంబ్!



**ఇస్లామాబాద్, మార్చి 3:** ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులతో అతలాకుతలమవుతున్న పాక్‌కి మరో భారీ షాక్ తగిలే అవకాశాలున్నాయి. దాదాపు 18 బిలియన్ డాలర్లను జరిమానా రూపంలో ఇరాన్‌కు చెల్లించాల్సి రావచ్చు. ఓ గ్యాస్ పైప్‌లైన్ నిర్మాణం సకాలంలో పూర్తిచేయకపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. ఇటీవల పాకిస్థాన్ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ నూర్ ఆలమ్ ఖాన్ ఓ సమావేశంలో ఈ విషయాన్ని చర్చించారు. గ్యాస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ సెస్సు రూపంలో సమీకరించిన 4 బిలియన్ డాలర్లను వినియోగించుకోని విషయాన్ని ప్రస్తావించారు. వాస్తవానికి ఈ నిధులను ఇరాన్ నుంచి పైప్‌లైన్‌ల ద్వారా గ్యాస్ దిగుమతి చేసుకోవడానికి మూడు మెగా ప్రాజెక్టులు నిర్మించేందుకు వినియోగించాల్సి ఉంది. కానీ ఆ ప్రాజెక్టులు నిలిచిపోవడంతో నిధులు నిరుపయోగంగా పడి ఉన్నాయి. అయితే ఈ పైప్‌లైన్ ప్రాజెక్టు కనుక పాకిస్థాన్ సకాలంలో పూర్తి చేయకపోతే ఇరాన్‌కు అపరాధ రుసుం చెల్లించాల్సి ఉంటుంది. మరోవైపు ఇరాన్‌పై ఆంక్షలు ఉన్నసమయంలో పైప్‌లైన్ నిర్మించి గ్యాస్ దిగుమతి చేసుకొంటే అమెరికా ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుందని పాక్ భయపడుతోంది. ఈ నేపథ్యంలో ప్రాజెక్టుకు అమెరికా మినహాయింపునిచ్చేలా ఒప్పించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఈ ప్రాజెక్టు పూర్తికాకపోతే ఇరాన్ దాదాపు 18 బిలియన్ డాలర్లు అంటే మన కరెన్సీలో దాదాపు రూ.1.4 లక్షల కోట్లు జరిమానా విధించే అవకాశం ఉందని పాక్ పెట్రోలియం శాఖ కార్యదర్శి వెల్లడించారు. ఈ నేపథ్యంలో తాము అమెరికా రాయబారితో చర్చించామని వెల్లడించారు. ప్రాజెక్టుకు అమెరికా మినహాయింపులు ఇవ్వని పక్షంలో ఇరాన్‌కు చెల్లించాల్సిన జరిమానా సొమ్మును అయినా ఇవ్వాలని కోరామన్నారు. తాజాగా పాక్ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ కూడా ఇదే రకంగా స్పందించారు. విదేశాంగ శాఖ అధికారులు అమెరికా రాయబారితో మాట్లాడి పరిస్థితి తీవ్రతను వివరించాలని సూచించారు. దీంతోపాటు పెట్రోలియం శాఖ ఇచ్చిన రెండు ఆప్షన్లను కూడా వివరించాలని సూచించారు. వాస్తవానికి ఈ గ్యాస్ ప్రాజెక్టుపై కొన్నేళ్ల క్రితమే ఇరాన్-పాకిస్థాన్ చర్చించాయి. భారత్ కూడా ఈ పైప్‌లైన్ ప్రాజెక్టులో భాగమైంది. కానీ ఆ తర్వాత వివిధ కారణాలతో ప్రాజెక్టు నుంచి వైదొలగింది. ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న పాకిస్థాన్ అప్పు కోసం విశ్వప్రయత్నాలు చేస్తోంది. రుణం ఇవ్వడానికి అంతర్జాతీయ ద్రవ్యనిధి విధించిన షరతులకు ఇటీవలే తలొగ్గింది. రుణ వడ్డీ రేటును 17శాతం నుంచి 19శాతం పెంచడానికి అంగీకరించింది. దీంతో 6.5 బిలియన్ డాలర్ల ఉద్దీపన ప్యాకేజీ నుంచి 1.1 బిలియన్ డాలర్ల అత్యవసర రుణం మంజూరుకు మార్గం సుగమమైంది. ఇలాంటి సమయంలో ఇరాన్‌కు ఏకంగా 18 బిలియన్ డాలర్లు చెల్లించాల్సి వస్తే, పరిస్థితి మరింత దారుణంగా తయారవుతుంది.


# ప్రపంచ నేతల్లోనే మోడీ అత్యంత ప్రియమైన వ్యక్తి: ఇటలీ పిఎం



**న్యూఢిల్లీ, మార్చి 3:** భారత్ పర్యటనకు వచ్చిన ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ ప్రధాని మోడీపై ప్రశంసలు కురిపించారు. ఆయన ప్రపంచంలోనే అత్యంత ప్రియమైన నేత అని కొనియాడారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజామోదం పొందిన మోడీ,ం ప్రపంచ నేతల్లోనే అత్యంత ప్రియమైన వ్యక్తి' అని వ్యాఖ్యానించారు. డిప్యూటీ ప్రధానీ, విదేశాంగ మంత్రి, ఇతర బృందంతో కలిసి ఇటలీ ప్రధాని భారత్‌కు వచ్చారు.

మోడీతో జరిపిన ద్వైపాక్షిక చర్చల అనంతరం మీడియాతో మాట్లాడుతూ పై వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలోనే ఆయన కీలక నేత అని నిరూపణ అయిందని, అందుకు ఆయనకు అభినందనలన్నారు.

# మంటల్లో చిక్కుకున్న 42 అంతస్తుల భవనం



## ఒక్కసారిగా వీధుల్లో నిప్పుల వర్షం

**హాంకాంగ్, మార్చి 3:** ఓ భారీ ఆకాశహర్మం మంటల్లో చిక్కుకుంది. దీంతో ఒక్కసారిగా వీధుల్లోకి నిప్పుల వర్షం కురిసింది. ఈ ఘటన హాంకాంగ్‌లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే, హాంకాంగ్‌లోని సిమ్ సా సుయ్‌లో 42 అంతస్తుల భారీ ఆకాశహర్మంలో గురువారం అర్ధరాత్రి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో నిర్మాణం లోపల ఏవో పెద్ద పెద్దగా పేలుళ్ల శబ్దాలతో అగ్నికీలలు ఉవ్వెత్తున ఎగిసిపడ్డాయి. దీంతో వెంటనే రంగంలో దిగిన అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసేందుకు యత్నించగా, వీధుల్లో కుప్పలు కుప్పలుగా కాలిపోతున్న చెత్తచెదారం ఏదో ఎర్రటి నిప్పుల వర్షం మాదిరి కనిపించాయి. ఈ ఘటన ముందు ఇద్దరు అగంతకులు ఇదే భవనంలోని క్వీన్ ఎలిజబెత్ ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చినట్లు స్థానిక స్థలం 1967లో హాంకాంగ్ గవర్నర్ డేవిడ్ ట్రెంచ్ చేత ప్రారంభించబడిన మెరైనర్స్ అనే ఓ క్లబ్ ఉండేది. అయితే ఈ పాత భవనం 2018లో కూల్చివేసి దాని స్థానంలో ఈ 42 అంతస్తుల కింప్టన్ హోటల్‌ని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఇది మంటల్లో పూర్తిగా దెబ్బతింది. దీన్ని సుమారు మూడు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించినట్లు సమాచారం. ఇందులో సుమారు 500కిపైగా గదులు ఉంటాయని అంచనా.

# ఒక్కరోజులో కరోనా కేసులు 283


## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,87,162

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చ్3:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 283కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,87,162కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,53,865 మంది కోలుకోగా 2525 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,772కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,37,710కి చేరగా,79,89,065 మంది వరకు కోలుకున్నారు.1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,30,896కి చేరింది.అందులో 67,57,938మంది కోలుకున్నారు.71,587మంది మరణించారు.

కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,73,966కి చేరింది.అందులో 40,33,338 మంది కోలుకున్నారు.40,311మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,921కి చేరింది.అందులో 35,56,764 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# 2035 నాటికి ప్రపంచ జనాభాలో సగానికిపైగా ఊబకాయం సమస్య : వరల్డ్ ఒబెసిటీ ఫెడరేషన్

న్యూఢిల్లీ, మార్చి 3 : తగిన జాగ్రత్తలు తీసుకోకుంటే 2035 వరకెల్లా ప్రపంచ జనాభాలో సగానికిపైగా(51 శాతం) ఊబకాయం, అధిక బరువుతో బాధపడ్తారని వరల్డ్ ఒబెసిటీ ఫెడరేషన్ (డబ్ల్యూఎఫ్) హెచ్చరించింది. మరో 12 యేళ్లలో ప్రపంచంలోని 400 కోట్లకుపైగా ఈ సమస్యతో బాధపడ్తారని తాజా నివేదిక పేర్కొన్నది. ప్రస్తుతం ప్రపంచంలోని 38 శాతానికిపైగా జనాభా ఈ సమస్యతో బాధపడుతున్నారని లెక్కలు వేసింది. ఆఫ్రికా, ఆసియాలోని తక్కువ, మధ్య ఆదాయ దేశాల్లో ఈ సమస్య భారీగా పెరుగుతోందని తెలిపింది. ముఖ్యంగా బాలబాలికల్లో సమస్య అధికమవుతోందని నివేదిక పేర్కొన్నది. 'బాలబాలికల్లో ఊబకాయం రేట్లు 2002తో పోలిస్తే 2035నాటికి రెట్టింపు అవుతాయి. ఈ సమస్య వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై యేటా 4 ట్రిలియన్ డాలర్లకుపైగా భారం పడుతుంది. ఇది ప్రపంచ జిడిపిలో దాదాపు 3 శాతానికి సమానం. ఈ సమస్య ఎక్కువగా నమోదవుతున్నదని అంచనా వేసిన 10 దేశాల్లో తొమ్మిది..ఆఫ్రికా, ఆసియాలోని తక్కువ లేదా మధ్య ఆదాయ దేశాల్లే అని డబ్ల్యూఎఫ్ నివేదిక పేర్కొంది. బాడీమాస్ ఇండెక్స్(బిఎంఐ) ఆధారంగా ఈ నివేదికను రూపొందించినట్లు డబ్ల్యూఎఫ్ తెలిపింది. శారీరక శ్రమ తగ్గడం, ఆహార సరఫరా విధానాల్లో లోపాల వల్ల ప్రాసెస్ చేసిన ఆహారాన్ని అతిగా తీసుకోవడం, సరైన ఆరోగ్య విద్యలేని కారణంగా బరువును నియంత్రించుకోవడంలో వైఫల్యం..ఈ సమస్యకు కారణమవుతున్నాయని నివదేకలో పేర్కొన్నారు. ఊబకాయంపై ప్రపంచ దేశాలు ఇప్పుడే మేల్కొని, తగిన చర్యలు చేపట్టాలని, లేదంటే భవిష్యత్‌లో తీవ్ర పరిణామాల్ని ఎదుర్కోవాల్సి ఉంటుందని డబ్ల్యూఎఫ్ అధ్యక్షుడు ప్రొఫెసర్ లూయిస్ బౌర్ తెలిపారు. మార్చి 4ను 'వరల్డ్ ఒబెసిటీ డ్గేగా పాటిస్తారు. ఈ సందర్భంగా ఊబకాయం సమస్య రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రచారం నిర్వహిస్తారు.



# స్విస్ మహిళ పట్ల అసభ్య ప్రవర్తన రైల్వే కానిస్టేబుల్ అరెస్ట్

**లక్నో, మార్చి 3 :** స్విట్జర్లాండ్‌కు చెందిన ఓ మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన రైల్వే కానిస్టేబుల్‌ను ఉత్తర్‌ప్రదేశ్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఢిల్లీ నుంచి లఖ్నో వెళ్తున్న తేజస్ ఎక్స్‌ప్రెస్ రైలులో ఈ ఘటన జరిగింది. జితేంద్రసింగ్ అనే ఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్ స్విస్ మహిళను లైంగికంగా వేధించడమే గాక, ఆమెపై భౌతిక దాడికి యత్నించాడు. పక్కనే ఆమె కాబోయే భర్త ఉన్నా పట్టించు కోలేదు. బాధితురాలు ఫిర్యాదు చేయడంతో.. కాన్పూర్‌లో రైల్వే కానిస్టేబుల్‌ను పోలీసులు అదుపు లోకి తీసుకున్నారు. గత యేడాదిన్నరగా జితేంద్రసింగ్ యూపి ఫిరోజాబాద్‌లోని ఆర్‌పిఎఫ్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. ప్రయాణీకుల రక్షణ కోసం రైల్వేశాఖలో ప్రత్యేక పోలీస్ విభాగాన్ని ఏర్పాటు చేశారు. రక్షణ కల్పించాల్సిన వ్యక్తే ఇలా ఓ విదేశీ మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించడం పట్ల ప్రయాణీకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# స్వరాజ్యానికి అర్ధం చెప్పే విధంగా ప్రభుత్వపాలన

**విజయవాడ.మార్చి3,ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామ స్వరాజ్యానికి అర్ధం చెప్పే విధంగా తమ ప్రభుత్వ పాలనను అందిస్తుందని ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ జగన్ అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రగతిలో విప్లవాత్మక మార్పు తీసుకుని రావాలన్నది తమ ఉద్దేశం అనా న్నరు.అవినీతిలేని, పారదర్శకత ఉన్న ఓ గొప్ప వ్యవస్థను సృష్టించామన్నారు.అర్హులైన అందరికి సంతృప్త స్థాయిలో ప్రభుత్వ పథకాలు,సేవలు అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి పనులపై సీఎం జగన్ పూర్తి స్ధాయి అధికారులనుంచి తాజా అప్డేట్స్ తీసుకుంటారు.ఆయన ఇందుకు సంబంధించి సమాచార నివేదికలను తెప్పించుకుని తదనుగుణంగా మార్గ దర్శనం చేసారు. రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ అందించిన సమా చారాన్ని అనుసరించి సీఎం జగన్ అధికారులకు సంక్షేమంపై ఎప్పటికప్పుడు పనులు పురోగతిని గమనించి, ప్రగతి నివేదికలను పరిశీలిచి అధికారులకు ఆదేశాలు జారీ చేస్తారు,ఈ సందర భంగా అధికారులు క్షేత్ర స్ధాయి సచివాలయ సిబ్బంది అందిస్తున్న సహకారం ఇప్పటి వరకు పరిపాలన కాలం ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు.రాష్ట్రంలో ఎవ్వరికి అన్యాయం జరుగకూడదనే ఉద్దేశంతో సోషల్ ఆడిట్‌నే ఏర్పాటు చేసామన్నారు.ఏ సంక్షేమ పథకంమైనా ఆ పరిధిలోకి వచ్చే లబ్దిదారుల జాబితాను గ్రామ సచివాలయాల్లో ప్రదర్శిస్తున్నామన్నారు.తద్వారా సామాజిక తనిఖీకి అవకాశం కల్పిసు న్నామన్నారు.అర్హత ఉండి ఈ సంక్షేమపథకం ప్రయోజనం లభించలేదనే వారు లేకుండా ఈ ప్రక్రియ ద్వారా అవకాశం కల్పిస్తున్నామన్నారు.ప్రతి నెలా ఒకటవ తారీఖున అన్ని రకాల పెన్షను కానుకలు ఇంటి వద్దకే అందిస్తున్నామన్నారు.ఎన్నికల ప్రణాళిక(మేనిఫెస్టో)లో వాగ్దానాలన్నింటిని దాదాపు ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రాగలిగామన్నారు.మేనిఫెసో ను తాము బైబిల్,ఖురాన్,గీతగా గౌరవిస్తామన్నారు. కరోనా విపత్తును సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు గ్రామ వాలంటీర్లు.ఆశా వర్కర్లు,ఎఎన్ఎంలు చేసిన కృషి గొప ్పదన్నారు.ఇంటింటి సర్వే చేసి మందులు ఇచ్చే కార్యక్రమం జరుగుతుందన్నారు.మహిళల భద్రత కోసం దిశ చట్టాన్ని తీసుకొచ్చామన్నారు.18 దిశ పోలీసు స్టేషన్లును ఏర్పాటు చేసామన్నారు.ప్రతి దిశ పోలీసు స్టేషన్ పరిధిలోను అత్యధికంగా మహిళా పోలీసు ఉదో ్యగులనే ఏర్పాటు చేసామన్నారు.దిశ యాప్ ద్వారా ఎక్కడ మహిళలపై దాడులు,ఇబ ్బందులు కలిగినట్లు సమాచారం అందితే అక్కడికి పోలీసు సిబ్బంది చేరుకుని,నేరస్తులపై చర్యలు తీసుకుంటున్నారన్నారు.కేవలం 21రోజుల వ్యవధిలో దిశచట్టం కింద స్త్రీలకు వ్యతిరేకంగా జరిగే నేరాలను నియంత్రించేందుకు వీలుగా నిందితులపై చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ చట్టపరిధిలో కేసులను విచారించేందుకు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్లును ఏర్పాటు చేసామనా న్నరు.ఫోరెన్సిక్ ల్యాబ్‌లతో సహా నేర నిరూపణ సాంకేతికంశాలు అందుబాటులో ఉంచామన్నారు.81వేల మంది ,చేనేత కార్మికులకు రూ.24వేల చొప్పున ఆర్ధిక సాయం అందిస్తున్నామన్నారు.82లక్షలమంది విద్యార్ధులకు చేయూతగా 43లక్షల మంది తల్లులకు అమ్మఒడి పథకం వారి బ్యాంకు ఖాతాల్లో రూ.15వేలు చొప్పున జమచేసామన్నారు.విద్యా దీవెన కార్యక్రమం కింద రూ.నాలుగువేల కోట్ల మొత్తాన్ని ఫీజు రీఎంబర్సుమెంటుగా జమచేసా

### - ఇంటింటికి వెళ్తున్నాం, సంక్షేమఫలాలు అందని వారిని గుర్తించి, అర్హత కల్పిస్తున్నాం
### - సామాజిక తారతమ్యాల నుంచి ప్రజలు బయటపడేందుకే సంక్షేమ కార్యక్రమాలు
### - అవినీతిలేని పారదర్శక వ్యవస్థ ప్రభుత్వ లక్ష్యం
### ముఖ్యమంత్రి వైఎస్ జగన్

మన్నారు.వాహనమిత్ర, రైతుభరోసా, పింఛను కానుక, సున్నావడ్డీ,లా నేస్తం, నేతన్న నేస్తం, మత్స్యకార భరోసా, అమ్మఒడి, ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా,వసతి దీవెన, విద్యాదీవెన,చోదుడు,కాపు నేస్తం,గోరుముద్ద,30లక్షల పట్టాలు,కంటివెలుగు,, పాఠశాలలు, అంగన్‌వాడీలు,ఆస్పత్రులలో ్లను "నాడు,నేడు" ఏ ప్రభుత్వ పథకాన్ని తీసుకున్నా పేదరికం నుంచి,సామాజిక తారతమా ్యల నుంచి బయటపడేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలన్నది తమ సంకల్పం అన్నారు.బీసీల కోసం శాశ్వత కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ చట్టం చేసామన్నారు,ఎస్సీ ,ఎస్టీలకు విడివిడిగా కమీషన్లు ఏర్పాటు,మాల,మాదిగ,రెల్లికులాలకు విడి,విడిగా కార్పోరేషన్లు ఏర్పాటు చేసామన్నారు.14నెలల్లో అమలు చేసినవి ఎన్ని అమలు కోసం క్యాలెండరు ఇచ్చేసి ప్రారంభానికి సిద్దంగా ఉన్న పథకాలు ఎన్ని అనేవి నిజాయితీగా లెక్క వేస్తే మొత్తం ఇచ్చిన హామీలు 129అన్నారు.వాటిలో83 అమలు చేసామనా న్నరు.ప్రారంభాలకు తేదీలు ఖరారు చేసినవి 30 ఉన్నాయన్నారు.ఇంకా అమలు కావాల్సినవి 16 అన్నారు.మొత్తం 90శాతం వాగ్దానాలు అమలు చేసామన్నారు.మిగిలిన త్వరలో అమలు చేస్తామన్నారు. మద్యనిషేదాన్ని దశల వారి అమలు చేస్తామన్న వాగ్దానానికి అనుగుణంగా అనేక మార్పులు తీసుకుని వచ్చామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.రాష్ట్రంలో మద్యం అమ్మకాలు గణీయంగా తగ్గాయన్నారు.గతంలో ప్రైవేటు వ్యాపారులు మద్యం అమ్మకాలను ఉదయం మొదలకుని అర్ధరాత్రుళ్ళు దాటినా చేసే వారన్నారు.గ్రామాల్లో ఎక్కడబడితే అక్కడ మద్యం బెల్టు దుకాణాలు ఉండేవన్నారు.మనం అధికారంలోకి రాగానే వాటిని పూర్తి నిర్మూలించామన్నారు.ప్రైవేటు రంగంలో లిక్కరు విక్రయాలను నిలిపివేసామన్నారు.మద్యం దుకాణాలను ప్రభుత్వమే నేరుగా నిర్వహిస్తుందన్నారు.గతంలో మాదిరిగా బెల్టు దుకాణాలు లేకుండా చేయగలిగామన్నారు.మద్యం నియంత్రణ కోసం లిక్కరు ధరలు విపరీతంగా పెంచామన్నారు.గతంలో వారానికి అయిదుపసార్లు తాగేవాళ్ళు ఇప్పుడు రెండు సార్లే తాగుతున్నారన్నారు.రాష్ట్రంలో మద్యం శాతం అమ్మకాలు 24శాతం తగ్గాయన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్లమాధ్యమాన్ని ఈ విద్యాసంవత్సరం నుంచే ప్రవేశపెడతామన్నారు.బడుగు,బలహీన వర్గాల, సామాన ్య కుటుంబాల విద్యార్ధుల్లో నూతన విదా



పరిజ్ఞాన వృద్ధికి,.పోటీ పరీక్షలను తట్టుకునేందుకు వీలుగా ఈ పాఠశాలలో బోధన జరుగుతుందన్నారు.ఇంగ్లీషుల్యాబులు ఇతరంశాల ద్వారా విద్యార్ధుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ది చెందే విధంగా బోధన సాగుతుందన్నారు.కచి ్చతంగా తెలుగు పాఠ్యంశంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నా మన్నారు.ప్రజాభిప్రాయినికి అనుగుణంగా ఒక హక్కుగా ఇంగ్లీషు మాధ్యమ పాఠశాల ఏర్పాటు ఉంటుందన్నారు.మండలానికి ఒక తెలుగుమీడియం పాఠశాలను ఏర్పాటు చేస్తామన్నారు.ఎవ్వరైనా అక్కడ చదువుకునే వీలు ఉంటుందన్నారు.వారికి పాఠశాలకు వెళ్ళేందుకు ప్రభుత్వమే రవాణా సదుపాయం కల్పిస్తుందన్నారు.ప్రైవేటు పాఠశాలల్లో కచ్చితంగా తెలుగు పాఠ్యంశం ఉండే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు..పాఠశాలల్లో ఉన్న పరిస్థితులను "మనబడి,నాడు,నేడు"తో పూర్తిగా మార్చేస్తున్నామన్నారు.16వైద్యకళాశాలు,మూడు వైద్యవిశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.అయిదు వైద్యకళాశాలలు ఈ ఏడాది నుంచే అందుబాటులోకి వస్తున్నారు.వైద్య ఆరోగ్య వ్యవస్థలో ప్రత్యేక నిపుణత కలిగిన వైద్యులతో పాటు 50వేల వరకు వైద్యులు,నర్సులు ఇతర పారా వైద్యసిబ్బందిని నియమించగలిగామన్నారు.స్వాతంత్ర్య వచ్చి 75ఏళ్ళు అయిన కొద్దికాలంలోనే దాదాపు నాలుగు లక్షల ఉద్యోగాలు కల్పించామన్నారు.గ్రామ సచివాలయాల్లో 500ల పైగా కీలక సేవలు అందుతున్నాయన్నారు.ఇక్కడ అన్ని రంగాలకు చెందిన సేవలు అందించే విధంగా సచివాలయాల ఉద్యోగులను ఏర్పాటు చేసామన్నారు.ప్రతి 50 ఇళ్ళకు ఒక గ్రామ వాలంటీరును నియమించామన్నారు.ప్రతి చివరి లబ్దిదారుడికి న్యాయం జరిగే విధంగా విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు.ఇందులో భాగంగానే మన ప్రభుత్వం గడప,గడపకు కార్యక్రమం ద్వారా ఇంటింటికి ఎంఎల్ఎలు, మంత్రులు,ఇతర స్ధానిక సంస్ధల ప్రతినిధులను పంపి సంక్షేమ కార్యక్రమాల గురించి వివరిస్తున్నామన్నారు. సంబందిత ఫలితాలు అందని వారికి ఫలాలను కల్పిస్తున్నామన్నారు. ప్రజల మనోభావాలు ఎలా ఉన్నప్పటికి స్ధానిక సంస్ధల ప్రతినిధులు సమస్యలు పరిష్కరిస్తున్నారని తెలిపారు.

## గణపతి అనుగ్రహంతోనే లక్షమోదక లక్ష్మీగణపతి హవనము

### స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి



కాణిపాకం ఆలయంలో స్వరూపానంద్రేంద్ర సరస్వతి స్వామీజీ

**కాణిపాకం, మార్చి 3 ప్రభాతవార్త:** కాణిపాకం కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో అతి తక్కువ సమయంలో లక్ష మోదక లక్ష్మీ గణపతి హవనము కార్యక్రమం జరిపించడం ఆగణనాధుని అనుగ్రహమేనని విశాఖ శారదా పీఠాదీశులు శ్రీశ్రీశ్రీ స్వరూపా నంద్రేంద్ర సరస్వతి మహాస్వామి అన్నారు. లోక క్షేమం కోరుతూ దేశం సుభిక్షంగా వుండాలని రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా కాణిపాకం ఆలయంలో లక్షమోదక లక్ష్మీ గణపతి హవనమును ఈనెల 3 నుండి 5 వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. తమ పర్యవేక్షణలో జరుగుతున్న ఈకార్యక్రమంను శ్రీశారదా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపా నంద్రేంద్ర సరస్వతి మహాస్వామి, పీఠం ఉత్తరాధికారులు శ్రీశ్రీశ్రీ స్వాత్మానంద్రేంద్ర సరస్వతి స్వాములు శుక్రవారం ఉదయం జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈసందర్భంగా భక్తుల నుదేశించి అనుగ్రహ భాషణ చేశారు. ఈసందర్భంగా చిత్తూరు జిల్లాలో ప్రసిద్ధి గాంచిన కాణిపాకం ఆలయంలో మహా గణపతి అనుగ్రహం చేత లక్షమోదక లక్ష్మీగణపతి హవనము హోమం జరుగుతూవుందన్నారు. కాణిపాకం దేవస్థానంలో ఇలాంటి యాగం మొటమొదటి సారిగా జరుగుతోందన్నారు. కొత్తగా కట్టిన కట్టడాలు చాలా అద్భుతంగా నిర్మాణం జరిగిందని తెలిపారు. ఆగమ లోపం లేదు నిర్మాణం అత్యద్భుతంగా జరిగింది అనడానికి అతి తక్కువ సమయంలో లక్ష మోదక లక్ష్మీ గణపతి హవనము యజ్ఞం జరిపించడం ఆగణపతి అనుగ్రహమేనని స్వామీజీ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే, ఆలయ ఛైర్మన్, ఈఓ,పాలక మండలి మూడు రోజుల పాటు ఈయాగాన్ని తమ పర్యవేక్షణలో దిగ్విజయంగా జరగాలని కోరుకుంటున్నారని తెలిపారు. కావున రుషికేష్‌లో వున్న తాము ఆరోగ్యం సరిగా లేకపోయినా మూడు రోజులు స్వామి సన్నిధిలో జరుగుతున్న లక్ష మోదుక లక్ష్మీ గణపతి మహాయజ్ఞం దివ్యంగా జరగాలి బ్రహ్మోత్సవములు చాలా బాగా ప్రశాంతంగా దివ్యంగా చేసి ఈకాణిపాకం గణపతిని దర్శనం చేస్తే ఇంకా గొప్ప ఫలాలు వచ్చేటట్లుగా మీ మంత్ర శక్తిన వుపయోగించి ఈయాగం చేయాలని మనసారా కోరుతున్నట్లు స్వరూపా నంద్రేంద్ర సరస్వతి మహాస్వామి తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ఎంఎస్.బాబు, ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశు, ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

గణనాధుని సేవలో... కాణిపాకం దేవస్థానంలో ఈనెల 3 నుండి 5 వరకు ప్రతిష్టాత్మకంగా జరుగనున్న లక్షమోదక లక్ష్మీ గణపతి హవనము మహాయజ్ఞం కార్యక్రమం నిర్వహణకు విచ్చేసిన శ్రీశారదా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపా నంద్రేంద్ర సరస్వతి మహాస్వామి, పీఠం ఉత్తరాధికారులు శ్రీశ్రీశ్రీ స్వాత్మానంద్రేంద్ర సరస్వతి స్వాములు శుక్రవారం స్వామివారిని దర్శించుకున్నారు. యాగం ప్రారంభానికి ముందు ఛైర్మన్ కార్యాలయ అతిథి గృహంలో బస చేసిన స్వామీజీలు కేరళ, మంగళవాయిద్యాలు నడుమ ప్రత్యేక వాహనంలో ఆలయం వద్దకు చేరుకున్నారు. వీరికి ఆలయ రాజగోపురం వద్ద ఎమ్మెల్యే ఎంఎస్.బాబు, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ విజయానందరెడ్డిల ఆధ్వర్యంలో ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశు, అర్చకులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికి దర ్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం స్వామీజీలు స్వామివారి సేవలో పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. వీరికి స్వామివారి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. వీరి వెంట ఆలయ ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, సూపరెండెంట్‌లు కోదండపాణి, శ్రీనివాస్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాలాజినాయుడు, బాబు, మండల వైకాపా కన్వీనర్ బుజ్జిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### 7 నుంచి ప్రపంచ వన్నెస్‌డే సంబరాలు

## ఆశ్రమంలో భారీ ఏర్పాట్లు

**వరదయ్యపాళెం,మార్చి 3 ప్రభాతవార్త :** శ్రీకాళహస్తికి సుమారు 40కిలో మీటర్ల దూరంలోని అమ్మాభగవాన్ ఆశ్రమం,వన్నెస్ ఆలయంలో ఈ నెల 7 నుంచి రెండు రోజుల పాటు 'ప్రపంచ వన్నెస్‌డే' సంబరాలు చేపట్టినట్లు లోకేష్ దాసాజి శుక్రవారం తెలిపారు. ఈ నెల 7 సాయంత్రం ఆరు గంటల నుంచి 8వ తేది రాత్రి ఒంటి గంట వరకు అమ్మాభగవాన్ దర్శనం ఉంటుందని దాసాజి తెలిపారు.శ్రీకాళహస్తికి సమీపంలో వెలసిన అమ్మాభగవాన్ ఆశ్రమం ఏర్పాటు చేసారు.ఇదో ఆధ్యాత్మిక కేంద్రంగా విరాలజిల్లుతుంది.కరొనా కాలంలో రెండేళ్ళ పాటు ధార్మిక కార్యక్రమాలు చేపట్టలేదు.ఇటీవల కాలంలో ఇక్కడ మళ్ళీ అమ్మాభగవాన్ దర్శనాలు ప్రారంభమయ్యాయి. గత నెల నిర్వహించిన సంబరాల్లో లక్షలాది మంది హాజరయ్యారు.దీక్షలు స్వీకరించారు.దేశ విదేశాల నుంచి వేలాది ముఖ్యులు హాజరై దీక్ష తీసుకున్నారు.పూర్వ వైభవం తీసుకువచ్చారు.ప్రపంచ వన్నెస్ డే సంబరాలు: అమ్మాభగవాన్ ఆలయంలో ఈ నెల 7న 'ప్రపంచ ఒన్నెస్ డే' సంబరాలను నిర్వహించనున్నట్లు లోకేష్‌దాసాజివివరించారు.ఇక్కడ రెండు రోజుల పాటు వేలాది మంది అతిధులు హాజరౌతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అమ్మాభగవాన్ దర్శనం నిరాటంకంగా సాగుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రీతాజి, శ్రీకృష్ణాజీలు దీక్షలు తీసుకుంటారని తెలిపారు. ఈ సందర్భంగా మెడిటేషన్ వచ్చిన వారు సంబరాలు జరుపుకొనుటకు ఏర్పాటు చేసారని వివరించారు. ఇదో సంబరాలుగా ఏర్పాటుచేస్తున్నట్లు వివరించారు.

## శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవ



**శ్రీశైలంప్రాజెక్టు,మార్చి03,ప్రభాతవార్త** లోక కల్యాణం కొసం దేవస్థానం గురువారంనాడు సాయంకాలం శ్రీస్వామిఅమ్మవార్లకు దేవస్థానం ఊయల సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి,మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకలా ్యణాన్నికాంక్షిసూ ్త అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతిపూజ జరిపించబడింది.అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడపచార పూజ జరిపించబడింది.ఆ తరువాత విశేషంగా అమ్మవారికి అష్టోత్తరం, త్రిశతి, ఖడ్గమాల, సహస్రనామపూజలు,స్వామివారికి సహస్రనామార్చన జరిపించబడింది.చివరగా ఊయలసేవ నిర్వహించబడింది.ఊయలసేవను పురస్కరించుకోని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పలంకరణ,పుష్పార్చనలు జరిపించబడ్డాయి.

## ఘనంగా ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం ఎస్వీ జూపార్కులో పలు కార్యక్రమాలు

**తిరుపతి ప్రెస్‌క్లబ్,మార్చి 3 ప్రభాతవార్త:** శుక్రవారం ప్రపంచ వన్యప్రాణుల దినోత్స వాన్ని పురస్కరించుకుని స్థానిక శ్రీ వెంకటేశ్వర జంతు ప్రదర్శనశాల(ఎస్వీ జూపార్కు) నందు క్యూరేటర్ సెల్వం ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ కార్యక్రమాలు చేపట్టారు.ఇందులో మొదటగా ప్రముఖ కెమెరా సంస్థ అయినో 'కెనాన్' ప్రతినిధులు మన రాష్ట్రంలోని శ్రీకాకుళం, విజయనగరం, కర్నూలు, కడప, అనంతపురం, రైల్వేకోడూరు,శ్రీకాళహస్తి తదితర ప్రాంతాల నుండి వైల్డ్ లైఫ్ ఫోటోగ్రఫీపై ఆసక్తితో జూ పార్కుకు విచ్చేసిన 30 మంది విద్యార్ధులకు ఫోటోగ్రఫీపై శిక్షణ ఇచ్చారు.అనంతరం జూలో పనిచేసే సిబ్బందికి జంతువుల నుండి వ్యాపించే జబ్బుల(జూనోటిక్ డిసీజెస్)గురించి,అలాగే ఆ జబ్బుల బారిన పడకుండా తమను తాము ఎలా రక్షించుకోవాలో 'స్విమ్స్' నుండి విచ్చేసిన వైద్యులు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో భాగంగా తిరుపతి అకడమిక్ హైట్స్ స్కూల్ విద్యార్ధులకు వన్యప్రాణులపై చిత్రలేఖనం,క్విజ్ పోటీలు నిర్వహించారు.ఇందులో గెలుపొందిన విద్యార్ధులకు జూ పార్కు క్యూరేటర్ సెల్వం చేతులమీదుగా బహుమతులతో పాటు సర్టిఫికెట్లను అందచేశారు.ఈ కార్యక్రమంలో జూ పార్కు అసిస్టెంట్ క్యూరేటర్ వి.మాధవరావు,స్విమ్స్ వైరాలజీ డిపార్ట్‌మెంట్ అసోసియేట్ ప్రొఫెసర్ డా॥అంజు వర్మ,డా॥పద్మలత, డా॥నాగరాజ, వెటర్నరీ కన్సల్టెంట్ డా॥మాధవ,పెద్ద సంఖ్యలో జూ సిబ్బంది పాల్గొన్నారు.



## పట్టపగలే మహిళ గొంతుకోసిన దుండగుడు

### శ్మశానవాటికలో బంధించి హత్యాయత్నం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 3, ప్రభాతవార్త:** పట్టపగలే మహిళలను స్మశాన వాటికలో బంధించి గొంతు కోయడంతో ప్రాణాలతో బయటపడిన సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు, బాధితుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి... తిమ్మాజిపేటకు చెందిన కొత్త నరసింహ భార్య కొత్త జంగమ్మ అనే మహిళా రైసు మిల్లు సమీపంలోని స్మశాన వాటికలోని మహిళల బాత్రుంలోకి తీసుకెళ్లారు. అక్కడ మహిళాను బంధించి గొంతు కోశాడు. గొంతు కొసిన వ్యక్తి అక్కడి నుంచి పరారయ్యాడు. రక్తస్రావం కావడంతో తట్టుకోలేక తన కట్ల తొలగించుకొని కిలో మీటర్ మేర గ్రామంలోని హుసేని ఆలం దర్గా వరకు వచ్చి అక్కడే పడిపోయింది.

సమాచారం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ, ప్రజా ప్రతినిధులు నాయకులు బాధితురాలితో మాట్లాడే ప్రయత్నం చేశారు. బాధితురాలిని హుటాహుటిన పోలీసులు, నాయకులు మహబూబ్‌నగర్‌లోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తిమ్మాజిపేటకు చెందిన కొత్త జంగమ్మ అనే మహిళాను పథకం ప్రకారం గొంతు కోసి హత్యాయత్నం చేశాడని, అక్కడ జరిగిన సంఘటనలను బట్టి తెలుస్తోంది. స్మశాన వాటిక వైపు ఎవరు వెళ్లరని భావించిన ఆగంతకుడు స్మశాన వాటికలోని మహిళల బాత్రూంలోకి తీసుకెళ్లి అక్కడే కట్టేసి హత్యాయత్నం చేశాడు. మరుగుదొడ్డిలో గొంతు కోయడంతో మరుగుదొడ్డిలో రక్తం పడింది. మరుగుదొడ్డిలో మహిళను కట్టివేసినట్లు అక్కడ ఆధారాలు కనిపిస్తున్నాయి. ఎస్ఐ శంషుద్దిన్ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలను సేకరించారు.

సర్పంచ్ వేణుగోపాల్‌గౌడ్, ప్రజా సంఘాల నాయకులు శ్రీనివాస్, బహదూర్, జోగు ప్రదీప్, జగన్ రాజు, కొత్త వెంకటేష్, కాళ్ల రాజు, సురేందర్, మహబూబ్ నగర్‌కు వెళ్లి బాధితురాలి కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. సంఘటకు సంబంధించిన బాధ్యుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

# సమస్యలపై పోరాటానికి ఉద్యోగులు సిద్ధం

### ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి ఆస్కార్‌రావు

**గుంటూరు విద్య, మార్చి 3,ప్రభాతవార్త :** గుంటూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం సమావేశం వ్యవసాయశాఖ సమావేశ మందిరంలో జరిగింది.జిల్లా అధ్యక్షుడు చాంద్‌బాషా అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కార్‌రావు ముఖ్యఅతిధిగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ రాజు,రాష్ట్ర సెక్రటరీ విజయకుమార్,ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ బాబు హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథి ఆస్కార్‌రావు మాట్లాడుతూ ప్రస్తుతం ఉద్యోగులు సమస్యలపై పోరాటానికి సిద్ధమని,ఉద్యోగరీత్యా అన్ని శాఖల ఉద్యోగులు చాలా దయనీయ పరిస్థితిలో ఉన్నారన్నారు.నెలనెలా బకాయిలు వేలకోట్ల రూపాయల మేరకు రోజు రోజుకు మరింత గా పెరుగుతున్నాయన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రానున్న కాలంలో ఆర్ధిక భారం పెరిగితే మనహక్కుగా రావాల్సిన చెల్లింపులు సాధించుకోలేమని ఉద్యోగులకు రావాల్సిన న్యాయపరమైన బకాయిలు,సంవత్సరాలకు పైబడి పెండింగ్‌లో ఉన్న విషయం దుందృష ్టకరమని పేర్కొన్నారు.ఇప్పటికే 14వేల కోట్లు రూపాయలు బకాయి ఉంది.మార్చి నెలాఖరుకు మరింత బకాయిలు పెరిగిపోతే ప్రత్యామ్నాయం మేంటని ప్రశ్నించారు.ప్రభుత్వంపై విపరీతమైన ఆశలు పెట్టుకున్న ఉద్యోగుల నిరాశ నిస్పృహతో కొట్టుమిట్టాడుతున్నారు.ఈ ప్రభుత్వం మాది మనది అని నమ్మి ఏరి కోరి తెచ్చుకున్నామనే భావన కలిగిన ఉద్యోగులు ప్రస్తుత చర్యలపై తీవ్ర ఆవేశ కావేశాలకు లోనై ఉన్నారన్నారు.చాలామంది ఉద్యోగులు జిపిఎఫ్ ఖాతానుంచడి రూ.40వేల నుండి రూ.60వేల వరకు మాయమయ్యాయనే విషయాన్ని సాక్షాత్తు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతరామ్



దృవీకరించారనన్నారు.ఆర్టికల్ 309ఫైనాన్షియల్ కోడ్ 72,జీవో 223 పేమెంట్ ఆఫ్ వేజెస్ యాక్ట్ 1936 పంజాబ్ రూల ్స్1965ఏపి పేమెంట్ ఆఫ్ శాలరీ సెండ్ పెన్షన్ అండ్ రిమూవల్ ్ర ఆఫ్ డిస్క్ క్వాలిపికేషన్ యాక్ట్ 1953 ది సుప్రీంకోర్టు జడ్జెస్ శాలరీస్ యాక్ట్ 1954 అండ్ 1956 ఇవి ఒకటో తారీఖున జడ్జిలకు కార్మికులకు ప్రజాప్రతినిధులకు ఉన్న చట్టాల మాదిరిగా ఏపిలో కూడా 1వ తారీఖున చెల్లింపులకు చట్టంచేయాలని ప్రజా ప్రతినిధులకు ఒకటో తేది చెల్లింపు చట్టం చేయాలని డిమాండ్‌చేశారు.రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీకాంత్ రాజు మాట్లాడుతూ ఎఫ్ఆర్ఎస్ రద్దుచేయాలని పెండింగ్ బకాయిలను చెలి ంచాలని డిమాండ్ చేశారు.గవర్నర్‌ను ఏపిజిఈఏ సంఘం నాయకులు కలవడం సరైన విధానమేనని తెలిపారు.రాష్ట్ర కార్యదర్శి విజయకుమార్ మాట్లాడుతూ విలేజ్‌వార్డు సెక్రటరీలకు 9నెలల జీతం ఇవ్వలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా వింగ్‌నాయకులు ఎల్ పద్మావతి,లక్ష్మీసామ్రాజ్యం జిల్లా ఆర్గనైజింగ సెక్రటరీ కరీముల్లా షాఖదరి,పట్టణ అధ్యక్షులు వై నాగేశ్వరరావు పెన్షనర్ సంఘం జిల్లా అధ్యక్షులు కేశవరెడ్డి మహేష్ భరత్‌కుమార్, శేషారావు, నాగభూషణం, గ్రామవార్డు సచివాలయం రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పర్యవేక్షణలో రాజీపడొద్దు

## వరుస పండగల దృష్ట్యా బందోబస్తు, సిసిటివిల పనితీరుపై కొత్వాల్ సమీక్ష



వరుస పండగల దృష్ట్యా బందోబస్తు, సిసిటివిల పనితీరుపై కమాండ్ కంట్రోల్‌లో ఉన్నతాధికారులతో సమావేశమైన కొత్వాల్ ఆనంద్

**హైదరాబాద్ మార్చి 3, ప్రభాతవార్త:** జంట నగరాలలో ఈ నెలలో వరుసగా రానున్న హోలి, ఉగాది, శ్రీరామనవమి పండగలకు బందోబస్తుతోపాటు నగరంలో సిసిటివిల నిర్వహణపై సిటీ కొత్వాల్ ఆనంద్ శుక్రవారం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి శాంతిభద్రతల అదనపు పోలీసు కమిషనర్ విక్రం సింగ్‌మాన్, ట్రాఫిక్ అదనపు పోలీసు కమిషనర్ సుధీర్‌బాబు, క్రైం అండ్ సిట్ అదనపు పోలీసు కమిషనర్ ఎఆర్ శ్రీనివాస్‌తోపాటు అన్ని జోన్ల డిసిపిలు, అదనపు డిసిపిలు పాల్గొన్న ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ ఈ నెలలో వరుసగా పండగలు వస్తున్నందున శాంతిభద్రతల పర్యవేక్షణలో ఎక్కడా రాజీ లేకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పండగల సందర్భంగా ఎక్కడా అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా చూడాలని ఆయన కోరా రు. దీంతోపాటు నగరంలో వున్న సిసిటివిలు సవ్యంగా పనిచేసేలా చూడాలని, దీంతోపాటు కొత్త సిసి కెమెరాల ఏర్పాటును వేగవంతం చేయాలని ఆ యన కోరారు. దీంతో పాటు కొత్తగా ఏర్పాటు కానున్న డి.కాం (డ్రోన్ అండ్ కెమెరాల నిర్వహణ) ప్రాజెక్టు పగడ్బందీగా అమలయ్యేలా చూడాలని ఆయన ఆదేశించారు. సిసి టివిల పనితీరుపై థర్డ్ పార్టీ తనిఖీలు నిర్వహిస్తామని, ఈ క్రమంలో ఎక్కడా తేడా రాకుండా ఆయా జోన్ల అధికారులు జాగ్రత్తగా వుండాలని కమిషనర్ ఆదేశించా రు. సిసి టివిల వల్ల నేరాల నివారణ సులభమైనందున వీటి విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. ఆన్‌లైన్ ద్వారా లైసెన్స్‌ల కోసం వస్తున్న దరఖా స్తులు పెరిగాయని, ఈ పద్దతి బాగుందని ఆయన అన్నారు. పోలీసులు ఆరోగ్యంగా వుండేందుకు మరి న్ని ఆరోగ్య పథకాలు అమలయ్యేలా చూడాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పరిపాలనా విభాగం జాయింట్ సిపి పరిమళా నూతన్, సాయుధ బలగం జాయింట్ సిపి శ్రీనివాసులు కూడా పాల్గొన్నారు.

## తిరుమలపై విద్యుత్ 'ధర్మ రథాలు'

≫ ఉన్నాయి. ఎ,బి విభాగాలుగా ఈ బస్సులు ఎంతోకాలం నుంచి తిరుగుతున్నాయి. తిరుమలలో పర్యా వరణ పరిరక్షణ, కాలుష్యనియంత్రణకు విద్యుత్‌తో నడిచే బస్సులను విరాళంగా అందించేందుకు ఒలెక్ట్రాసంస్థ ఇప్పటికే టిటిడికి హామీ ఇచ్చింది. ఈ 10 ఎలక్ట్రిక్ బస్సులను త్వరలోనే అందజేయడానికి చర్యలు తీసు కుంది. ఈ బస్సులను టిటిడి రవాణా విభాగం జిఎం శేషారెడ్డి,రవాణా విభాగం అధికారులతో కలసి పని తీరును, సామర్థ్యాన్ని పరిశీలించారు. ఇదివరకు డీజిల్‌తో నడిచే బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశ పెడుతున్నారు. ఈ బస్సులు తీసుకువచ్చే విషయంపై శుక్రవారం తిరుమలలో మీడియాతో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పలు అంశాలు వెల్లడించారు. తెల్లవారుజామున 3గంటల నుంచి అర్ధరాత్రి 1గంట వరకు తిరుమ లలో అనేక చోట్లకు ఈ ధర్మరథాలు తిరుగుతున్నాయి. లక్షలాదిమంది భక్తులను గమ్యస్థానాలకు ఉచితంగా చేరవేస్తున్నాయి. ఈ స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులు వస్తున్నాయి. ఇవి ఎంతగానో భక్తులకు ఉపయోగకరంగా మారనుందని ఇఒ తెలిపారు. అంతేగాక ఉచిత ధర్మరధాల బస్సులకు ఇంధనం ఖర్చుకూడా పొదుపు అవుతుందన్నారు.ఇప్పటికే తిరుమలలో టిటిడి అధికారులు ఎలక్ట్రిక్ కార్లు, ద్విచక్రవాహనాలు, చివరకు భక్తులను తిరుమలకు, తిరుపతికి చేరవేయడానికి ఆర్టీసి అధికారులు కూడా 40వరకు ఎలక్ట్రిక్ బస్సులను వినియోగిస్తూ సత్ఫలితాలు పొందుతున్నారు. త్వరలో ఉచిత బస్సులు కొండపై ఎలక్ట్రిక్‌తో నడిచేవి రానుం డటంతో భక్తులకు శబ్ద కాలుష్యం,వాయు కాలుష్యం నుంచి పూర్తిగా రక్షించినట్లేనని చెబుతున్నారు.

## సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల్లో సన్నబియ్యం సరఫరా చేయాలి

### దొడ్డుబియ్యం పంపుతున్నారంటూ అధికారులపై పౌర సరఫరాల శాఖ కమిషనర్‌కు జాజుల ఫిర్యాదు

**హైదరాబాద్ మార్చి 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్నటువంటి కళాశాల వసతిగృహాలు, బిసిగురుకులాల్లో సన్నబియ్యం పేరుతో గతంలో మాదిరిగానే మళ్ళీ దొడ్డుబియ్యం సరఫరా చేస్తున్నారని ,దొడ్డు బియ్యంలో మెరిగెలు,రాళ్ల రావడంతో విద్యార్థులు దొడ్డు బియ్యం తినలేక అర్థాకలితో పస్తులు ఉంటున్నారని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఈమేరకు శుక్రవారం పౌరసరఫరాల శాఖ కమిషనర్ అనిల్‌కుమార్‌ను కలిసి సంక్షేమహాస్టళ్లకు అందిస్తున్న బియ్యంపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో కళాశాల వసతి గృహాలు, సంక్షేమ హాస్టళ్లల్లో ,బిసి గురుకులాల్లో సన్నబియ్యం సరఫరా చేస్తున్నామని ప్రభుత్వం చెప్తుంటే పౌరసరఫరాలశాఖ అధికారులు మాత్రం దొడ్డ బియ్యం, మెరుగులు, రాళ్ల ఉన్నటువంటి బియ్యాన్ని సరఫరా చస్తున్నారని ఈబియ్యంతో వండిన అన్నం ముద్దలు ముద్దలుగా ఉండటంతో విద్యార్థులు అవి తిని తరచూ అనారోగ్యంపాలు అవుతున్నారన్నారు. పౌరసరఫరాల కమిషనర్ అనిల్ కుమార్ వెంటనే స్పందించి అన్ని జిల్లాల డిప్యూటీ జనరల్ మేనేజర్లతో మాట్లాడి సంక్షేమ హాస్టళ్లలో,బిసి గురుకులాల్లో వేసేటువంటి బియ్యాన్ని ఏవిధంగా ఉన్నాయో తనిఖీలు చేపట్టాలని సంబంధిత అధికారులను అదేశించినట్లు శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు.

## పోటీ చేయడం ఖాయం.. గెలవడం పక్కా

### సర్వే పేరుతో జిమ్మిక్కులను మానుకోవాలి: మాజీ మంత్రి నాగం



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న నాగం జనార్ధన్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 3, ప్రభాతవార్త:** కొందరు రాజకీయ నేతలు ప్రజలను మోసం చేసేం దుకు రాజకీయ జిమ్మి క్కులతో సర్వేల పేరుతో తనపై దుష్ప్రచారం చేస్తు న్నారని, వెంటనే వాటిని మానుకోవాలని, రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేయడం ఖాయమని, గెలువడం పక్కా అని మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొందరు తప్పుడు సర్వేలను సృష్టించి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయడం తగదని, ఆరు పర్యాయాలు ఎమ్మెల్యే గెలుపొందిన తనకు ఎన్నికల్లో అనుసరించాలి ్సన వ్యూహాలపై ఎంతో పట్టు ఉందని, 15 సంవత్సరాలుగా వైద్య సేవలు, 30 సంవత్సరాలకు పైగా రాజకీయ సేవలు అందించిన తనను గెలిపించడం ఖాయమని ఆయన అన్నారు. గత ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ఊయ్యాలవాడ సమీపంలో నిర్వహించిన బహిరంగ సభలో ప్రజలను తప్పుద్రోవ పట్టించి మోసపు హామీలను ప్రకటించి ఎన్నికల రోజున రైతుబంధు వేయడం వల్లే తాను ఓటమి చెందానని, రాబోవు ఎన్నికల్లో తన సత్తా చాటుతానన్నారు. సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు నాగం శశిధర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అర్థం రవి, జెడ్పీటీసీ సుమిత్ర బాలయ్య, మున్సిపాలిటి అధ్యక్షులు తిమ్మాజిపేట పాండు, నాయకులు నారాయణగౌడ్, అహ్మద్, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.




డిఎస్సీ 2008 అభ్యర్థుల ధర్నాకు మద్దతు తెలుపుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

## డిఎస్సీ-2008 బిఎడ్ మెరిట్ అభ్యర్థులకు తక్షణమే ఉద్యోగాలు ఇవ్వాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్ (ధర్నాచౌక్), మార్చి 3, ప్రభాతవార్త:** డీఎస్సీ 2008 బీ.ఎడ్ మెరిట్ అభ్యర్థులకు తక్షణమే ఉద్యోగాలు ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో 33 జిల్లాల డీఎస్సీ 2008 బీ.ఎడ్ మెరిట్ క్యాండిడేట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సాంబశివరావు మద్దతు తెలిపి మాట్లాడుతూ డీఎస్సీ 2008 అభ్యర్థులకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కూడా న్యాయం జరగక పోవటం విచారకరమని అన్నారు. తక్షణమే డీఎస్సీ 2008 అభ్యర్థు లకు న్యాయం చేయాలని, వారికి న్యాయం జరిగేవరకు సీపీఐ అండగా ఉంటుం దని హామీ ఇచ్చారు. ఓయూ జేఏసీ చైర్మన్ అర్జున్ నాయక్ మాట్లాడుతూ 2009 నుండి డీఎస్సీ అభ్యర్థులు పోరాటం చేస్తున్నారని గుర్తు చేశారు. గత సెప్టెంబరులో హైకోర్టు కూడా తీర్పు ఇచ్చినప్పటికీ ఇంత వరకు ప్రభుత్వం స్పందించకపోవటం అన్యాయమని అన్నారు. అసోసియేషన్ అధ్యక్ష ఎల్.రవి, ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఫరీద్ మాట్లాడుతూ 2016లో మాకు ఉద్యోగాలు ఇస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారు కానీ ఇప్పటి వరకు ఆ హామీని అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. డీఎస్సీ 2008 ఆంధ్రా అభ్యర్థులకు అక్కడ ఉద్యోగాలు వచ్చాయి కానీ తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ఇంత వరకు ఇవ్వలేదని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, హైకోర్టు తీర్పును అమలుపరచాలని, డీఎస్సీ 2008 అభ్యర్థులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకొని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్య క్రమంలో అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ఎస్.శ్రీనివాస్ నాయక్, ఉపాధ్య క్షులు ఎం.భాస్కర్, 33 జిల్లాల డీఎస్సీ 2008 అభ్యర్థులు పాల్గొన్నారు.

## లిక్కర్ స్కాంను పక్కదారి పట్టించేందుకు 33శాతం రిజర్వేషన్ అంటూ ఎమ్మెల్సీ కవిత కొత్తరాగం

● వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్ మార్చి 3, ప్రభాతవార్త:** లిక్కర్ స్కాంను పక్కదారి పట్టించేందుకు ముఖ్యమంత్రి బిడ్డ మహిళలకు 33శాతం రిజర్వేషన్ కొత్త రాగం అందుకోవడం విడ్డూరంగా ఉందని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. బంగారం పోయిందని దొంగలే ధర్నా చేసిందన్నారు. రెండు సార్లు అధికారంలోకి వచ్చిన మీరు, మహిళలకు 33శాతం సీట్లు ఎందుకు కేటాయించలేదన్నారు. 2014 ఎన్నికల్లో మహిళలకు ఇచ్చింది ఆరు సీట్లు అంటే 5.88శాతం అని, ఇదేనా మహిళలకు మీరు ఇచ్చే గౌరవం అన్నారు. 2018లో మహిళలకు నాలుగు సీట్లు అంటే 3.36శాతం ఇచ్చారని, శాసన మండలిలో 34 మంది సభ్యులు అంటే మూడు సీట్లు అన్నారు. అంటే 8.82శాతం ఇదేనా మహిళల పట్ల మీకు ఉన్న చిత్తశుద్ధి అన్నారు. 17 పార్లమెంటు స్థానాలకు మహిళలకు రెండు సీట్లు అంటే 11.76శాతం అన్నారు. తెలంగాణలో తొలి కేబినెట్‌లో మహిళలకు చోటు లేదని, ఇప్పుడు ఇద్దరు ఉన్నారన్నారు. మహిళలకు రిజర్వేషన్ అమలు చేయడంలో మీ తండ్రికి వచ్చిన అడ్డంకి ఏమిటని ప్రశ్నించారు. మీరు దీక్ష చేయాల్సింది ఢిల్లీలో కాదు, ప్రగతిభవన్ ముందు, ఫాంహౌజ్ ముందు అన్నారు. బతకమ్మ ఆడుతూ లిక్కర్ స్కాంకు పాల్పడిన మీరు మహిళలకే తలవంపులు తెచ్చారన్నారు. ఇప్పుడు ఆ స్కాంను పక్కదారి పట్టించేందుకు ఈ కొత్త డ్రామాలు ఆడుతున్నారన్నారు.

## ప్రాణాలకు తెగించి పోరాడిన అప్పటి మెయిన్‌సెంట్రీ వెంకట్‌రెడ్డికి రాచకొండ సిపి చౌహాన్ అభినందనలు



గతంలో సెంట్రీగా విధులు నిర్వహించిన వెంకట్‌రెడ్డిని అభినందిస్తున్న సిపి పిఎస్ చౌహాన్

**హైదరాబాద్ (నేరేడ్‌మెట్), మార్చి 3, ప్రభాతవార్త:** అలనాటి బొమ్మల రామారం పోలీస్ స్టేషన్‌పై సాయుధ నక్సలైట్ దాడిని గుర్తు చేసుకుని అప్పుడు విధుల్లో ఉన్న గుత్త వెంకట్ రెడ్డిని రాచకొండ సీపీ పీఎస్ చౌహాన్ అభినందించారు. 1999 వ సంవత్సరంలో తను నల్గొండ ఏఎస్‌పిగా పనిచేస్తున్న సమయంలో బొమ్మలరామారం పోలీస్ స్టేషన్ మీద జరిగిన నక్సలైట్ ధాడిలో ప్రాణాలకు తెగించి ఎదుర్కొన్న ఏడుగురు పోలీస్ సిబ్బందిలో ఒకరైన కానిస్టేబుల్ గుత్త వెంకట్ రెడ్డిని శుక్రవారం నేరేడ్‌మెట్‌లోని తన ఆఫీస్‌కు పిలిపించుకొని ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని వారిని అభినందించారు.

1999 జనవరి 30న అర్ధరాత్రి హఠాత్తుగా జరిగిన సాయుధ నక్సలైట్ దాడిలో ప్రాణాలకు తెగించి ఎదుర్కొన్న ఏడుగురు పోలీస్ సిబ్బందిలో ఒకరైన వెంకట్ రెడ్డి అర్ధరాత్రి నుంచి తెల్లవారు జాము వరకు జరిగిన నలబై మందికి పైగా పాల్గొన్న ధాడిలో అప్పుడు మెయిన్ సెంట్రీగా భాధ్యతలు నిర్వర్తిసున్న కానిస్టేబుల్ వెంకట్ రెడ్డి తన తోటి ఆరుగురు సిబ్బందితో కలిసి ప్రాణాలను లెక్క చేయకుండా ఒక కాలులో బుల్లెట్ దిగినప్పటికి పోరాడి దాన్ని లెక్క చేయకుండా నక్సలైట్ ల దాడి నుంచి స్టేషన్‌ను, సిబ్బందిని రక్షించారు. ఈ దాడిలో పోలీసులకు ఎలాంటి ప్రాణా నష్టం జరుగలేదు.

ఇద్దరు నక్సలైట్‌లు ప్రాణాలు కోల్పోయారు. ఆదాడిలో పోరాడిన పోలీసులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, తగిన గుర్తింపు ఇస్తుందని సీపీ తెలిపారు. ఎప్పుడు ఏ ఆపద ఉన్నా తనను సంప్రదించాలని సీపీ చౌహాన్ వెంకట్ రెడ్డికి ధైర్యం చెప్పారు. సివిల్స్‌కి ప్రిపేర్ అవుతున్న వెంకట్ రెడ్డి కూతరు స్నేహ రెడ్డిని సీపీ అభినందించారు. ప్రిపరేషన్‌కు అవసరమైన గైడెన్స్, ప్రోత్సాహం అందిస్తామని సీపీ పేర్కొన్నారు.

## 5న 'పోలవరం'పై కీలక సమావేశం

≫ కీలకమైన డయాఫ్రంవాల్ భవిష్యత్తును సమావేశంలో నిర్ణయిస్తారు.జాతీయ హైడ్రో పవర్ కార్పొరేషన్ ప్రతినిధులు ఇప్పటికే వీలైనంత మేర డయాఫ్రం వాల్ సామర్థ్యం తేల్చే పరీక్షలు పూర్తి చేసారు.వారు తమ నివేదికను తీసుకొని నేరుగా సమావేశానికి హాజరవుతారని తెలుస్తోంది.దీనికి సంబంధించి ఫవర్ పాయింట్ ప్రజంటేషన్‌కుడా ఇచ్చే అవకాశం ఉంది,వారి నివేదిక ఆధారంగా డయాఫ్రం వాల్ ధ్వంసమైనంత వరక నిర్మించడమా? లేక తిరిగి కొత్తది పూర్తిగా నిర్మించడమా! అన్న అంశాలపై చర్చించి నిర్ణయాలు వెల్లడించే అవకాశం ఉంది.దీని ఆదారంగానే తదుపరి పనులు చేపట్టేందుకు వీలుంటుంది.అదే విధంగా జలవిద్యుత్తు పరిశోధక సంస్ధ ప్రతినిధులు ఇచ్చే నివేదికపై కుడా చరి ్చంచనున్నారు.ప్రధాన డ్యాం నిర్మించాల్సిన ప్రాంతంలో భారీ వరదలతో నదీ గర్భంలో ఇసుక బాగా కోసుకుని పోయింది,అక్కడ సాధారణ భూభౌతిక పరిస్దితులు లేకపోవడంతో కోత ప్రాంతంలో తిరిగి అదే గట్టిదనం తీసుకునిరావడానికి అధికారులు నిర్ణయించి చర్యలు తీసుకున్నారు..అదే విధంగా పూడ్చివేసేందుకు అనేక చర్యలు తీసుకున్నారు.ఇవి ఎంత వరకు ఫలితాన్ని ఇచ్చాయన్న దానిపై రకరకాలు పరీక్షలు చేసారు,కోతపడిన ప్రాంతంలో తీసుకోవాల్సిన చర్యలపైన నిర్ణయాలు ఉంటాయి,నదీ మార్గాన్ని స్పిల్‌వే వైపు మళ్ళించేందుకు అప్రోచ్ ఛానల తవ్వుతు న్నారు.550 మీటర్ల వెడల్పుతో ఈ పనులు పూర్తయ్యాయి.ఈ క్రమంలో అధ్యయనాలు,పరిశీలనలో తేలిన సాంకేతిక అంశాలపై చర్చిస్తారు,స్పిల్‌వే నిర్మాణానికి సంబంధించి కొన్ని పియర్లులో లోపాలు,వాటిని సరి ద్దిన అంశాలకు సంబంధించి చెన్నయికి చెందిన స్ట్రక్చరల్ ఇంజినీరింగ్ రీసెర్చి సెంటర్ పరిశీలించి సిఫార్సులు చేసింది,వారి నివేదికలపై చర్చ జరిగే అవకాశం ఉంది.ఏపీ జలవనరుల శాఖామంత్రి అంబటి రాంబాబు ఇటీవల ప్రాజెక్టును క్షేత్రస్దాయిలో పరిశీలించారు.సాంకేతిక అధికారుల నుంచి సమాచారాన్ని తీసుకు న్నారు.ప్రాజెక్టు పరిస్ధితులపై సీఎం జగన్‌కుడా పూర్తిస్ధాయి దృష్టి కేంద్రీకరించి ఉన్నారు.పోలవరం ప్రాజెక్టు నిర్మాణం,నిధులు విడుదల ఇతర అనేక కీలకాంశాలపై తుది నిర్ణయం తీసుకునేందుకు ఈ నెల 5వ తేదిన సమావేశం జరుగతున్న నేపథ్యంలో నిర్మాణం ఏ నిర్దిష్టవ్యవధిలో పూర్తవుతుందనే అంశంపైన అవగా హనకు వచ్చే అవకాశం ఉంది.ప్రస్తుతం పోలవరం నిర్మాణపనులు ఆయా విభాగాల్లో జరుగుతూనే ఉన్నాయి.

## హోంగార్డు అభ్యర్థులకు ఎపి హైకోర్టులో ఊరట

**విజయవాడ,మార్చి3,ప్రభాతవార్తప్రతినిధి:** కానిస్టేబుల్ పోస్టుల ఎంపిక ప్రక్రియలో హోంగార్డులను ప్రత్యేక కేటగిరి పరిగణించి,ప్రాథమిక రాత పరీక్ష,మెరిట్ కార్డు ఆధారంగా దేహదారుధ్య పరీక్షకు అనుమతించాలని పోలీసు నియామక బోర్డును ఏపీ హైకోర్టు ఆదేశించింది.ఈ మేరకు హోంశాఖ ముఖ్య కార్యదర్శి,పోలీసు నియామక బోర్డు చైర్మన్,డీజీపీకి నోటీసులు జారీ చేసింది.కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ తదపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చారు. పోలీసు కానిస్టేబుల్ నియామక ప్రక్రియలో తమను ప్రత్యేక క్యాటగిరిగా పరిగణించకపోవడాన్ని సవాలు చేస్తూ సిహెచ్ గోపి, మరో ముగ్గ ురు హోంగార్డులు హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేసారు.వారి తరపున న్యాయవాది శీనకుమార్ హైకోర్టులో వాదనలు విన్పించారు.కటాఫ్ మార్కులతో సంబందం లేకుండా తమను దేహ దారుధ్య పరీక్షకు అర్హులుగా గుర్తించాలని హోంగార్డులు హైకోర్టులో వాదించారు. కానిస్టేబుల్ పోస్టుల ఎంపిక ప్రక్రియలో హోంగార్డులను ప్రత్యేక కేటగిరి పరిగణించి,ప్రాథమిక రాత పరీక్ష,మెరిట్ కార్డు ఆధారంగా దేహదారుధ్య పరీక్షకు అనుమతించాలని పోలీసు నియామక బోర్డును ఏపీ హైకోర్టు ఆదేశించింది.

### బాలికపై అత్యాచారం చేసిన నిందితునికి యావజ్జీవం

**గుంటూరు లీగల్, మార్చి 3,ప్రభాతవార్త :** 12సంవత్సరాల మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడికి యావజ్జీవ కారాగారశిక్ష, జరిమానా విధిస్తూ గుంటూరు పోక్సో కోర్టు న్యాయమూర్తి కె.సీతారామకృష్ణారావు శుక్రవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం బాలిక తన తల్లితో కలసి దుర్గి మండలం లోని ఓ గ్రామంలో నివశిస్తుంది.మూడో తరగతి వరకు మాత్రమే చదువుకొని అనారోగ్యరీత్యా ఇంటివద్దనే ఉంటుంది.2018 మే 12న బాలిక ఇంట్లో పనులు చేయలేక అస్వస్థతతో ఉండగా బాలిక తల్లిమందలించింది.దీంతో అప్పటికి రెండు నెలల క్రితం తనపై జరిగిన అత్యాచారం గురించి తల్లికి వివరించింది.రెండు నెలల క్రితం దుర్గిలో ఉంటున్న తన అత్త ఇంటికి వెళ్ళే క్రమంలో ఆటో డ్రైవర్ కామ రామాంజీ ఆటోలో బాలిక ప్రయాణం చేసింది.

## ప్రేమించడమే పాపమైంది..

### ప్రియురాలి ముందే ప్రియుడి దారుణహత్య

### పోలీసుల అదుపులో నిందితులు



మృతుడు హరీశ్ (ఫైల్)

**హైదరాబాద్ (పేట్‌బషీరాబాద్), మార్చి 3, ప్రభాతవార్త:** చెల్లిని ప్రేమించాడనే అక్కసుతో అన్న తన క్రూరత్వానికి పని చెప్పాడు. తను ప్రేమించిన అమ్మాయి తనకు కాకుండా పోతుందనే ఉద్దేశంతో అమ్మాయి తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు భయపడి నగరశివారులో తన ప్రేయసితో తలదాచుకున్నాడు. పరువు కోసం పాకులాడే అమ్మాయి కుటుంబసభ్యులు వీరిద్దరి ప్రేమను తిరస్కరించి అమ్మాయికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయినా ఆ అమ్మాయి తన ప్రేమికుడి కోసం ఎక్కడికైనా వెళ్లడానికి సిద్ధమైంది. కొద్ది రోజుల క్రితం వీరిద్దరు వివాహం చేసుకొని ఎవరి ఇంట్లో వారు నివసిస్తున్నారు. వీలు చిక్కినప్పుడల్లా వీరిరువురు కలుసుకుంటు న్నారు. పది రోజుల క్రితం నగరశివారులోని దూలపల్లిలో ఒక గదిని అద్దెకు తీసుకొని జీవనం సాగిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న అన్న స్నేహితులతో కలిసి చెల్లెలి ప్రియుడిని తన కళ్లముందే కత్తులతో విచక్షణారహితంగా పొడిచి హత్యచేసి పరారయ్యారు. ఈ సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీసు లు ముందుగా గుర్తుతెలియనివ్యక్తి దారుణహత్యగా భావించారు. గురువారం క్లూస్ టీంతో పోలీసులు దర్యాప్తు చేయగా చెల్లిని ప్రేమించినందుకు అన్న ప్రతీకారంతో హత్య చేసి పరారైన సంఘటనగా భావించారు. వివరాల్లోకి వెళితే.. పేట్‌బషీరా బాద్ సీఐ ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం హరీష్(28) డ్రైవర్, డీజే ఆపరేటర్‌గా పని చేసుకుంటూ ఎల్లారెడ్డిగూడలో నివాసం ఉండేవాడు. అయితే కొద్ది రోజుల క్రితం అమ్మాయి,తల్లిదండ్రులు, హరీష్ షిరిడీ దర్శనానికి విడి విడిగా వెళ్ళారు. షిర్డీలో అమ్మాయికి,హరీష్‌కు పరిచయం ఏర్పడి ప్రేమకు దారితీసింది. వీరి ప్రేమ వ్యవహారం ముదిరిపోవడంతో అమ్మాయి తల్లిదండ్రులు హరీష్‌పై నిఘా పెట్టారు. దీంతో హరీష్ ఆరు నెలల క్రితం సూరారంలోని తన తల్లి నివాసానికి మకాం మార్చాడు. 10 రోజుల క్రితం అమ్మాయి కుటుంబసభ్యులు హరీష్ నివాసాని వచ్చి గొడవకు దిగారని సమాచారం? విసుగు చెందిన హరీష్ నాలుగు రోజుల క్రితం తను ప్రేమించిన అమ్మాయిని వివాహం చేసుకొని దూలపల్లిలో ఉంటున్న తన అక్క ఇంటి వద్ద అద్దెకు తీసుకొని కాపురం ప్రారంభిం చాడు. వివాహం చేసుకున్నారని తెలుసుకున్న అమ్మాయి కుటుంబసభ్యులు హరీష్ అడ్డు తొలగించాలని పథకం వేశారు. ఈ క్రమంలో అమ్మాయి అన్న దీనదయాల్ హరీష్ కదలికలపై నిఘా పెట్టి అదును కోసం ఎదురు చూశాడు. హరీశ్ దూలపల్లి ఆంజనేయస్వామి ఆలయ సమీపంలో అడ్డగించి దీనదయాల్ తన స్నేహితులతో అమ్మాయి కళ్ళముందే నిర్దాక్షిణ్యంగా కత్తులతో దాడిచేసి హత్య చేసిన అనంతరం తన చెల్లిని తీసుకెళ్లిపోయాడు. కులాంతర వివాహం చేసుకున్నాడనే కక్ష్యతోనే తమ కుమారుడిని హత్య చేశారని హరీష్ కుటుంబ సభ్యులు పోలీసు లకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు అమ్మాయి కుటుంబసభ్యులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

## రైసు మిల్లర్ల నుంచి బియ్యం సేకరణకు విజిలెన్స్ బృందాలు

### ధాన్యం అమ్ముకున్న మిల్లర్లపై క్రిమినల్ కేసులు

### రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు షురూ

### పౌరసరఫరాల సంస్థ చైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్

**హైదరాబాద్ మార్చి 3, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా రైసు మిల్లర్ల నుంచి(కస్టమ్ మిల్లింగ్ రైస్) సేకరణ విషయంలో మరింత కఠినంగా వ్యవహరించాలని పౌరసరఫరాల సంస్థ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ అధికారులను ఆదేశించారు. సిఎంఆర్‌లో జరుగుతున్న జాప్యంపై శుక్రవారం పౌరసరఫరాల సంస్థ కార్యాలయంలో సంస్థ ఎండి అనిల్‌కుమార్‌తో కలిసి చైర్మన్ సమీక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సిఎంఆర్ సేకరణలో జరుగుతున్న జాప్యాన్ని నివారించి యుద్ధ ప్రాతిపదికన భారత ఆహార సంస్థ(ఎఫ్‌సిఐ) బియ్యాన్ని అప్పగించడానికి అవసరమైన చర్యలు తీసుకోవడానికి 25 మంది పౌరసరఫరాల సంస్థ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పౌరసరఫరాల సంస్థ ఉన్నత అధికారులతోన ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ బృందాలు శనివారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా రైసు మిల్లులలో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తాయన్నారు.

ముందుకు సిఎంఆర్ పెండింగ్‌లో ఉన్న జిల్లాల నుంచి తనిఖీలు ప్రారంభించేలా ప్రణాళికలు తయారు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం కేటాయించిన ధాన్యం రైసు మిల్లులో ఉందా లేదా? గడువు ప్రకారం సిఎంఆర్ అప్పగించారా? పెండింగ్‌లో ఉన్న సిఎంఆర్ ఎంత? వంటి అంశాలతో పాటు కరెంటు బిల్లులు, ఎంబి రిజిస్ట్రర్‌లను తనిఖీ చేయాలని సూచించారు. ప్రభుత్వం కేటాయించిన బియ్యాన్ని అమ్ముకున్న రైసు మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. సిఎంఆర్‌లో జాప్యం చేస్తున్న మిల్లుల నుంచి ధాన్యాన్ని ఇతర మిల్లులకు షిఫ్టింగ్ చేయలన్నారు.

ప్రజాపంపిణీ కోసం అవసరమైన బియ్యాన్ని మిల్లర్ల నుంచి పౌరసరఫరాల సంస్థ ఇప్పటికే సేకరించడం జరిగిందని, ఇక నుంచి ప్రతి బియ్యం గింజను ఎఫ్‌సిఐకి అప్పగించాలని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పౌరసరఫరాల సంస్థ తీసుకోబోదని స్పష్టం చేశారు. సిఎంఆర్ అప్పగింతో ఎంత జాప్యం జరిగితే కార్పొరేషన్‌పై అంత ఆర్థిక భారం పడుతుందన్నారు .ఈ విషయాన్ని గుర్తించి అధికారులు మరింత క్రియాశీలకంగా వ్యవహరిం చాలన్నారు.

2021-22లో రెండు సీటజన్‌లలో గడువులోగా రైస్‌మిల్లర్ల నుంచి బియ్యం తీసుకోక పోవడంతో కొంతవరకు ఎఫ్‌ఐసి కారణం అయితే కొంత పౌరసరఫరాల సంస్థ అధికారుల అలసత్వం కూడా ఉందన్నారు.

ప్రత్యేక బృందాలకు ఆయా జిల్లాల అధికారులు సహకరించాలని, ఏ మాత్రం సహాయ నిరాకరణ చేసినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిర్దేశించిన గడువులోగా ఎఫ్‌సిఐ సిఎంఆర్ ఇవ్వకపోతే ఆ బియ్యానికి బదులుగా 25శాతం జరిమానాతో నగదు రూపంలో వసూలు చేస్తామే తప్ప బియ్యాన్ని మాత్రం తీసుకో బోమన్నారు. ఇదే విషయాన్ని మిల్లర్లకు కూడా తెలియజేయాలన్నారు. 2019-20కి సంబంధించి 118 మంది మిల్లర్లపై విధించిన 25శాతం జరిమానాను వసూలు చేయాలన్నారు. అదేవిధంగా మార్చి 25వ తేదిలోగా ఆయా జిల్లా అధికారులు ఎఫ్‌సిఐకి బిల్స్ సబ్‌మిట్ చేయాలని, ఈ రెండు అంశాలను కూడా ప్రత్యేక బృందాలు తమ తనిఖీల్లో ఆదేశించారు.

# ఒలింపిక్స్ రికార్డు బ్రేక్ చేసిన ఇండియన్ అథ్లెట్!



**న్యూఢిల్లీ:** ఇండియన్ ఓపెన్ జంప్స్ 2023 పోటీల్లో తమిళనాడు లాంగ్ జంపర్ జెస్విన్ అల్డ్రీన్ సరికొత్త రికార్డు సృష్టించాడు. కర్ణాటకలోని బళ్లారి వేదికగా జరుగుతున్న ఈ పోటీల్లో అల్డ్రీన్ 8.42 మీటర్ల దూరం దూకి నేషనల్‌తో పాటు వరల్డ్ రికార్డు నమోదు చేశాడు. తొలి ప్రయత్నంలో 8.05 మీటర్లు, రెండో ప్రయత్నంలో 8.26 మీటర్లు దూకిన జెస్విన్ ఆల్డ్రీన్, మూడో ప్రయత్నంలో 8.42 మీటర్లు దూకాడు. ఇది ఆసియా చరిత్రలో అయిదో రికార్డు కాగా వరల్డ్ లాడర్‌లోనూ చోటు దక్కించుకుంది. అంతేకాకుండా టోక్యో ఒలింపిక్స్‌లో లాంగ్ జంప్ పోటీల్లో స్వర్ణం సాధించిన గ్రీకు లాంగ్ జంపర్ మిల్టీయాదిస్ టంటోగ్లో రికార్డును కూడా జెస్విన్ అధిగమించాడు.

ఒలింపిక్స్‌లో గ్రీకు లాంగ్ జంపర్ 8.41 మీటర్లు దూకి స్వర్ణం సాధించాడు. ఈ ఘనతను తమిళనాడు లాంగ్ జంపర్ 8.42 మీటర్లతో అధిగమించాడు. 2019 తర్వాత 8.40 మీటర్లు అందుకున్న మొట్టమొదటి ఆసియా అథ్లెట్‌గా జెస్విన్ అల్డ్రీన్ గుర్తింపు పొందాడు. గత మూడేళ్లలో 8.40 మీటర్ల దూరాన్ని దూకిన అయిదో అథ్లెట్‌గా కూడా నిలిచాడు. 7.85 మీటర్లు దూకిన మహ్మద్ యెహియా సిల్వర్ మెడల్ దక్కగా 7.77 మీటర్ల దూరం దూకి మూడో స్థానంలో నిలిచిన రిషబ్ రిషీశ్వర్ బ్రాంజ్ మెడల్ అందుకున్నాడు. ఇక గతేడాదే నేషనల్ రికార్డు బ్రేక్ చేయాలని అనుకున్నానని జెస్విన్ తెలిపాడు. అప్పుడు సాధ్యం కాకపోవడంతో మరింత కసిగా ప్రిపేర్ అయి ఇప్పుడు అధిగమించానని తెలిపాడు.

ఈ ఘనతను అందుకోవడం సంతోషంగా ఉందని చెప్పుకొచ్చాడు. 2022 ఫెడరేషన్ కప్ ఈవెంట్‌లో 8.36 మీటర్లు దూకిన మురళీ శ్రీశంకర్, లాంగ్ జంప్ ఈవెంట్స్‌లో నేషనల్ రికార్డు నెలకొల్పాడు. ఆ రికార్డును 0.5 మీటర్ల తేడాతో జెస్విన్ అల్డ్రీన్ బ్రేక్ చేశాడు. కజకిస్థాన్‌లో జరిగిన 2023 ఆసియన్ ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో 7.97 మీటర్లు దూకి రజతం గెలిచిన జెస్విన్ అల్డ్రీన్, ఆ తర్వాత వరుసగా విఫలమై కామన్వెల్త్ గేమ్స్ 2022 జట్టులో చోటు దక్కించుకోలేకపోయాడు.




# రేపటి నుంచి ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ 2023 మ్యాచ్‌లు

**న్యూఢిల్లీ:** భారత్ గడ్డపై శనివారం నుంచే ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ 2023 మ్యాచ్‌లు ప్రారంభం కాబోతున్నాయి. టోర్నీలో మొత్తం అయిదు జట్లు పోటీపడుతుండగా మార్చి 4 నుంచి మార్చి 26 వరకు మ్యాచ్‌లు జరుగనున్నాయి. భారత కాలమాన ప్రకారం మ్యాచ్‌లు మధ్యాహ్నం 3:30 గంటలకు, రాత్రి 7:30 గంటలకు మొదలవుతాయి. అన్ని మ్యాచ్‌లను ముంబయిలోనే భారత క్రికెట్ నియంత్రణ మండలి నిర్వహించబోతోంది. డబ్ల్యుపిఎల్ 2023 సీజన్ 18 రోజులపాటు జరగనుండగా మొత్తం 22 మ్యాచ్‌లు ఉన్నాయి. ఇందులో డబుల్ హెడర్ మ్యాచ్‌లు నాలుగు మాత్రమే. మార్చి 4 నుంచి మార్చి 21 వరకు లీగ్ దశ మ్యాచ్‌లు జరుగుతాయి. అనంతరం మార్చి 24న ఎలిమినేటర్, మార్చి 26న ఫైనల్‌తో టోర్నీ ముగియనుంది. ముంబయిలోని డివై పాటిల్, బ్రబౌర్న్ స్టేడియంలోనే మ్యాచ్‌లన్నీ జరగనున్నాయి. టోర్నీలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబయి ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్, యుపి వారియర్స్, ఢిల్లీ క్యాపిటల్స్ రూపంలో అయిదు జట్లు పోటీ పడబోతున్నాయి. ప్రతి జట్టు లీగ్ దశలో ఎనిమిదేసి మ్యాచ్‌లను ఆడుతుంది. పాయింట్ల పట్టికలో టాప్‌లో నిలిచిన జట్టు నేరుగా ఫైనల్‌కి వెళ్లనుండగా రెండు, మూడో స్థానాల్లో నిలిచిన జట్లు ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఆడతాయి. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు ఫైనల్లో పోటీపడుతుంది. ముంబయి ఇండియన్స్ టీమ్‌ని కెప్టెన్‌గా హర్మన్‌ప్రీత్‌కౌర్ నడిపించనుండగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టీమ్‌కి కెప్టెన్‌గా స్మృతి మంధాన ఎంపికైంది. అలానే ఢిల్లీ క్యాపిటల్స్‌కి మెక్‌లానింగ్, గుజరాత్ టైటాన్స్‌కి బెత్ మూనీ, యుపి వారియర్స్‌కి హీలీ కెప్టెన్‌గా సెలెక్ట్ అయ్యారు. శనివారం జరిగే ఫస్ట్ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్, ముంబయి ఇండియన్స్ జట్లు ముంబయిలోని డివై పాటిల్ స్టేడియంలో జరగనుంది. డబ్ల్యుపిఎల్ 2023 సీజన్ మ్యాచ్‌లు వయాకామ్ 18 ఛానల్‌లో ప్రసారం కానున్నాయి.

# ఇండోర్ టెస్ట్‌లో రోహిత్ శర్మకు ఘోర అవమానం!



**ఇండోర్:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరిగిన మూడో టెస్ట్‌లో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మకు ఘోర అవమానం జరిగింది. సొంత అభిమానులే రోహిత్ శర్మపై నోరుపారేసుకున్నారు. బాడీ షేమింగ్ కామెంట్స్ చేశారు. మూడో టెస్ట్‌లో భారత్ ఓడిపోవడాన్ని తట్టుకోలేకపోయిన అభిమానులు వడాపావ్ అంటూ గట్టిగా నినాదాలు చేశారు. ఈ వ్యాఖ్యలు స్టంప్ మైక్‌లో రికార్డవ్వడంతో వైరల్‌గామారింది. టీమిండియా కెప్టెన్ అయిన రోహిత్‌ను అవమానించడాన్ని క్రికెట్ అభిమానులు తప్పుబడుతున్నారు. ఈ తరహా వ్యాఖ్యలతో మనల్ని మనమే కించపరుచుకోవడమని మండిపడుతున్నారు. మూడో టెస్ట్‌లో రోహిత్ శర్మ బ్యాటింగ్‌తో పాటు కెప్టెన్సీలోనూ విఫలమయ్యాడు. తొలి ఇన్నింగ్స్‌లో కుహ్నామన్ బౌలింగ్‌లో స్టంపౌటైన రోహిత్ రెండో ఇన్నింగ్స్‌లో నాథన్ లయన్ బౌలింగ్‌లో వెనుదిరిగాడు. రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి కేవలం 12 పరుగులు మాత్రమే చేశాడు. అయితే తొలి టెస్ట్‌లో రోహిత్ శర్మతో పాటు మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. చతేశ్వర్ పుజారా ఒక్కడే హాఫ్ సెంచరీతో ఒంటరిపోరాటం చేయగా అతనికి అండగా ఎవరూ నిలవలేకపోయారు. ఆసీస్ చేతిలో భారత్ ఓడిపోవడాన్ని సహించలేకపోయిన అభిమానులు రోహిత్ శర్మపై నోరు పారేసుకున్నారు. ఇక రోహిత్‌ను ఫ్యాన్స్ బాడీ షేమింగ్ చేయడం ఇదే తొలిసారి. గతంలోనూ అనేకసార్లు అతన్ని వడపావ్ అంటూ ట్రోల్ చేశారు. ఫిట్‌నెస్ విషయంలో కాస్త కేర్‌లెస్‌గా ఉండే రోహిత్ తనకు ఇష్టమైన వడాపావ్‌ను బాగా తింటాడనే ఉద్దేశంతో కామెంట్స్ చేశారు. 76 పరుగుల లక్ష్యంతో మూడో రోజు రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆసీస్ 18.5 ఓవర్లలోనే వికెట్ నష్టానికి 78 పరుగులు చేసి విజయాన్నందుకుంది. ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా సిల్వర్ డక్‌గా వెనుదిరిగినా ట్రావిస్ హెడ్, మార్నస్ లబుషేన్ అటాకింగ్ గేమ్‌తో విజయ లాంఛనాన్ని పూర్తి చేశారు. భారత బౌలర్లలో అశ్విన్ ఒక్కడే ఒక వికెట్ తీసాడు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా 109 పరుగులకే కుప్పకూలింది. అనంతరం ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 197 పరుగులు చేసి 88 పరుగుల భారీ ఆధిక్యాన్ని సొంతం చేసుకుంది. రెండో ఇన్నింగ్స్‌లోనూ విఫలమైన భారత్ 163 పరుగులకే కుప్పకూలింది. తొలి ఇన్నింగ్స్ మాథ్యూ కుహ్నేమన్ అయిదు వికెట్లతో భారత్‌ను దెబ్బతీస్తే రెండో ఇన్నింగ్స్‌లో నాథన్ లయర్ 8 వికెట్లతో పతనాన్ని శాసించాడు.

# పిచ్‌ల విషయాన్ని భారత్ మరిచిపోయినట్లుంది

## ఇండోర్ పిచ్‌పై ఆసీస్ లెజెండ్ చురకలు

**ఇండోర్:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భారత్ తయారుచేస్తున్న పిచ్‌లపై మరోసారి చర్చ మొదలైంది. ఇండోర్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో పిచ్ స్పిన్‌కు చాలా సహకారం అందించింది. దానికితోడు ఒక ప్యాటర్న్ లేని బౌన్స్‌తో బ్యాటర్లను ఇబ్బంది పెట్టింది. దీనిపై ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ ఇయాన్ ఛాపెల్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశాడు. భారత్ ఇంత భయంకరమైన స్పిన్ పిచ్‌లు తయారుచేయాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించాడు. అలాగే మూడో టెస్టులో ఆసీస్ విజయంలో కీలక పాత్ర పోషించిన ట్రావిస్ హెడ్ గురించి కూడా మాట్లాడాడు. తొలి టెస్టులో ఆసీస్ మేనేజ్‌మెంట్ అతన్ని పక్కన పెట్టిన సంగతి తెలిసిందే. నాగ్‌పూర్ టెస్టులో ట్రావిస్ హెడ్‌ను పక్కన పెట్టడం వెర్రి పని. అది నాన్ సెలెక్షన్ స్టుపిడిటీ. అయితే ఆ తర్వాత కనీసం తమ పొరపాటు గుర్తించి తప్పు సరిదిద్దుకున్నారు. భారత్ కూడా తమ విధానాల్లో పొరపాటును గుర్తించాలి. అదే వాళ్లకు అనుకూలంగా ఉండే పిచ్‌లు తయారుచేసుకోవడం. ఈ తప్పును కూడా సరిదిద్దుకుంటే బాగుంటుంది అని చాపెల్ అన్నాడు. తొలి రెండు టెస్టుల్లో అద్భుతంగా ఆడిన భారత జట్టు బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని రిటైన్ చేసుకుంది. అయితే తాము పన్నిన స్పిన్ ఉచ్చులో తామే పడ్డ టీమిండియా మూడో టెస్టులో దారుణంగా ఓడింది. ఇప్పటి వరకు ఈ సిరీస్‌లో జరిగిన మూడు టెస్టులు రెండున్నర రోజుల్లోనే ముగిశాయి. దీంతో అభిమానులు కూడా సంతోషంగా లేరు. దీనిపై మాట్లాడిన ఛాపెల్ ఆస్ట్రేలియా గడ్డపై వరుసగా రెండు టెస్టు సిరీస్‌లు గెలిచామని వాళ్లు మర్చిపోయారా? క్యురేటర్ తప్ప మిగతా అడ్మినిస్ట్రేటర్లు, ఆటగాళ్లు, కోచ్‌లు ఏం చేస్తున్నారు. పిచ్ ఎలా ఉండాలో వాళ్లు ఎందుకు చెప్తున్నారు? అని ప్రశ్నించాడు. భారత్‌లో మరీ దారుణంగా స్పిన్ అయ్యే పిచ్‌లు తయారుచేస్తుండటంపై క్రీడాభిమానులు కూడా అంత సంతోషంగా లేరు. అయిదు రోజులకు టికెట్ కొనుక్కుని వస్తే మ్యాచ్‌లు కనీసం మూడు రోజులు కూడా జరగకపోవడంపై వాళ్లు కూడా అసంతృప్తిగానే ఉన్నారు. ఇండోర్ స్టేడియంలో మ్యాచ్ చూసేందుకు వచ్చిన కొందరు అభిమానులు ఇదే విషయాన్ని ప్రశ్నిస్తూ ప్లకార్డులు పట్టుకున్నారు. నాలుగు, అయిదు రోజుల టికెట్లు ఎందుకు అమ్ముతున్నావ్ బిసిసిఐ? వాటిని అమ్మడం ఆపెయ్ అని రాసి ఉన్న ఆ ప్లకార్డులు సోషల్ మీడియాలో తెగ వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే చివరిదైన అహ్మదాబాద్ టెస్టులో అయినా పిచ్ మారుస్తారా? లేక అది కూడా ఇంతేనా? అని అభిమానులు చర్చించుకుంటున్నారు.


# 'ఆ నోబాల్ కొంప ముంచింది'!



**న్యూఢిల్లీ:** స్వదేశంలో టీమిండియా టెస్టుల్లో ఓడిపోవడం అరుదైన విషయం. తాజాగా ఆస్ట్రేలియాతో జరిగిన మూడో టెస్టులో భారత్ ఓటమిపాలైంది. టీమిండియా టెస్టు చరిత్రలో అత్యంత ఘోర పరాజయాల్లో ఇండోర్ టెస్టు కూడా ఒకటిగా నిలిచిపోతుంది. ఈ టెస్టులో టర్నింగ్ పాయింట్ ఏమిటన్నది క్రికెట్ దిగ్గజం, వ్యాఖ్యాత సునీల్ గవాస్కర్ వివరించాడు. జడేజా విసిరిన ఓ నోబాల్ కొంపముంచిందని అభిప్రాయపడ్డారు. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ ఆడేటప్పుడు మార్నస్ లబుషేన్ బ్యాటింగ్‌కు వచ్చాడు. అతడు ఖాతా తెరవకముందే జడేజా బౌలింగ్‌లో అవుటైనా, జడేజా విసిరింది నోబాల్‌అని టీవి అంపైర్ తేల్చాడు. దాంతో లబుషేన్ బతికిపోయాడు. అతడు వ్యక్తిగతంగా 31 పరుగులు చేయడంతో పాటు ఓపెనర్ ఉస్మాన్ ఖవాజాతో కలిసి ఎంతో విలువైన 96 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. మ్యాచ్‌లో టీమిండియా పట్టు కోల్పోయింది ఇక్కడే. ఆ బంతి గనుక నోబాల్ కాకపోయుంటే లబుషేన్ సున్నా పరుగులకే అవుటై ఉండేవాడు. అందుకే జడేజా విసిరిన ఆ నోబాల్ టీమిండియా ఓటమికి కారణమైందని చెబుతాను అని గవాస్కర్ వివరించారు. ఇండోర్ టెస్టులో టాస్ గెలిచిన టీమిండియా తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. అయితే అనూహ్యరీతిలో తొలి ఇన్నింగ్స్‌లో 109 పరుగులకే ఆలౌట్ అయింది. అనంతరం ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 197 పరుగులు చేసి కీలక ఆధిక్యాన్ని పొందింది. రెండో ఇన్నింగ్స్‌లో పుజారా అర్ధసెంచరీ సాయంతో టీమిండియా 163 పరుగులు చేయగలిగింది. ఆసీస్ ముందు 76 పరుగుల స్వల్ప లక్ష్యం నిలవగా 1 వికెట్ నష్టానికి ఛేధించిన ఆసీస్ 9 వికెట్లతేడాతో విజయాన్ని సొంతం చేసుకుంది.

# 5 మిలియన్లకు చేరిన టాటా మోటార్స్ ఉత్పత్తి


**న్యూఢిల్లీ, మార్చి 3:** భారతీయ వాహన తయారీ దిగ్గజం టాటా మోటార్స్ 1998 నుంచి, ఇప్పటి వరకు కూడా అధిక ప్రజాదరణ పొందుతూ మంచి అమ్మకాలతో ముందుకు సాగుతోంది. ఇటీవల కంపెనీ ప్యాసింజర్ వాహనాల ఉత్పత్తిలో ఒక కొత్త మైలురాయిని చేరుకుంది. దీనికి సంబంధించిన అధికారిక సమాచారాన్ని కంపెనీ శుక్రవారం వెల్లడించింది. టాటామోటార్స్ 1998 నుంచి ఇప్పటి వరకు ప్యాసింజర్ వాహనాల ఉత్పత్తిలో 5 మిలియన్లకు చేరుకుంది. గత 2.5 సంవత్సరాలలో ఒక మిలియన్ వాహనాలను ఉత్పత్తి చేసినట్లు, ఆ తర్వాత 2004లో ఒక మిలియన్, 2010లో రెండవ మిలియన్‌ను సాధించి, 2015లో 3 మిలియన్ల మార్కును చేరుకుంది. 2020 నాటికి కంపెనీ 4 మిలియన్ వాహనాలను ఉత్పత్తి చేసింది. మొత్తం ప్యాసింజర్ కార్ల ఉత్పత్తిలో ఎట్టకేలకు 5 మిలియన్ మార్కుని చేరుకుంది. టాటా మోటార్స్ చరిత్రలో ఈ రోజు మరచిపోలే నిది. కంపెనీ ఇలాంటి గొప్ప రికార్డ్స్ సాధించడంలో ఎప్పుడు ముందు ఉంటుందని, టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ అండ్ టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ మేనేజింగ్ డైరెక్టర్ శైలేష్ చంద్ర తెలిపారు.




గత కొంత కాలంలో ప్రపంచం కరోనా మహమ్మారి కోరల్లో నలుగుతున్న సమయంలో, సెమీకండక్టర్ చిప్ కొరత ఉన్నప్పటికీ కంపెనీ ఈ 5 మిలియన్ ప్రొడక్షన్ రికార్డ్ కైవసం చేసుకుంది. ఈ రికార్డ్ సృష్టించడానికి కారకులైన ఉద్యోగులకు, కష్టమర్లకు కంపెనీ కృతజ్ఞతలు తెలిపింది. 5 మిలియన్ల ఉత్పత్తి మైలురాయిని చేరుకున్న సందర్భంగా టాటా మోటార్స్ భారతదేశంలోని కస్టమర్లు, ఉద్యోగుల కోసం ఒక వేడుక ప్రచారాన్ని ప్రారంభించనుంది. ఇందులో భాగంగానే కంపెనీ తమ తయారీ ప్రదేశాలు, ప్రాంతీయ కార్యాలయాల్లో నెలరోజుల పాటు వేడుకలను కొనసాగిస్తుంది.

# బెంగళూరులో ఫాక్స్‌కాన్ పెట్టుబడులు!

**బెంగళూరు, మార్చి 3:** భాగస్వామి ఫాక్స్‌కాన్ టెక్నాలజీ గ్రూప్ స్థానిక ఉత్పత్తిని పెంచడానికి భారతదేశంలో ఒక కొత్త ప్లాంట్ ఏర్పాటు చేయాలని యోచిస్తోంది. ఈ ప్లాంట్ ఏర్పాటు ద్వారా సుమారు 700 మిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టాలని భావిస్తోంది. వాషింగ్టన్-బీజింగ్ ఉద్రిక్తతలు పెరిగే కొద్దీ చైనా నుంచి తమ ప్లాంట్లను ఇతర ప్రాంతాలకు తరలించడానికి ఆపిల్ ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. కర్ణాటక రాజధాని బెంగళూరులోని విమానాశ్రయానికి సమీపంలోని 300 ఎకరాల స్థలంలో ఐఫోన్ విడిభాగాలను తయారు చేయడానికి ప్లాంట్‌ను నిర్మించాలని ఫాక్స్‌కాన్ యోచిస్తోంది. ఈ ప్లాంట్‌లో ఆపిల్ హ్యాండ్‌సెట్‌లను తయారు చేయనున్నట్లు తెలుస్తోంది. ఫాక్స్‌కాన్ ఎలక్ట్రిక్ వాహనాల వ్యాపారం కోసం కొన్ని భాగాలను ఉత్పత్తి చేయడానికి ప్రయత్నిస్తోంది. ఫాక్స్‌కాన్ భారత్‌లో ఈ ప్లాంట్ ఏర్పాటు చేస్తే, ప్రపంచంలోనే ఇది అతిపెద్ద ప్లాంట్ అయ్యే అవకాశం ఉంది. ప్రపంచంలోని అతిపెద్ద ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తిదారుగా చైనా తన హోదాను కోల్పోయే అవకాశం ఉంది. ఆపిల్, ఇతర యుఎస్ బ్రాండ్‌లు భారత్, వియత్నాం వంటి ప్రత్యామ్నాయలో కోసం అన్వేషిస్తున్నాయి. బెంగళూరులో ఫాక్స్‌కాన్ ప్లాంట్ ఏర్పాటుతో సుమారు లక్ష ఉద్యోగాలు వస్తాయని భావిస్తున్నారు. చైనాలోని జెంగ్‌జౌలో కంపెనీలోని విశాలమైన ఐఫోన్ అసెంబ్లీ కాంప్లెక్స్ ప్రస్తుతం రెండు లక్షల మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. కొవిడ్‌తో ఈ కాంప్లెక్స్ చాలారోజులు మూతపడింది. దీంతో కంపెనీ ఉత్పత్తి తగ్గిపోయింది. దీంతో చైనాలో కాకుండా ఇతర ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టాలని ఫాక్స్‌కాన్ నిర్ణయించినట్లు తెలుస్తోంది.




# ఏ ఒక్క ఉద్యోగినీ వదులుకోబోం: ఇన్ఫోసిస్

**ముంబై, మార్చి 3:** ఇన్ఫోసిస్ ఇప్పటివరకు జారీచేసిన 1,500 ఫ్రెష్ ఆఫర్లను గౌరవిస్తామని సంస్థ ఫౌండర్ నారాయణ మూర్తి ప్రకటించారు. ఏ ఒక్కరినీ వదులుకోవాలని చూడడం లేదని చెప్పారు. ఇందుకోసం కంపెనీ డైరెక్టర్లు, ఎగ్జిక్యూటివ్‌ల వేతనాల్లో పెద్దఎత్తున కోత విధించనున్నట్లు నాస్కామ్ టెక్నాలజీ, లీడర్‌షిప్ ఫోరంలో వెల్లడించారు. ఈ విషయంపై సంబంధిత సిబ్బందితో మాట్లాడినట్లు, అందరూ కలిసి అంగీకారానికి వచ్చామని తెలిపారు. అయితే ఇలా చేసిన ఏకైక సంస్థ తమదేనని, అందుకు తాను గర్విస్తున్నట్లు పేర్కొన్నారు. 'భవిష్యత్తులో మాంద్యం ముంచుకురానున్నట్లు వస్తున్న వార్తలపై నేను ఆందోళన చెందడం లేదు. దేశీయ కంపెనీలు ముఖ్యంగా సాఫ్ట్‌వేర్ సంస్థలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. అమెరికాలో తిరోగమన పరిస్థితి ఉన్నప్పుడు తమ వ్యయంలో కోత విధించుకుంటూ, మెరుగైన సేవలు పొందడంపై వారు దృష్టిపెడతారు. అలా చూస్తే భారతీయ టెక్ సంస్థలు తక్కువ ఖర్చుతో, నాణ్యమైన సేవలు అందించడంలో ముందున్నాయి. కాబట్టి ఇతర ప్రపంచ దేశాలతో పోలిస్తే ఇండియన్ కంపెనీలకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయి' అని నారాయణ మూర్తి అభిప్రాయపడ్డారు. తీవ్ర ఒడుదుడుకుల మధ్య ఐటి కంపెనీలు ఆన్ బోర్డింగ్‌ను వాయిదా వేస్తూ వస్తున్నాయి. గతంలో ఫ్రెషర్లకు రిలీజ్ చేసిన ఆఫర్ లెటర్లలోని వేతనాల్లో దాదాపు 46 శాతం కోత విధింపులకు అంగీకరిస్తే త్వరలో ఆన్ బోర్డ్ చేస్తామని విప్రో పేర్కొన్నట్లు కూడా వార్తలు వచ్చాయి. పలు టెక్ కంపెనీటల సిఇఒలు, ఫ్రెషర్ల మధ్య వేతనాల్లో భారీ వ్యత్యాసం ఉన్నట్లు తెలిసింది.




# వాణిజ్యం

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 3:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. ఉదయమే లాభాల్లో ప్రారంభమైన సూచీలు రోజంతా అదే ధోరణిని కనబరచాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల పవనాలు మార్కెట్ల దూకుడుకు మద్దతుగా నిలిచాయి. దీనికి దేశీయంగా దిగ్గజ కంపెనీల షేర్లు లాభాల్లో కొనసాగడం కూడా సూచీలకు కలిసొచ్చింది. అదానీ గ్రూప్ కంపెనీల షేర్లు మూడో రోజూ కూడా భారీగా ర్యాలీచేశాయి. మరోవైపు సేవల రంగంలో కార్యకలాపాలు ఫిబ్రవరిలో 12 యేళ్ల గరిష్టానికి చేరుకోవడం కూడా సూచీల సెంటిమెంటును పెంచింది. దీంతో రెండు ప్రధాన సూచీలు నాలుగు వారాల్లోనే అతిపెద్ద ఒకరోజు లాభాన్ని నమోదు చేశాయి. ఉదయం సెన్సెక్స్ 59,241.20 పాయింట్ల వద్ద భారీ లాభాలతో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 59,967.04 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరింది. చివరికి సెన్సెక్స్ 899.62 పాయింట్ల లాభంతో 59,808.97 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 17,451.25 పాయింట్ల వద్ద ప్రారంభమై, చివరికి నిఫ్టీ 272.45 పాయింట్లు పెరిగి 17,594.35పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.95 వద్ద స్థిరపడింది. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, భారతీఎయిర్‌టెల్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐటిసి, టాటా స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు,టాటా మోటార్స్, ఐసిఐసిఐ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, టైటాన్‌కంపెనీ, కోటాక్‌మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టెక్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్స్, నెస్లే ఇండియా, ఏసియన్ పెయింట్స్, సన్‌ఫార్మా వంటి షేర్లు నష్టాలో ముగిసాయి. అమెరికా ఈక్విటీ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ జీక్యూజీ పార్ట్నర్స్‌కు తన నాలుగు నమోదిత సంస్థల్లో మైనార్టీ వాటాలను రూ.15,446 కోట్లకు విక్రయించినట్లు ప్రకటించిన నేపథ్యంలో అదానీ గ్రూప్ కంపెనీ షేర్లు వరుసగా మూడో రోజు ర్యాలీ చేయశాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్ ఏకంగా 16.60 శాతం పెరిగి రూ.1,874 వద్ద నిలిచింది. అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ గత 23 నెలల్లోనే అతిపెద్ద ఒక రోజు లాభాన్ని నమోదుచేసింది. అదానీ విల్మర్, అదానీ పవర్, అదానీ టోటల్ గ్యాస్, అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీ ట్రాన్స్‌మిషన్ గత మూడు రోజుల తరహాలోనే అప్పర్ సర్క్యూట్ అయ్యాయి.




# క్లౌడ్ కిచెన్ వ్యాపారానికి స్విగ్గీ స్వస్తి

**న్యూఢిల్లీ, మార్చి 3:** వ్యయ నియంత్రణ చర్యల్లో భాగంగా ఫుడ్ డెలివరీ వేదిక స్విగ్గీ కీలక నిర్ణయం తీసుకుంది. తమ క్లౌడ్‌కిచెన్ వ్యాపారం స్విగ్గీయాక్సెస్‌ను కిచెన్స్@కు విక్రయించినట్లు వెల్లడించింది. ఖర్చులను తగ్గించుకోవడంలో భాగంగా స్విగ్గీ ఇప్పటికే 380మంది ఉద్యోగులను తొలగించిన విషయం విదితమే. తమ అంచనాలకు అనుగుణంగా వ్యాపార వృద్ధి కొనసాగడంలేదని స్విగ్గీ సిఇఒ, సహ వ్యవస్థాపకుడు శ్రీహర్ష తెలిపారు. ఈ నేపథ్యంలో లాభదాయకతపై ప్రభావం చూపుతున్న పరోక్ష ఖర్చులను సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందని గుర్తించినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే మౌలిక వసతులు, ఆఫీసు స్థలాలు, సదుపాయాల విషయం లో ఖర్చులను నియంత్రించే చర్యల్ని చేపట్టినట్లు గుర్తుచేశారు. స్విగ్గీ యాక్సెస్ 2017లో ప్రారంభమైంది. ఫుడ్ డెలివరీకి గిరాకీఉండి రెస్టారెంట్లు లేని ప్రాంతాల్లో ప్రత్యేకంగా డెలివరీ కేంద్రాలను ఏర్పాటు చేయడమే ఈ వ్యాపారం లక్ష్యం. ఈ కేంద్రాల్లో ఆయా రెస్టారెంట్లు తమ కిచెన్‌లను ఏర్పాటు చేసుకునేందుకు అవకాశంఉంటుంది. తద్వారా రెస్టారెంట్లకు కూడా తమ వ్యాపారాన్ని విస్తరించుకునేందుకు అవకాశమేర్పడింది. 2017-19మధ్య స్విగ్గీ ఈ వ్యాపారంపై రూ.175కోట్లు పెట్టుబడిపెట్టింది. మరో రూ.75కోట్ల పెట్టుబడులకు ప్రణాళికలు ప్రకటించింది. అలాగే 14 నగరాల్లో దాదాపు 10 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని కూడా కొనుగోలు చేసింది. కానీ కరోనా సంక్షోభంతో ప్రణాళికలన్నీ తలకిందులయ్యాయి. ప్రస్తుతం కేవలం 4నగరాల్లో మాత్రమే స్విగ్గీ యాక్సెస్ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి.

# 12యేళ్ల గరిష్టానికి సేవల రంగం

**న్యూఢిల్లీ, మార్చి 3:** భారత్ సేవల రంగం ఈ యేడాది ఫిబ్రవరిలో బలమైన వృద్ధిని నమోదు చేసింది. కొత్త ఆర్డర్ల ఊపందుకోవడం, వ్యాపార కార్యకలాపాల్లో వేగవంతమైన పెరుగుదల ఇందుకు దోహదం చేసింది. దాంతో ఎస్అండ్‌పిగ్లోబల్ ఇండియా సర్వీసెస్ పిఎంఐ పర్చేజింగ్ మేనేజర్స్ సూచీ (పిఎంఐ) గత నెలలో ఏకంగా 12 యేళ్ల గరిష్టంతో 59.4పాయింట్లకు పెరిగింది. అంతకుముందు జనవరిలో సర్వీసెస్ పిఎంఐ 57.2 పాయింట్లుగా నమోదైంది. ఫిబ్రవరి నమోదైన సూచీ 2011, ఫిబ్రవరి తర్వాత అత్యధికం కావడం విశేషం. కొత్త పనులకు గిరాకీ పుంజుకోవడం కలిసొచ్చింది. అంతేకాకుండా 2021, ఆగస్టు తర్వాత వరుసగా 19వ నెలా సేవల రంగం వృద్ధిని సాధించింది. సాధారణంగా పిఎంఐ సూచీ 50కి కింద నమోదైతే క్షీణతగానూ, 50 పాయింట్లకుపైన ఉంటే వృద్ధిగానూ పరిగణిస్తారనే సంగతి విదితమే. జనవరిలో స్వల్పంగా నెమ్మదించిన సేవల రంగం వృద్ధి తిరిగి గాడిన పడింది. డిమాండ్, ధరలు స్థిరంగా ఉండడంతో వ్యాపార కార్యకలాపాలు 11 యేళ్లలోనే వేగవంతమైన వృద్ధిని సాధించాయని ఎస్అండ్‌పి గ్లోబల్ మార్కెట్ ఇంటిలిజెన్స్ ఎకనమిక్స్ అసోసియేట్ డైరెక్టర్ పొలియానా డి లిమా చెప్పారు.




# మరోసారి ఆల్ఫాబెట్ ఉద్యోగులకు ఉద్వాసన

**ముంబై, మార్చి 3:** ఆర్థిక మాంద్యం భయాలతో దిగ్గజ కంపెనీలు పొదుపు మంత్రాన్ని జపిస్తున్నాయి. ఇందులో భాగంగా ఉద్యోగుల్ని తొలగిస్తూ ఖర్చుల్ని తగ్గించుకుంటున్నాయి. తాజా ఆల్ఫాబెట్ ఉద్యోగుల్ని ఇంటికి పంపించింది. ప్రపంచ దేశాల్లో టెక్ సంస్థల్లో ఉద్యోగుల తొలగింపులు ముమ్మరం కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యలో గూగుల్ మాతృసంస్థ ఆల్ఫాబెట్ 'వేమో' పేరుతో సెల్ఫ్ డ్రైవింగ్ కార్ల ప్రాజెక్ట్‌పై పనిచేస్తుంది. అయితే కాస్ట్ కటింగ్‌లో భాగంగా ఆల్ఫాబెట్ వేమోలో 8శాతం వర్క్ ఫోర్స్‌ను తగ్గించేందుకు సిద్ధమైంది. 2వ విడత ఉద్యోగుల లేఆఫ్స్‌తో ఆ సంస్థలో 137 మంది ఉద్యోగులపై ప్రతికూల ప్రభావం పడనుంది. కమర్షియల్ అంశాలపై దృష్టిసారించిన ఆల్ఫాబెట్ ఈ యేడాది ఇప్పటివరకు వేమోకు చెందిన 209 మంది ఉద్యోగులపై వేటు వేసింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14